



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
గురువారం | 11 జూలై 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 222
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi






ఆనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, ఆషాఢమాసం శుద్ధ పంచమి ఉ.8.22, పుబ్బ మ.12.20, వర్జ్యం రా.8.18 నుంచి 10.04 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.56 నుంచి 10.48 వరకు తిరిగి మ.3.07 నుంచి 3.59 వరకు

## స్టాక్ మార్కెట్ జోరుకు బ్రేక్



5లో

- నష్టాలతో ముగిసిన సూచీలు
- వరుస లాభాలకు అడ్డుకట్ట
- అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు

## భూ సేకరణలో మానవీయ కోణంతో వ్యవహరించాలి



6లో

- రైతులతో కలెక్టర్లు నేరుగా మాట్లాడాలి
- ఆర్ఆర్ఆర్ అంతటికీ ఒకే నెంబర్
- ప్రత్యామ్నాయ భూ కేటాయింపులతో అటవీ భూముల స్వాధీనం
- ఎన్‌హెచ్ఏఐ పరిధి సమస్యలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# మోడీ పర్యటన ఓ గేమ్ ఛేంజర్

### ప్రధాని మోడీ మాస్కో పర్యటనపై రష్యా స్పందన

- పుతిన్‌తో జరిగిన చర్చలు చరిత్రాత్మకం
- రష్యా సైన్యంలో ఉన్న భారతీయులను వెనక్కి
- పుతిన్-మోడీలు అనేక అంశాలపై ప్రధానంగా దృష్టి సారింపు
- తదుపరి ఆస్ట్రియాలో పర్యటించిన ప్రధాని
- పారిశ్రామిక వేత్తలతో ప్రత్యేక సమావేశం




6లో

# నేడు విశాఖకు ఏపీ సీఎం రాక

- సీఎం అయ్యాక తొలిసారి వస్తున్న చంద్రబాబు
- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం
- ఏపీ మెడ్‌టెక్ జోన్‌ను సైతం సందర్శన
- విమానాశ్రయ నిర్మాణంపైనా పరిశీలన
- రుషికొండకు వెళ్తారా? లేదా? అన్నదే ప్రశ్నార్థకం

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర పర్యటనకు రానున్నారు. జులై 11వ తేదీన విశాఖపట్నంలో చంద్రబాబు పర్యటించనున్నారు.ఈ మేరకు షెడ్యూల్ కూడా విడుదలైంది.. అయితే ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా విశాఖ పర్యటనకు వెళ్తున్నారు చంద్రబాబు. 11వ తేదీ ఉమ్మడి విశాఖ జిల్లాలో జరిగే అనేక అభివృాఎద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. అలాగే ఏపీ మెడ్ టెక్ జోన్ను సైతం సందర్శిస్తారని సమాచారం.



2లో



6లో

## త్వరలో రైతులకు శుభవార్త

- ఆగస్టు 15లోపే రుణ మాఫీ
- మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఎంపీలకు వర్తించదు
- ప్రభుత్వ ఉద్యోగులకు మినహాయింపు ఇచ్చే యోచనలో సర్కార్

## అంతర్జాతీయ ప్రమాణాలతో జూపార్కుల అభివృద్ధి

- పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక కార్యక్రమాలకు రూపకల్పన
- అరుదైన జంతువుల దిగుమతి, ప్రదర్శనపై దృష్టి
- కొత్త జూపార్కుల ఏర్పాటుకు నివేదికలు రూపొందించండి



2లో







## చంద్రబాబుతో విన్ ఫాస్ట్ కంపెనీ ప్రతినిధుల భేటీ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టేందుకు వియత్నాంకు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ విన్ ఫాస్ట్ ఆసక్తి చూపిస్తోంది. ఆ కంపెనీ ప్రతినిధి బృందం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. విన్ ఫాస్ట్ సీఈవో ఫామ్ సాన్ చౌ, ఆ సంస్థ ప్రతినిధులు సీఎం చంద్రబాబుతో చర్చలు జరిపారు. విన్ ఫాస్ట్ కంపెనీకి అనువైన భూములను పరిశీలించాల్సిందిగా పరిశ్రమల శాఖను ఆదేశించానని వివరించారు. విన్ ఫాస్ట్ సంస్థతో విజయవంతమైన భాగస్వామ్యం కోసం ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు. విన్ ఫాస్ట్... వియత్నాంకు చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీల తయారీ సంస్థ . ఏపీలో విద్యుత్ ఆధారిత వాహనాలు, బ్యాటరీల తయారీ పరిశ్రమ స్థాపించాలని విన్ ఫాస్ట్ సంస్థ ఆసక్తిగా ఉంది. విన్ ఫాస్ట్ నిజానికి తమిళ నాడులో ప్లాంట్ పెట్టాలనుకుంది. తుత్తుకూడిలో శంకుస్థాపన కూడా చేశారు. కానీ తర్వాత నిర్మాణం ముందుకు సాగలేదు. ఈవీ వాహనాల తయారీలో ఎంతో పేరెన్నిక గన్న విన్ ఫాస్ట్ భారత్ మార్కెట్ పై చాలా కాలంగా కసరత్తు జరువుతోంది. ఇప్పటికే విన్ ఫాస్ట్ బ్రాండ్ కార్లను ఇండియాలో టెస్టింగ్ చేస్తున్నారు. ఈ కంపెనీ మిడ్-సైజ్ ఎస్‌యూవీ ఇండియాలో టెస్టింగ్ చేస్తున్నట్లుగా కొన్ని ఆటోమొబైల్ న్యూస్ పోర్టళ్లు రిపోర్టు చేశాయి. ప్రస్తుతం వియత్నాం, ఇండోనేషియాలో విన్ ఫాస్ట్ ఈవీలు ఎక్కువగా అమ్ముడవుతు న్నాయి. ఈ కార్లు కేవలం 9 సెకన్లలో 0-100కెఎంపిహెచ్ వేగాన్ని అందుకుంటాయి. ఈవీల్లో ఇది అత్యుతమైన సామర్థ్యమని అనుకోవచ్చు. కియా సెల్టోస్, హ్యుందాయ్ క్రెటా, మారుతి గ్రాండ్ విటారా, టయోటా అర్బన్ క్రూజర్ హైరైడర్, హోండా ఎలివేట్ , ఎంజి ఆస్టర్ వంటి మోడల్స్ తో పోటీ పడేలా కార్లను సిద్ధం చేస్తుంది. ఆటోమొబైల్ రంగంలో ఆంధ్రప్రదేశ్ కు మంచి బ్రాండ్ నేమ్ ఉంది. కియా కంపెనీ ఉత్పత్తిని రికార్డు స్థాయిలో ప్రారంభమయ్యేలా చేయడంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపించింది.

# నేడు విశాఖకు ఏపీ సీఎం రాక

- సీఎం అయ్యాక తొలిసారి వస్తున్న చంద్రబాబు
- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం
- ఏపీ మెడ్ టెక్ జోన్‌ను సైతం సందర్శన
- విమానాశ్రయ నిర్మాణంపైనా పరిశీలన
- రుషికొండకు వెళ్తారా? లేదా? అన్నదే ప్రశ్నార్థకం



విశాఖపట్నం... ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర పర్యటనకు రానున్నారు. జులై 11వ తేదీన విశాఖపట్నంలో చంద్రబాబు పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ కూడా విడుదలైంది.. అయితే ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా విశాఖ పర్యటనకు వెళ్తున్నారు చంద్రబాబు. 11వ తేదీ ఉమ్మడి విశాఖ జిల్లాలో జరిగే అనేక అభివృఎద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. అలాగే ఏపీ మెడ్ టెక్ జోన్ను సైతం సందర్శిస్తారని సమాచారం. సీఎం పర్యటన నేపథ్యంలో హోం మంత్రి వంగలపూడి అనిత ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన విజయనగరం కలెక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సంబంధిత వివరాలు వెల్లడించారు. గురువారం మధ్యాహ్నం నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనుల వద్ద ఏర్పాటు చేసిన విఐపి లాంజ్ లో ఫొటో ఎగ్జిబిషన్ తిలకిస్తారు. టెర్మినల్ భవనం వద్దకు చేరుకొని నిర్మాణ పనుల పరిశీలన అనంతరం, అక్కడే ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడతారు. అయితే సీఎం చంద్రబాబు విశాఖ వెళ్లనున్న నేపథ్యంలో ఇప్పుడో అంశం ఆసక్తికరంగా మారింది. అదే రుషికొండ ప్యాలెస్ వ్యవహారం. అధికారంలోకి వచ్చిన వెంటనే రుషికొండ భవనాలపై పెద్దఎత్తున చర్చ జరిగింది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఒకట్రెండు రోజులకే మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు.. రుషికొండ భవనాలను సందర్శించారు. విలేకర్లను వెంటబెట్టుకుని వెళ్లి.. రుషికొండ భవనాలను పరిశీలించారు గంటా శ్రీనివాసరావు. రుషికొండ భవనాలను రూ. 500 కోట్లు ఖర్చు చేసి మరీ గత వైసీపీ ప్రభుత్వం రహస్యంగా కట్టిందంటూ గంటా శ్రీనివాసరావు అప్పట్లో ఆరోపించారు. రుషికొండ కట్టడాలపై ఏం జరుగుతుందనేదీ తెలుసుకోవడానికి గతంలో తాము వస్తే అక్రమ కేసులు పెట్టారని విమర్శించారు. వైఎస్ జగన్ పచ్చటి కొండను.. గుండు చేసి రుషికొండ ప్యాలెస్ కట్టుకున్నారంటూ గంటా ఆరోపించారు. ఇక రుషికొండ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ టీడీపీ శ్రేణులు కూడా వైసీపీ మీద, వైఎస్ జగన్ మీద అప్పట్లో తీవ్ర విమర్శలు గుప్పించాయి. ఇక ఈ భవనాలను ఏం చేయాలనే దానిపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చిస్తామని అప్పట్లో గంటా శ్రీనివాసరావు చెప్పారు. త్వరలోనే విశాఖకు ముఖ్యమంత్రి చంద్రబాబు వస్తున్నారని.. అప్పుడు రుషికొండ భవనాలపై చర్చిస్తామని చెప్పారు. సీఎం చంద్రబాబు విశాఖ పర్యటన ఖరారైన నేపథ్యంలో .. ఈ పర్యటనలో చంద్రబాబు రుషికొండ భవనాలను పరిశీలిస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. అలాగే వందలకోట్లు ఖర్చు చేసి నిర్మించిన ఈ భవనాలను ఎలా ఉపయోగించాలనే దానిపై చంద్రబాబు ఏమైనా నిర్ణయం తీసుకుంటారా అనేది ఆసక్తికరంగా మారింది.



## చంద్రబాబు ఆహ్వానించారు

- అయినా మళ్లీ పాలిటిక్స్‌లోకి రాలేను
- తేల్చి చెప్పిన మాజీ ఎంపీ , సినీ నటుడు మురళీమోహన్



రాజమండ్ర: టాలీవుడ్ సీనియర్ నటుడు, రాజమండ్ర మాజీ ఎంపీ మురళీమోహన్ మళ్లీ రాజకీయాల్లోకి రానున్నారా? మరోవైపు చంద్రబాబు నేతృఎత్వంలో ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడటంతో మురళీమోహన్ రాజకీయాలు చేసే ఛాన్స్ ఉందని ప్రచారం జరుగుతోంది. తన పొలిటికల్ రీఎంట్రపై రాజమండ్ర మాజీ ఎంపీ మురళీమోహన్ స్పందించారు. ఏపీ సీఎం చంద్రబాబు తనను ఆహ్వానించిన మాట నిజమనేనని, అయితే మళ్లీ రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేదన్నారు. రాజమండ్ర కి వచ్చిన సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ.. రాజమండ్ర పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడుగురు ఎమ్మెల్యేలను, రాజమండ్ర ఎంపీగా గెలుపొందిన దగ్గుబాటి పురంధేశ్వరిని అభినందించాలని వచ్చినట్లు తెలిపారు. తన హయాంలో ప్రారంభించిన ఫ్లైఓవర్, ఈఎస్ఐ ఆసుపత్రుల నిర్మాణాలను పరిశీలించినట్లు తెలిపారు. తన సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని రాజకీయాలు చేశానని, డబ్బులు ఎలా సంపాదించాలో తనకు తెలుసునని, అక్రమాలు చేయాల్సిన అవసరం లేదన్నారు. వైసీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్ తన మీద చేసిన ఆరోపణల్ని మురళీమోహన్ ఖండించారు. తాను ఇసుక అమ్ముకున్నానంటూ మాజీ ఎంపీ భరత్ తనపై నిరాధార ఆరోపణలు చేశారంటూ మండిపడ్డారు. రాజమండ్ర ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ( రాజకీయాల్లో రాణిస్తున్నారని, ఆయనకు తన మద్దతు ఉంటుందన్నారు. మోరంపూడి ఫ్లైఓవర్ ఫ్లైఓవర్ ఎవరు శంకుస్థాపన చేశారో మాజీ ఎంపీ మార్గాని భరత్ గుండె మీద చేయి వేసుకొని చెప్పాలన్నారు.

# జగన్ చుట్టూ ఉచ్చు

- షర్మిల వారసత్వ పోరు
- సిబిఐ కేసుల విచారణ
- పార్టీ కేడర్‌పై దాడులు
- గ్రామాలను వదిలిపెట్టి పారిపోతున్నకార్యకర్తలు
- సీనియర్లపై పోలీసు కేసులు



ఏపీబ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగిస్తోంది. ప్రధాన రాజకీయ ప్రత్యర్థి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టీడీపీలోని కొందరు సీనియర్ నాయకుల పట్ల జగన్ వ్యవహరించిన తీరు కారణంగానే ఈ ముప్పేటదాడి జరుగుతుందని రాజకీయ వర్గాల్లో వినపడుతోంది. అధికారంలో ఉన్న సమయంలో జగన్ కొంత మంది టీడీపీ నాయకులను పోలీస్ శాఖ సాయంతో వెంటాడి వెంటాడి వేధింపులకు గురి చేశారు. కొందరి ఆర్థిక మూలాలను దెబ్బ తీశారు. రాజధాని అమరావతి లోని పనులు పూర్తయితే ఒక సామాజక వర్గం ఆర్థికంగా పటిష్టం అవుతుందనే భావనతో ఆ పనులన్నింటినీ నిలిపివేశారు. దీంతో ఆ సామాజికవర్గం ఆర్థికంగా నష్టపోయింది. కొందరు వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ వర్గాలకు రాజకీయంగా సానుకూల పరిస్థితులు ఏర్పడటంతో జగన్ ను ఉక్కిరిబిక్కిరి చేసే పనిలోనే నిమగ్నం అయ్యారు. జగన్ సోదరి వైఎస్ షర్మిల దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారసత్వాన్ని అందివుచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ప్రయత్నాల్లో ఆమెకు లెక్కకు మించిన సీనియర్ నాయకులు సహకారాన్ని అందిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలకు జగన్ తల్లి వైఎస్ విజయమ్మ, సోదరి షర్మిలతో ఏర్పడిన కుటుంబ వివాదం జగన్ పట్ల పెను తుఫానుగా మారింది. షర్మిల ఏఐసీసీ సహకారంతో రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలుగా నియమితులై ఎన్నికల్లో పోటీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నియోజకవర్గాల్లో పోటీ చేయించి కాంగ్రెస్ తరుఫున ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో జగన్ పై వ్యక్తిగతంగా దాడి చేశారు. జగన్ జైలులో ఉన్న సమయంలో పాదయాత్ర చేసి వైసీపిని కాపాడానని, ఆ పార్టీకి జవసత్వాలు కల్పించి అధికారంలోకి రావడానికి తనవంతు సహకారం చేశానని చెప్పారు. తోడవుట్టిన తనను ఇంటి నుంచి తరిమేసాడని ఆరోపించారు. ఎన్నికల్లోగతం కంటే కాంగ్రెస్ పార్టీకి అధికంగా వచ్చేట్టు చేసి కూటమి అభ్యర్థులకు అత్యధిక మెజార్టీ రావడానికి కొంత వరకు సహకరించారు. ఫలితాల తరువాత దివంగత వైఎస్ 75వ జయంతిని వేదికగా చేసుకుని తెలుగు రాష్ట్రాల్లోని కాంగ్రెస్ సీనియర్ నాయకులందరిని ఆ కార్యక్రమానికి వచ్చేవిధంగా చేశారు. తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన మంత్రి వర్గంలోని ముఖ్యలంతా హాజరయ్యారు. తమ ప్రసంగాల్లో దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిజమైన వారసురాలు షర్మిలేనని, ఆమెకే తమ మద్దతు ఉంటుందని చెప్పారు. రేవంత్ రెడ్డి రెండగులు ముందుకు వేసి వచ్చే ఎన్నికల్లో ఏపీ ముఖ్యమంత్రి షర్మిలే అవుతారన్నారు. రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తున్నాయని వినపడుతున్న నేపథ్యంలో వైఎస్ జగన్ ను ఓడించేందుకు తాను ఇక్కడ ప్రచారం చేస్తానని ప్రకటించారు. దివంగత వైఎస్ సన్నిహితులు కేవీపీ రామచంద్ర రావు, రాష్ట్రంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులంతా ఈ కార్యక్రమానికి హాజరై షర్మిల వారసత్వానికి మద్దతు పలికారు. మొత్తం మీద వైఎస్ జయంతిని తన రాజకీయ ఎదుగుదలకు, జగన్ న్ని ఇబ్బంది పెట్టే విషయంలో షర్మిల కొంత వరకు విజయం సాధించారనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వినపడుతోంది. సీబీఫై జగన్ పై నమోదు చేసిన ఆర్థిక కేసుల విచారణలో వేగం పెంచేందుకు, రోజువారీ విచారణ చేపట్టేందుకు అనువుగా చర్యలు తీసుకుంటూ మరింత ఇబ్బంది కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు జగన్ పై సీబీఐ నమోదు చేసిన కేసులను త్వరగా విచారణ చేయాలని తెలంగాణా హై కోర్టు ఆదేశించింది. ఈ మేరకు త్వరలోనే జగన్ పై ఉన్న కేసుల విచారణ రోజువారీ జరిగే అవకాశం ఉంది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ మంత్రి శంకర్ రావు, దివంగత మాజీ ఎంపీ ఎర్రంనాయుడు 2010లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వేసిన పిటిషన్ల ఆధారంగా ఈ కేసులు నమోదు అయ్యాయి. ఎంపీగా ఉన్నప్పుడు తన తండ్రి రాజశేఖర్ రెడ్డి సీఎంగా బాధ్యతలు నిర్వహించిన సమయంలో క్విడ్ ప్రొకో పద్దతిలో కొన్ని సంస్థలకు భూములు, మైనింగ్ లైసెన్స్ లు ఇప్పించి బదులుగా జగపతి సంస్థలో పెట్టుబడులు పెట్టించుకున్నారనే ప్రధాన ఆరోపణపై కేసులు నమోదు అయ్యాయి. వాటి విచారణలో భాగంగానే జగన్ 16 నెలలు హైదరాబాద్ లోని చంచల గూడ జైలులో ఉన్నారు. 2013 సెప్టెంబరులో బెయిల్ పై విడుదల అయ్యారు. అప్పటి నుంచి కేసుల విచారణలో జాప్యం జరుగుతుందని, రోజువారీ విచారణ జరిపించే విధంగా చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. ఓటుకు నోటు కేసులో నేటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరెస్టులో జగన్ పాత్ర ఉందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తనను ఇబ్బంది పెట్టిన జగన్ పట్ల రేవంత్ రెడ్డి వ్యతిరేకంగా ఉన్నారు. అందులో భాగాంగానే జగన్ కేసుల విచారణ రోజువారీ జరిపించేలా తన వంతు సహకారం రేవంత్ అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా వైసీపి కార్యకర్తలు, నాయకులపై భౌతిక దాడులు జరుగుతున్నాయి. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ భౌతికదాడులకు పాల్పడుతుండటంతో పార్టీ కేడర్ నిస్తేజంగా మారిపోయింది. అనేక దాడులు అసలు వెలుగులోకి రావడం లేదు. తమపై జరిగిన దాడిని బయటకు చెప్పుకోడానికి కూడా వైసీపీ కార్యకర్తలు, నాయకులు ఉన్నారు. వారిని కాపాడుకునే విషయంలో జగన్ విఫలమౌతున్నారని భావనలో పార్టీలో బాగా వినపడుతోంది. దాడులకు భయపడి కొంత మంది కార్యకర్తలు గ్రామాలను వీడిపోతున్నారు. సీనియర్ నాయకులు, మాజీ మంత్రులపై పోలీస్ కేసులు నమోదు అవుతున్నాయి. టీడీపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంపై దాడి చేసిన ఘటనను ఆ ప్రభుత్వం తిరిగి విచారణ జరిపిస్తోంది. దాడికి సంబంధం ఉందనే అంశంపై ఇప్పటికి ప్రభుత్వం 11 మందిని అరెస్టు చేసింది. పార్టీ నాయకులు లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాష్, తలశిల రఘురామ్ లు న్యాయస్థానంలో ముందస్తు బెయిల్ పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరో మాజీ మంత్రి జోగి రమేష్ నారా చంద్రబాబు ఇంటిపై దాడికి ప్రయత్నించారనే కేసు ప్రస్తుతం విచారణ జరుగుతోంది. దీనికితోడు వివాదాస్పద భూములను కొనుగోలు చేసిన అంశంపై జోగి రమేష్ కుటుంబం అరెస్టు అయ్యే అవకాశం ఉందని అధికారిక వర్గాల్లో వినపడుతోంది. మాజీ మంత్రి కొడాలి నాని, మాజీ శాసన సభ్యులు వల్లభనేని వంశీ, తోట త్రిమూర్తులు తదితరులు ఇతర కేసులకు సంబంధించి పోలీస్ స్టేషన్ల, న్యాయస్థానాల చుట్టూ తిరుగుతున్నారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి జైలులోనే ఉన్నారు. వీరందరికి భరోసా కల్పించే విషయంలో జగన్ విఫలమయ్యారనే ఆవేదన కార్యకర్తలు, నాయకుల్లో వినపడుతోంది. ముప్పేట జరుగుతున్న ఈ దాడులతో జగన్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

# పెట్టుబడులకు ఏపీ సానుకూల ప్రదేశం

- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో బిపీసీఎల్, విన్ ఫాస్ట్ కంపెనీ ప్రతినిధుల భేటీ
- రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చ

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఏపీ అత్యుత్తమ గమ్యస్థానం అని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. సచివాలయంలో బిపీసీఎల్, విన్ ఫాస్ట్ సంస్థల ప్రతినిధులతో బుధవారం సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చించారు. రాష్ట్రంలో ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుపై బిపీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కృాఎష్ణకుమార్, సంస్థ ప్రతినిధులతో చర్చించారు. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే దాదాపు రూ. 60 వేల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. చంద్రబాబు తన డిల్లీ పర్యటన సందర్భంలో కేంద్ర పెద్దలతో బీపీసీఎల్ పెట్టుబడులపై చర్చించారు. వాటికి కొనసాగింపుగా నేడు బిపీసీఎల్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు 4-5 వేల ఎకరాలు అవసరం ఉంటుందని కంపెనీ ప్రతినిధులు సీఎం దృాఎష్టికి తీసుకొచ్చారు. అససరమైన భూములు కేటాయిస్తామని...90 రోజుల్లో ప్రాజెక్టు ఏర్పాటుకు అవసరమైన పూర్తి ప్రణాళికతో రావాలని కంపెనీ ప్రతినిధులను ముఖ్యమంత్రి కోరారు. అక్టోబర్ నాటికి ఫీజిబిలిటీ రిపోర్ట్ తో వస్తామని బిపీసీఎల్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం విన్ ఫాస్ట్ ప్రతినిధులతో చంద్రబాబు సమావేశం అయ్యారు. విన్ ఫాస్ట్ ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో వియత్నాంలో పెరున్న సంస్థ. ఈ సంస్థ సీఈవో పామ్ సాన్ చౌ తో పాటు సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు వివరించారు. ఈవీ, బ్యాటరీ తయారీ ప్లాంట్ ను ఏపీలో నెలకొల్పాలని చంద్రబాబు వారిని కోరారు. ప్లాంట్ కు అవసరమైన భూమి, ఇతర మౌళిక సదుపాయాల కల్పనకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలా సహకరిస్తామని...పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా కోరారు. అంతకు ముందు బిపీసీఎల్, విన్ ఫాస్ట్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి విందు ఇచ్చారు.



## అంతర్జాతీయ ప్రమాణాలతో జూపార్కుల అభివృద్ధి



- పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక కార్యక్రమాలకు రూపకల్పన
- అరుదైన జంతువుల దిగుమతి, ప్రదర్శనపై దృష్టి
- కొత్త జూపార్కుల ఏర్పాటుకు నివేదికలు రూపొందించండి
- కార్పొరేట్ సంస్థలను ఆకర్షించేందుకు టీ విత్ డిప్యూటీ సీఎం కార్యక్రమం
- ఉప ముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్

అమరావతి.. రాష్ట్రంలో జంతు ప్రదర్శనశాలల అభివృఎద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు, రాష్ట్ర అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం, తిరుపతిల్లో ఉన్న జూ పార్కులకు ఎక్కువ మంది పర్యటకులను ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. రాష్ట్రంలో నూతన జంతు ప్రదర్శనశాలల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. బుధవారం మంగళగిరిలోని తన నివాసంలో జూ పార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గవర్నింగ్ బాడీ 14వ సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్రంలో ఉన్న జూ పార్కుల నిర్వహణ, ఆదాయ వ్యయాల వివరాలను శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అధికారులు వివరించారు. జూ పార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గౌరవ ఛైర్మన్ హోదాలో రాష్ట్రంలో జూ పార్కులు, పర్యావరణహిత పర్యాటక రంగ అభివృఎద్ధి తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో జూ పార్కులను అభివృఎద్ధి చేయాలని, పర్యావరణహిత కార్యక్రమాలతో పర్యటకులను మరింత ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు. జూ పార్కుల అభివృఎద్ధికి పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో నిధులు సమకూర్చడం, అరుదైన ఆకర్షణీయంగా ఉండే జంతువులను దిగుమతి చేసుకోవడం వంటి అంశాల మీద దృాఎష్టి సారించాలని ఆదేశించారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా వన్యప్రాణుల సందర్శనతో చక్కటి అనుభూతులు (వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియన్స్) కలిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. జూ పార్కుల అభివృఎద్ధిలో కార్పోరేట్లను భాగస్వాముల్ని చేయాలని, పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో జూ పార్కులకు అవసరమైన అభివృఎద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పారిశ్రామికవేత్తలు వ్యక్తిగతంగా జంతువులను దత్తత తీసుకోవడం, అభివృఎద్ధికి దాతల సహకారం తీసుకోవడం వంటి కార్యచరణలు రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రమోట్ చేసేందుకు తిరుపతి, విశాఖ పర్యటనల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరమైతే పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులను జంతు ప్రదర్శనశాలల అభివృఎద్ధిలో పాలు పంచుకొనేలా చేసేందుకు ఉపముఖ్యమంత్రితో తేనీటి సేవనం (టీ విత్ డిప్యూటీ సీఎం) అనే కార్యక్రమాన్ని రూపొందించాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్త జంతు ప్రదర్శన శాలల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, జోన్ల వారిగా జూపార్కుల ఏర్పాటు అంశంపై నివేదిక రూపొందించాలన్నారు. పర్యాటకం, పర్యావరణహిత పర్యాటక అభివృఎద్ధికి సంబంధించిన నమూనాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని టూరిజం హబ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేద్దామని చెప్పారు. సమావేశంలో అటవీశాఖ పీసీసీఎఫ్ (హెచ్.ఒ.ఎఫ్.ఎఫ్.) శ్రీ చిరంజీవి చౌదరి, పర్యాటక శాఖ కమిషనర్ కె. కన్నబాబు, అటవీ శాఖ ఉన్నతాధికారులు ఎ.కె.నాయక్, డాక్టర్ శాంతిప్రియ పాండే, శ్రీ శరవణన్, డాక్టర్ ఎన్.నాగేశ్వరరావు, శ్రీకాంతనాథ రెడ్డి, సి.సెల్వం, శ్రీమతి మంగమ్మ, శ్రీమతి ఎన్.నాగరాణి, ఎస్వీ యూనివర్శిటీ వెటరినరీ డిపార్ట్మెంట్ డీన్ డాక్టర్ కె. వీర్రబహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. .

## జయసింహులు మృతికి ఏపీ సిఎం సంతాపం

ఏపీ బ్యూరో , సూర్య ప్రధాన ప్రతినిధి : విద్యావేత్త, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ వి. జయసింహులు నాయుడు మృాఎతి బాధాకరమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయన మృాఎతికి సంతాపం ప్రకటించారు. ఆయన తన తోటి విద్యార్థి అని,, స్నేహితుడని చెప్పారు. వేలాదిమంది విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంతో పాటు తన రచనల ద్వారా ఎంతోమందికి మార్గదర్శిగా నిలిచారన్నారు.

## అసభ్య, అశ్లీల రాతలు రాసేవారిపై చర్యలు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతిపక్షం లో ఉండగా సామాజిక మాధ్యమాల్లో తన మీద తన కుటుంబం మీద రాసిన అశ్లీల, అసభ్య రాతలు మీద మనస్తాపం చెంది పలాసా శాసనసభ్యురాలు గౌతు శిరీష విశాఖపట్నం 2 అడిషనల్ సివిల్ జడ్జి గారి న్యాయస్థానం లో దావా వేసి తనకు జరిగిన మనోవేదన అందరికి తెలియాలని జడ్జి తన గోడు వెలిబుచ్చుకోవడానికి బుధవారం ఉ 10 గంటలకు కోర్టుకు వచ్చారు. పలు సందర్భాల్లో పలాస పోలీస్ వారికి ఇటువంటి విషయంలో ఫిర్యాదులు చేసినప్పటికీ ప్రభుత్వం నడిపిస్తున్న పెద్ద మనుషులు ఒత్తిడితో ఎటువంటి చర్యలు తీసుకోనందున న్యాయస్థానం ఆశ్రయించినట్లు చెబుతున్నారు. హద్దు మీరి అసహ్యకర రాతలు రాసేవారికి, వారిని ప్రోత్సహించి ప్రేరేపించే వారికి న్యాయస్థానానికి రప్పించాలని, ఇటువంటి సమస్యలు ఉన్న మహిళలు ఎవరూ మనస్తాపానికి గురవ్వకూడదని ,ఇలాంటి తన న్యాయ పోరాటం ద్వారా సభ్య సమాజానికి ఒక అవగాహన కల్పించే తన ప్రయత్నానికి అందరూ మద్దతు తెలపాలని గౌతు శిరీష కోరారు. సామాజిక మాధ్యమాల్లో భాదితులు ఎవరు ఉన్న అలాంటి వారికి తన వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని తెలియ చేశారు.

## అమ్మవారి దర్శనం

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : శ్రీ కనకదుర్గ అమ్మవారిని పార్లమెంటు సభ్యులు బాలశౌరి దర్శించుకున్నారు. ఆయనతోపాటు పాటుగా బిపీసీఎల్ సీఎండీ శ్రీ కృాఎష్ణ కుమార్ విచ్చేశారు..వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి గారు శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రములు, చిత్రపటం అందజేసినారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో గారు వీరికి ఆలయ విశిష్టతను గురించి వివరించారు.

## కోల్ట్ స్టోరేజి అగ్ని ప్రమాద బాధితులను ఆదుకుంటాం

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గుంటూరు జిల్లా, దుగ్గిరాల మండలం, దుగ్గిరాలలోని శుభమ్ మహేశ్వరి కోల్ట్ స్టోరేజి అగ్ని ప్రమాద బాధితుల సమస్య పరిష్కారానికి కృాఎషి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ, డెయిరీ డెవలప్మెంట్, మత్స్య శాఖల మంత్రివర్యులు.. శ్రీ కింజరావు అచ్చెన్నాయుడు తెలిపారు. అగ్ని ప్రమాదంలో పసువు నిల్వలు నష్టపోయిన రైతులకు న్యాయం చేసేందుకు కృాఎషి చేస్తామన్నారు. 2024 జనవరి నెల 19వ తేదీన దుగ్గిరాల శుభమ్ మహేశ్వరి కోల్డ్ స్టోరేజి అగ్ని ప్రమాదానికి గురైందని, రేజిలో 104 వేల బస్తాలు పసువు కాలిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీమా కంపెనీ ప్రతినిధులు, కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం, సంబంధిత అధికారులతో, రైతులతో మాట్లాడి త్వరలో రైతులకు న్యాయం జరిగేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు గారు, వ్యవసాయ శాఖ కమిషనర్ హరి కిరణ్ గారు, మార్క్ఫెడ్ ఎండీ శేఖర్ బాబు గారు, బాధిత రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 15 మంది ఐపీఎస్‌ల బదిలీ



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మరోసారి భారీగా ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. ఏకకాలంలో 15 మంది ఐపీఎస్ అధికారులను కొత్త స్థానాలకు బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ గా మహేష్ భగవత్, ఈస్ట్ జోన్ డీసీపీగా బాలస్వామి, సౌత్ వెస్ట్ జోన్ డీసీపీగా చంద్రమోహన్, హోంగార్డ్స్ అడిషనల్ డీజీగా స్వాతి లక్రా, బెటాలియన్ అడిషనల్ డీజీగా సంజయ్ కుమార్ జైన్, గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీగా స్టీఫెన్ రవీంద్రలను నియమించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో బదిలీ అయిన ఐపీఎస్ అధికారులు, పోస్టింగ్ స్థానాలు

- లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ గా మహేష్ భగవత్
- ఈస్ట్ జోన్ డీసీపీగా బాలస్వామి
- సౌత్ వెస్ట్ జోన్ డీసీపీగా చంద్రమోహన్
- హోం గార్డ్స్ అడిషనల్ డీజీగా స్వాతి లక్రా
- గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీగా స్టీఫెన్ రవీంద్ర
- బెటాలియన్ అడిషనల్ డీజీగా సంజయ్ కుమార్ జైన్
- రాచకొండ కమిషనర్‌గా సుధీర్ బాబు
- ఏసీబీ డైరెక్టర్‌గా తరుణ్ జోషి
- మల్టీ జోన్ 1 ఐజీగా చంద్రశేఖర్ రెడ్డి
- మల్టీ మల్టీజోన్ 2 ఐజీగా సత్యనారాయణ
- రైల్వే, రోడ్ సేఫ్టీ ఐజీగా రమేష్ నాయుడు
- హైదరాబాద్ సీఏఆర్ హెడ్ క్వాటర్స్ డీసీపీగా రక్షితమూర్తి
- వనపర్తి ఎస్పీగా గిరిధర్
- మెదక్ ఎస్పీగా డి. ఉదయ్ కుమార్ రెడ్డి

# మత్స్యశాఖకు పూర్వ వైభవం

- 4 వేల వేట పడవలకు శాటిలైట్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని ఆదేశం
- మత్స్య సంపద అభివృద్ధి, ఎగుమతుల వృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి
- గత ప్రభుత్వంలో మత్స్యశాఖ నిర్లక్ష్యానికి గురైంది
- 2014- 2019లో మత్స్యకారులకు అమలు చేసిన పథకాలు పునరుద్ధరణ
- 2019-24లో మత్స్యశాఖలో అమలు చేసిన కార్యక్రమాలపై పునఃపరిశీలన
- గత ప్రభుత్వ డీజిల్ సబ్సిడీ బకాయిలు రూ.10 కోట్లు చెల్లించాలి
- శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు, వ్యవసాయ, సహకార, గిడ్డంగులు, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మత్స్యశాఖ మాత్యులు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో మత్స్యశాఖ పరిస్థితి చూస్తుంటే చాలా బాధ కలుగుతోందని వ్యవసాయ, సహకార, గిడ్డంగులు, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మత్స్యశాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు విజయవాడ, పెనమలూరులోని మత్స్యశాఖ కమిషనర్ కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. నేడు జాతీయ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకారులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత మొదటిసారిగా మత్స్యశాఖపై రివ్యూ నిర్వహించానని తెలిపారు. గత ప్రభుత్వంలో మత్స్యశాఖ ఉందా అనే విధంగా తయారు చేశారని వ్యాఖ్యానించారు. మత్స్యకారులకు డీజిల్ రాయితీ గత ప్రభుత్వంలో రూ.10 కోట్ల బకాయి ఉందని, డీజిల్ సబ్సిడీ బకాయిలు చెల్లించాలని ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. మత్స్యశాఖలో నెలకొన్న పరిస్థితులను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తానన్నారు. మత్స్యశాఖ అభివృద్ధి విషయంలో కేరళ, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలపై అధ్యయనం చేయాలని, క్షేత్రస్థాయిలో పరిస్థితులను గమనించాలని మంత్రి అధికారులకు సూచించారు.

**మత్స్యకార భృతిపై కీలక ఆదేశాలు..**

గత ప్రభుత్వంలో మత్స్యకారులకు వేట నిషేధిత సమయంలో ఇచ్చే భృతిని నిష్పక్షపాతంగా ఇవ్వలేదని, చాలాచోట్ల అనర్హులకు అందజేశారని విమర్శించారు. ఈ నేపథ్యంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే పరిహారం, లబ్ధిదారులపై రీసర్వే చేసి 20 రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించారు. మత్స్య పరిశ్రమ ఉత్పత్తుల సామర్థ్యం పెంచాలని, ఎగుమతుల వృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. 947 కిలోమీటర్ల సుదీర్ఘ సాగర తీరం ఉన్న మన రాష్ట్రంలో మత్స్య ఉత్పత్తికి, ఎగుమతులకు ఉన్న అన్ని అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు.

గత ప్రభుత్వ హయాంలో ఐదు హార్బర్లకు టెండర్లు పిలిచి సొంతవారికే కట్టబెట్టారని, పనులు ప్రారంభించేందుకు అప్పటి ప్రభుత్వం 40 శాతం నిధులు కూడా చెల్లించిందన్నారు. రెండోసారి నాలుగు హార్బర్లను అప్పటి ఎమ్మెల్యేకు, ఆయన తమ్ముడికి ఇచ్చారని ఆరోపించారు. ఈ నాలుగింటిలో రెండు హార్బర్లు పనిచేయడం లేదని, ఈ నేపథ్యంలో.. 2019- 24లో మత్స్యశాఖలో అమలు చేసిన కార్యక్రమాలపై పునఃపరిశీలన చేసి నివేదికలు అందజేయాలని సూచించారు. బుడగట్లపాలెం, పూడిమడక, కొత్తపట్నం, ఓడరేవు, బియ్యపుతిప్ప ఫిషింగ్ హార్బర్ల ప్రస్తుత స్థితిగతులపై నివేదిక సమర్పించాలన్నారు.

మత్స్యశాఖ అమలు చేసిన పథకాలను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మత్స్యశాఖకు సంబంధించిన ఆర్థిక పరిస్థితులపై నివేదికలు రూపొందించినట్లయితే జరగనున్న బడ్జెట్ సమావేశాల్లో వాటికి ఆమోదం లభించేలా ప్రయత్నం చేస్తానన్నారు. వేట సమయంలో మత్స్యకారుల మధ్య తలెత్తుతున్న వివాదాల విషయంలో చర్యలు తీసుకోవాలని, మత్స్యకారులకు షెల్టర్ల నిర్మాణంపై కూడా ప్రణాళికలు రూపొందించాల న్నారు. మత్స్యకారులకు బ్యాంకుల నుంచి లభించే రుణాలు, వాటికి సంబంధించిన వివరాలపై నివేదికలు సమర్పించాలన్నారు. విజయవాడ, కలిదిండిలో ఉన్న ఆక్వా హబ్స్ మాదిరి జిల్లా కేంద్రాల్లో కూడా హబ్స్ ఏర్పాటు చేసేందుకు సాధ్యాసాధ్యాలపై పరిశీలన చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో మత్స్యకారులను అప్రమత్తం చేయడంతో పాటు వారు క్షేమంగా ఒడ్డుకు చేరుకునేలా వేటకు వెళ్లే పడవలకు శాటిలైట్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొత్తం 20 వేల వేట పడవలు ఉన్నాయని, వాటిలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 4 వేల పడవలకు శాటిలైట్ సిస్టమ్‌ను పెడుతున్నామన్నారు. దశలవారీగా మిగిలిన పడవలకు కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్, హార్టికల్చర్, ఆక్వాకల్చర్, మత్స్యశాఖల సెక్రటరీ శ్రీ అహ్మద్ బాబు, మత్స్యశాఖ కమిషనర్ శ్రీమతి ఎ.సూర్యకుమారి, మత్స్యశాఖ అదనపు సంచాలకులు డా.(శ్రీమతి) ఎస్. అంజలి, జాయింట్ డైరెక్టర్లు డా. వి. వెంకటేశ్వరరావు, జి. హీరా నాయక్, ఎస్.కె. లాల్ మహ్మద్, డిప్యూటీ డైరెక్టర్లు పి. మాధవీలత, పి.వి. సత్యనారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్ పి.వి.వి.ఎస్.ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడిన చరిత్ర బాబుది

- సంపద సృష్టిస్తూనే మెరుగైన సంక్షేమ పథకాలు అందజేత
- రాష్ట్రానికి స్వదేశీ- విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించారు
- ఒక వైపు రాష్ట్ర రాజధానిని నిర్మిస్తూనే అన్ని రంగాల అభివృద్ధికి కృషి



తుని : వందేళ్ల వ్యవసాయ చరిత్రలో ఎన్నడూ లేనంతగా ఆంధ్రప్రదేశ్‌లో పంటల సాగు పాతాళానికి పడిపోయిందని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. వైసీపీ హయాంలో 12.85 శాతం నుంచి 6.14 శాతానికి వ్యవసాయ రంగం పడిపోయింని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతో పంట ఉత్పత్తులు లేక అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి తప్పుడు విధానాలు, ఆక్వా విద్యుత్ రేట్ల పెంపు, అవినీతి వల్ల మత్స్య, ఆక్వా రంగం బలైపోయిందన్నారు. టీడీపీ హయాంలో 2లక్షల హెక్టార్లకు ఆక్వా సాగు పెంచి... ఎగుమతులలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిపామని గుర్తుచేశారు. నాడు రాష్ట్రానికి ఏటా రూ.66వేల కోట్ల జీవీఏ అందించగా.. నేడు సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. పైగా ఆక్వా సాగు ఖర్చు రెండు రెట్లు పెరిగి... మద్దతు ధర లభించని పరిస్థితి నెలకొందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని రంగాలు కుదేలయ్యాయన్న యనమల... జగన్‌కు ఆర్థిక సర్వేపై స్పందించే దమ్ముందా అని సవాల్ విసిరారు. జగన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలు వల్ల కుదేలైన అత్యంత కీలకమైన రంగం పారిశ్రామిక రంగం. రాష్ట్రంలో నెలకొన్న భయానక పరిస్థితుల దృష్ట్యా పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు జంక్కారు. కొత్తగా పరిశ్రమలు రాకపోగా ఉన్న కంపెనీలు సైతం మూతపడ్డాయి. రాష్ట్ర నిరుద్యోగిత శాతం దేశ నిరుద్యోగిత శాతం కంటే ఎక్కువగా ఉంది. నాడు తెలుగుదేశం ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా తీసుకున్న నిర్ణయాల వల్ల పెట్టుబడుదారులు క్యూ కట్టగా అదే స్థాయిలో పర్యాటక రంగం అభివృద్ధి చెందింది. ఎక్కువ శాతం విదేశీయులు మన రాష్ట్రంలో పర్యటించేవారు. తద్వారా హోటళ్లు, రెస్టారెంట్లు ఎక్కువ అవ్వడంతో పాటుగా ఉపాధి లభించేది. 2019 తర్వాత పర్యాటకరంగాన్ని వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేయడంతో 9.49 శాతం నుండి 5.08 శాతానికి పడిపోయింది. వైసీపీ నిర్వహణ లోపంతో ప్రభుత్వాసుపత్రులను నరక కూపాలుగా మార్చేశారు. ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చేయడంతో పేదలకు ఉచిత వైద్యం దూరమైంది. రాష్ట్రంలో నుంచి ఐటీ కంపెనీలు పరారయ్యాయి. ప్రజలపై విద్యుత్ భారం మోపారు. ఎన్నడూ లేని విధంగా మీడియాపై ఆంక్షలు విధించారు. విద్యా రంగాన్ని భ్రష్టుపట్టించారు. దీంతో 6.6 శాతం నుంచి 4.53 శాతానికి పడిపోయింది. విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడేందుకు 2014లో సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించారు. సంపద సృష్టిస్తూనే మెరుగైన సంక్షేమ పథకాలు అందించారు.రాష్ట్రానికి స్వదేశీ- విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించారు. రాష్ట్రం నుంచి ఎగుమతులు పెరిగాయి. ఒక వైపు రాష్ట్ర రాజధానిని నిర్మిస్తూనే అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేశారు. దాని ఫలితమే 8.98 స్థూల దేశీయోత్పత్తిని సాధించాం. 2019 నుంచి సమీకరణాలు మారాయి. వైసీపీ అధికారంలోకి రావడంతో రాష్ట్రం అంధకారంలోకి వెళ్ళిపోయింది. ఐదేళ్లు రాజధానే లేకుండా పరిపాలించడంతో పాటు అన్ని రంగాలను కుదిపేశారు. దీంతో స్థూల దేశీయోత్పత్తి 4.46 శాతానికి పడిపోయింది అని యనమల తెలిపారు. అభివృద్ధి విధ్వంసకర విధానాలకు నిదర్శనంగా వాటిని గమనించిన ప్రజలు వైసీపీకి తగిన బుద్ధి చెప్పి ఇంటికి పంపించారన్నారు. ఏమీ చేయకుండానే అన్ని చేశామని గప్పాలు చెప్పుకున్నవారి తల రాతలను ప్రజలు తిరగరాశారన్నారు. ఇకనైనా సమాజ సేవలో కలసిపోవాలని హితవు పలికారు. ప్రభుత్వం గుర్తించిన గ్రోత్ ఇంజిన్ లైన్ పోలవరం, నదుల అనుసంధానం, ప్రజారాజధాని అమరావతి నిర్మాణం, విద్యుత్, పారిశ్రామిక రంగాలు తదితరాలను వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సామాజిక ఆర్థిక సర్వే 2022-23 ఆధారంగా సంక్షోభంలో ఉన్న ఏపీ ఆర్థిక వృద్ధి పూర్తిగా కుప్పకూలడాన్ని కింది పట్టిక చూపిస్తుందని తెలిపారు.

# పెండింగ్ మెస్ చార్జీలు విడుదల చేస్తాం



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలకు పెండింగ్ బకాయిలు త్వరలో విడుదల చేస్తామని,వసతి గృహాల్లో ఖాళీలు భర్తీ చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.వెలగపూడిలోని సచివాలయంలో మూడవ రోజు మంత్రి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఎస్.ఎఫ్.ఐ విద్యార్ధి సంఘ నాయకులు,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు వివిధ వర్గాల ప్రజలు మంత్రిని కలిసి వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు తమ సమస్యలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.వైసీపీ 5 ఏళ్ల పాలనలో సాంఘిక సంక్షేమ శాఖ వ్యవస్థ అంద పాతాళంలోకి వెళ్లిపోయిందని, కనీసం తమకు వేతనాలు కూడా సరిగా ఇవ్వలేదన్నారు. సరిపడా ఉద్యోగులు లేక ప్రిన్సిపాళ్లకు అధనంగా ఇతర ప్రాంతాల్లో మరొక పాఠశాలకు ఇన్చార్జిగా నియమించడంతో పని భారంతో ఇబ్బందులు పడుతున్నామని, ఖాళీలు భర్తీ చేయాలని మంత్రిని కోరారు. గత ప్రభుత్వంలో కనీసం తమ సమస్యలు కూడా చెప్పుకునే వీలు ఉండేదని కాదని మంత్రికి తెలిపారు.ఈ సంధర్బంగా మంత్రి మాట్లాడుతూ....త్వరలో ఖాళీలు భర్తీచేస్తామని, సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలకు, పూర్వ వైభవం తీసుకొస్తామని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి అన్నారు. అనంతరం ఎస్.ఎఫ్.ఐ విధ్యార్దులు మంత్రిని కలిసి...... వసతి గృహాల్లో మెస్ చార్జీలు పది నెలలుగా బకాయిలు ఉన్నాయని పెండింగ్ బకాయిలు విడుదల చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, వసతి గృహాల్లో విద్యార్థినులకు ఉచితంగా శానిటరీ ప్యాడ్స్ అందజేయాలని ప్రతి నెల మెడికల్ క్యాంపులు నిర్వహించాలని మంత్రిని కోరారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. పెండింగ్ బకాయిలు త్వరలో విడుదల చేస్తామని మా ప్రభుత్వంలో విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తామని విద్యార్థులకు ఏ లోటు లేకుండా చూస్తామని మంత్రి అన్నారు.

# ప్రారంభమైన ప్రక్షాళన

- పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన వారిపై వేటు
- నియోజకవర్గ ఇన్‌చార్జుల్లో మార్పులు, చేర్పులు
- మాజీ ఎమ్మెల్యే పీవీ సిద్ధారెడ్డి సస్పెండ్
- న్యాయ పరమైన సహాయం





ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మేము చావలేదు. ఓడిపోయాం అంతే. చచ్చేంత వరకు జగన్ కు అండగా ఉంటామని ఒక మహిళా కార్యకర్త చేసిన ప్రకటన ఆ పార్టీలోని కార్యకర్తలు, నాయకులకు ఉత్తేజాన్ని కలిగించింది. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు వైసీపీ కార్యకర్తలపై భౌతికంగా దాడులు చేస్తున్న నేపథ్యంలో, క్రిమినల్ కేసులు నమోదు వంటి కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. వారిని కాపాడుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. పార్టీ పరిస్థితులను పరిశీలిస్తున్నారు. పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన నాయకుల గురించి ఆరా తీస్తోంది. నియోజకవర్గ ఇన్ చార్జులను మార్చుతోంది. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ ఘోర పరాజయాన్ని ఎదుర్కొన్న విషయం తెలిసిందే. వై నాట్ 175 అనే నినాదంతో ఎన్నికలకు వెళ్లి బోల్తా పడింది. పట్టుమని 10 సీట్లను దక్కించుకోవడానికి తలకిందులుగా తపస్సు చేయాల్సి వచ్చింది. 2019 నాటి ఎన్నికల్లో 151 సీట్లతో జయకేతనాన్ని ఎగురవేసిన చోట.. 11 సీట్లకు పరిమితం కావాల్సి వచ్చింది. దీనికి గల కారణాలపై ఇప్పటికే విశ్లేషణలను మొదలుపెట్టింది వైఎస్ఆర్సీపీ అగ్రనాయకత్వం. కొద్దిరోజుల కిందటే అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో వరుసగా సమీక్షలను సైతం చేపట్టారు. అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాలవారీగా పార్టీ నాయకులు, ఇన్‌ఛార్జీలు, జిల్లా అధ్యక్షులతో సమావేశం అయ్యారు. ఈ క్రమంలో కొన్ని కీలక నిర్ణయాలను తీసుకున్నారు వైఎస్ జగన్. పార్టీలో ఉంటూ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కొరడా ఝుళిపించారు. వారిపై సస్పెండ్ వేటు వేస్తోన్నారు. నియోజకవర్గాల ఇన్‌ఛార్జీలను కూడా మార్చుతున్నారు. సమర్థులకు బాధ్యతలను అప్పగిస్తోన్నారు. పెనమలూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి పరాజితులైన మాజీ మంత్రి జోగి రమేష్ ను మైలవరం నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించారు. జోగి రమేష్ స్వస్థలం మైలవరం నియోజకవర్గమే. అక్కడి నుంచి గతంలో శాసన సభ్యునిగా తెలుపొందారు. అయితే సామాజిక అంశాలను పరిగణనలోకి తీసుకుని మొన్నటి ఎన్నికలో పెనమలూరు నియోజకవర్గాన్ని కేటాయించారు. ప్రస్తుతం మైలవరం నియోజకవర్గంలో పార్టీ పట్ల నిబద్ధతతో పని చేసే నాయకులు లేకపోవడంతో ఆ నియోజకవర్గ ఇన్ ఛార్జిగా జోగి రమేష్ ని నియమించారు. మొన్నటి ఎన్నికలో పోటీ చేసి ఓటమి పాలైన తిరుపతి రావు పార్టీని నడపలేకపోతున్నారని భావించి రమేష్ కు ఆ బాధ్యతలు అప్పగించారు. శ్రీసత్యసాయి పుట్టపర్తి జిల్లాకు చెందిన కదిరి అసెంబ్లీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పీవీ సిద్ధారెడ్డిని సస్పెండ్ చేశారు. ఈ ఎన్నికల్లో ఆయనకు టికెట్ దక్కలేదు. మైనారిటీల ఓటు బ్యాంకు బలంగా ఉన్న నియోజకవర్గం కావడం వల్ల బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను బరిలో దించారు. ఇది సానుకూల ఫలితాన్ని ఇవ్వలేదు. సిద్ధారెడ్డి పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నాడని తెలియడంతో అతనిపై వేటు వేసింది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ కొంత మంది మాజీ శాసన సభ్యులు, సీనియర్ నాయకులపై కేసులు నమోదు చేయిస్తున్న నేపథ్యంలో వారికి న్యాయపరంగా సహాయం చేసేందుకు న్యాయ నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసే ఆలోచనలో జగన్ ఉన్నారు. సోషల్ మీడియాలో కడప ఉప ఎన్నికపై వస్తున్న వార్తలను పార్టీ బుధవారం ఖండించింది. పార్టీ సీనియర్ నాయకులు వైవీ సుబ్బారెడ్డి బుధవారం మీడియాకు వివరించారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గురువారం, జులై 11 రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పూర్తి స్థాయి లో ఏర్పాట్లను చేయడం జరిగిందని రాష్ట్ర హోం శాఖామాత్యులు వంగలపూడి అనిత అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.వి.మురళీ క్రిష్ణలతో కలసి హోం మంత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించే ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయా శాఖలకు సంబంధంచి అప్పగించిన పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, బారికేడ్స్ ఏర్పాట్లు తదితర విషయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా బందోబస్తు, రోప్ పార్టీల ఏర్పాటు ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.వి.మురళీ క్రిష్ణను కోరారు. పెద్దఎత్తున ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున శాంతిభద్రతలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఇరిగేషన్ శాఖా వారు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను, మీడియా పాయింట్ లను పరిశీలించారు. గౌరవ ముఖ్యమంత్రి పోలవరం ఎడమ ప్రధాన కాలువను వీక్షించేందుకు వీలుగా చేసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సుచనలు జారీ చేసారు.

## కిడ్నీ మార్పిడిపై విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌పై వస్తున్న ఆరోపణలపై ఖండన



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నగరంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతులున్న విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ జి. శరత్ బాబు పై గత రెండు మూడు రోజులుగా వివిధ మీడియాలలో వస్తున్న కథనాలు చాలా బాధ కలిగించాయని, ఇవి చాలా అసత్యమైన ఆరోపణలని పేషెంట్స్(రోగులు) యు. రామకృష్ణ, బి.జయశ్రీ, కె.నాగరాజు, జె. ఫణి లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం బందరురోడ్డు లోని ఓ హోటల్ లో విలేకరుల సమావేశం జరిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు గతంలో కిడ్నీ మార్పిడి చికిత్స చేయించుకొని ప్రస్తుతం ఎంతో ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగిస్తున్న తమకు డాక్టర్ శరత్బాబు తమకు పునర్జన్మను ప్రసాదించిన ప్రత్యక్ష దైవంగా మేము చూస్తున్నామని వివరించారు. హాస్పటల్ స్థాపించిననాటి నుండి శరత్బాబు నేతృత్వంలో సుమారుగా 300 కిడ్నీ మార్పిడి (ట్రాన్స్ ప్లాంటేషన్) ఆపరేషన్లు జరిగినట్లుగా తమకు సమాచారం ఉందన్నారు. ఇన్ని ఆపరేషన్లు చేసిన డాక్టర్ శరత్బాబు పై ఇప్పటివరకు ఎలాంటి ఆరోపణలు రాలేదని ఇప్పుడు రావటానికి దీని వెనుక వ్యక్తులు ఎవరు? అని, కొందరు కావాలనే ఇటువంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కిడ్నీ ఆపరేషన్ కు ఎంతో రాయితిని కల్పించారని తెలియజేశారు. ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నట్లుగా కిడ్నీ మార్పిడి అనేది ఒక పద్ధతి లేకుండా జరుగదని, కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆపరేషన్ అనేది ఒక క్రమపద్ధతి ప్రకారంగా జరుగుతుందని చెప్పుకొచ్చారు. దీనిలో ముఖ్యంగా కమిటీ నిర్ణయించిన తరువాతే డాక్టర్లు కిడ్నీ మార్పిడి చికిత్స చేస్తారని కమిటీ నిర్ణయం లేకుండా ఎలాంటి కిడ్నీ మార్పిడి చికిత్సలు జరుగవని ఇది వాస్తవమన్నారు. ఈ వాస్తవాన్ని గ్రహించి విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పై మరియు డాక్టర్ శరత్బాబు పై వస్తున్న ఆరోపణలను ఖండిస్తున్నామని మీడియా ముఖంగా తెలియచేస్తున్నామన్నారు. ఈ విషయంపై త్వరలోనే ప్రభుత్వ అధికారులను కలిసి ఒక వినతి పత్రాన్ని ఇవ్వటానికి కూడా సంసిద్ధంగా ఉన్నామని తెలియచేస్తున్నామన్నారు.

## ప్రజాస్వామ్యంలో దాడులు సమంజసం కాదు

ఏపీ బ్యూరో , సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖ లోని డెక్కన్ క్రానికల్ కార్యాలయంపై బుధవారం సాయంత్రం తెలుగు మహిళ, టీ ఎస్ ఎన్ ఎఫ్ కార్యకర్తుల చేసిన దాడిని జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్ ) ఖండించింది. ప్రజాస్వామ్యంలో పత్రికా కార్యలయాలపై దాడులు సమంజసం కాదని జాప్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం డీ వీ ఎస్ ఆర్ వున్నంరాజు, ప్రధాన కార్యదర్శి ఎం. యుగంధర్ రెడ్డి లు ఖండించారు. విశాఖ ఉక్కు ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై ఎంతోకాలంగా వార్తలు వస్తున్నాయని, అటువంటిది తాజాగా ఒక వార్త తమకు వ్యతిరేకంగా వచ్చిందంటూ డెక్కన్ క్రానికల్ కార్యలయంపైకి వెళ్లి బోర్డులను ధ్వంసం చేసి , తగుల పెట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని, పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఇటువంటి సంఘటనలను సమర్ధించరని పేర్కొన్నారు. విశాఖలోని డెక్కన్ క్రానికల్ కార్యాలయంపై రాళ్లు విసిరి, సంస్థ బోర్డును తగలబెట్టడం పత్రికా కార్యాలయంలో పనిచేసేవారితో పాటు ప్రజాస్వామ్య వాదులను భయాందోళనకు గురిచేసిందిని , దీన్ని పత్రికా స్వేచ్ఛపై దాడిగా పరిగణిస్తున్నామని వారు పేర్కొన్నారు. దాడికి పాల్పడిన బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జాప్ డిమాండు చేస్తుంది. భవిస్యత్ లు ఇటువంటి దాడులు జరగకుండా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని , తమ కార్యకర్తలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరుతుంది.

## హజ్ యాత్రికులకు ఘన స్వాగతం పలికిన మంత్రి ఫరూక్



హజ్ యాత్రను ముగించుకొని ఆంధ్రప్రదేశ్ కు తిరిగి వచ్చిన హజ్ యాత్రికులను గన్నవరం ఎయిర్పోర్ట్ నందు వారికి ఘన స్వాగతం పలికిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు మాట్లాడుతూ హాజయాత్రికులకు ఎటువంటి కష్టం రాకుండా ఎటువంటి ఆటంకాలు రాకుండా వారికి కావాల్సిన సౌకర్యాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . ఈరోజు హజ్ యాత్రను ముగించుకొని విజయవంతంగా తిరిగి వచ్చిన హజ్ యాత్రికులకు మంత్రివర్యులు ఫరూక్ గారు ఘనంగా వారికి స్వాగతం పలికారు . ఈ సందర్భంగా హజ్ యాత్రికులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని వారికి మా హజ్ యాత్రికుల కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలువుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ గారు , మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ హర్షవర్ధన్ ఐఏఎస్ గారు , హజ్ కమిటీ సీఈవో అబ్దుల్ ఖాదర్ గారు, టిడిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్, రాష్ట్రాపద్రన కార్యదర్శి ఎండి , ముస్లిం మత పెద్దలు మౌలానా హుస్సేన్, ముఫ్తీ ఫారూఖ్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రఫీ, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం. DB/HD/e-procurement-NIT-03/2024-25, తేది: 20-07-2024
వరంగల్ జిల్లాలో 05 పనుల కోసం ఈ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం కింద ఆన్‌లైన్ టెండర్ ఆహ్వానించబడింది. టెండర్లు టెండర్ షెడ్యూల్‌లను 08-07-2024 నుండి మధ్యాహ్నం 3.00 గంటలకు www.eprocurement.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ 15-07-2024 మధ్యాహ్నం 3.30 వరకు. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ అనగా www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును
సం/- డిస్ట్రిక్ట్ ఆర్&బి ఆఫీసర్, (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) వరంగల్ జిల్లా
DIPR.RO.No.276-DP/CL/Advt/1/2024-25, Dt : 10-07-2024




సమకాలీన సమాజంలో పెరుగుతున్న హింసా ప్రవృత్తి మానవత్వాన్ని మంటగలుపుతోంది. అలనాటి మహాత్ములు బోధించిన అహింస విధానం, శాంతి కాముకం ఒకనాటి క్లాసికల్గా మారిపోయింది. క్షణికావేశంలో తమను తాము హింసించుకోవడం, లేదా ఇతరులను హింసించడం పరిపాటి అయిపోయింది. హింసా ప్రవృత్తిని విడనాడమని చెప్పేవారు, వినేవారు కూడా లేరు. హింసను అదుపు చేయడం, లేక ఖండించడం కాకుండా హింసను ప్రోత్సహిస్తున్న తీరు నేటితరం నాయకత్వంలో ఎక్కువ్కె శాశ్వతమ్కెన అధికారం, ఆధిపత్యం కోసం ప్రత్యర్థులను హతమార్చాలనే పైశాచికంతో ప్రస్తుతం దేశవ్యాప్తంగా రాజకీయ ప్రేరేపిత హింస జడలు విప్పుకుంటోంది. రాజకీయ కక్షలు నాగుబాము కోరలుగా విస్తరించి విషం చిమ్ముతూ చట్టాన్ని, న్యాయాన్ని కూడా దాటుకుని జ్కెళ్ళబాట పడుతున్నాయి. హింసా ప్రవృత్తిని

## నాగరికతతో మనుషుల్లో పెరుగుతున్న హింసా ప్రవృత్తి

తుదముట్టించి భావితరాలకు ఆదర్శంగా ఉండాల్సిన నాయకత్వం నేడు కనుచూపుమేరలో లేకపోవడం మన దురదృష్టం. ఇంకా ప్రజల్కట సినిమాలు, సీరియల్స్ వగైరా మీడియాల ప్రభావం ఎక్కువ. కథా సంపత్తి లేక యువతను ధియేటర్లకు రప్పించే క్రమంలో కొత్తపుంతలు తొక్కుతున్న హీరో, విలనిజాలు సహజత్వం కోల్పోయి మానసిక హింసా ప్రవృత్తిని ప్రేరేపించేవిగా ఉంటున్నాయి. ఒకరి బ్రతుకుదెరువు మరొకరికి బడబాలనంగా మారిపోతోంది. ఈ సమాజాన్ని శాంతి అనేది వీడిపోతోంది. ఒకరి అధికారం మరొకరికి అంధకారం అవుతోంది. ప్రేమించానంటూ వెంటపడి, వాళ్ళు ఒప్పుకోకపోతే హింసకు హత్యాకాండకు దిగడం, టీనేజిలో అప్పుడప్పుడే కళ్ళు విప్పుకుంటున్న బాల్యం కాలేజీలో అడుగు పెట్టగానే సీనియర్ రాగింగ్ భూతం ఎదురై వారిని మింగేయడం, తల్లిదండ్రుల, విద్యా సంస్థల ర్యాంకుల ఆరాటంతో పోరాటం చేయలేక జీవితానికి ముగింపు పలికే విద్యార్థిలోకం. కార్పొరేట్ విద్యా సంస్థలు, హాస్పిటల్స్ ఫీజుల మోతతో పేద ప్రజలపై ఆర్థిక విధ్వంసానికి దిగడం, వ్కెద్యం వికటిస్తే పేషెంట్ తాలూకూ వాళ్ళు హాస్పిటల్ను ధ్వంసం చేయడం, విలువలకు పాతరేసిన నాగరికంలో పరువుకోసం హత్యలు, అక్రమ సంబంధాలు, ఆస్తి తగాదాలు, రాజకీయ వివాదాలు హింసకు ప్రబల కారణమవుతున్నాయి. బాబాల ముసుగులు, మత మౌఢ్యాలు మనుష్యుల జీవితాలను శవాల కుప్పలుగా మారుస్తున్నాయి. అనేక దేశాల్లో ఆధిపత్యాల జోరు, ఆక్రమణల తీరుతో జరుగుతున్న యుద్ధోన్మాదం పసిపిల్లలను, వృద్ధులను, అమాయకులను సైతం బలితీసుకుంటోంది. నిరుద్యోగుల ఉద్యమాలు, మతవాదుల, మిత వాదుల ఆగడాలు ఉగ్రవాద రూపాంతరమ్కె విధ్వంస విషాదాలను మిగిలిస్తున్నాయి. మనశ్శాంతి కోరుకునే ప్రజల మనుగడ ప్రశార్థకమౌతోంది. రౌడీలుగా హింసకు పాల్పడుతున్న వారిని కఠినమ్కెన చట్టాలు, కౌన్సిలింగ్లతో కట్టడి చేయవచ్చు. ఇష్టమ్కెన దేవునిపేరు, లేదా వ్యక్తిపేరు, లేదా పార్టీపేరు ఉచ్ఛరించడానికి కూడా నేడు వణికిపోయే పరిస్థితి ఏర్పడడం ఈ దేశానికి మంచిది కాదు. వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తున్న విధానంలో మార్పు రాకపోతే, హింసను కట్టడి చేయకపోతే నేడు పైచేయి ప్రదర్శించినవారే భూమ్మీద మిగులుతారు. హింసను ప్రోత్సహించినవారు అదే హింసకు బల్కెపోయిన సంఘటనలెన్నో మనకు అనుభవమే కాబట్టి క్షణికావేశాన్ని వదలి క్షమా గుణాన్ని అలవరచుకుంటే సర్వత్రా మంచిది.

## 'స్థానిక' ఎన్నికలకూ 'కుల' సమీక 'రణమే'!

రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంటు ఎలక్షన్స్ ముగిశాయి. అయినా రాజకీయ వాడీవేడి ఇంకా తగ్గలేదు. ప్రధాన రాజకీయ పార్టీలు ప్రజాక్షేత్రంలో నువ్వా..నేనా అన్నట్టుగానే తలపడుతున్నట్టుగా అనిపిస్తోంది. అధికార కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మధ్య పోరులో బీఆర్ఎస్ పూర్తిగా కనమరుగవుతుందా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. 'స్థానిక' సంస్థల ఎన్నికలకు సమాయత్తమవుతున్న క్రమంలో కాంగ్రెస్, బీజేపీలు గ్రౌండ్ రియాలిటీని ఇప్పటి నుంచే చెక్ చేసుకుంటున్నాయి.

ఈ క్రమంలోనే రెండు జాతీయ పార్టీల అధ్యక్షుల మార్పు 'లోకల్ బాడీ' ఎలక్షన్స్ లో కీలకంగా మారనుంది. రాష్ట్రంలో కుల సమీకరణాలు వేగంగా మారుతున్న తరుణంలో అవే ఎన్నికల క్షేత్రంలో విజయ సూచికగా మారుతాయి.! ప్రస్తుతం కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సీఎం రేవంత్రెడ్డి..బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్రెడ్డి స్థానాల్లో నూతనంగా రాబోయే ఆయా పార్టీల చీఫ్లను బట్టి రాష్ట్రంలో రాజకీయం రసవత్తరంగా మారనుంది. తెలంగాణలో దాదాపుగా కనుమరుగైన టీడీపీకి మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తానని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు సైతం రంగంలోకి దిగుతున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ అధినేత ప్రజలు తమను టార్గెట్ వేసి వెతుక్కుంటారని పేర్కొంటున్నారు. ఇప్పటికైతే గులాబీ పార్టీ ఇక కొన్నాళ్ల పాటు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా ఉండే పరిస్థితి దరిదాపుల్లో కనిపించడం లేదని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఆ పార్టీ అధినేత తీరు, పార్టీపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలు, లిక్కర్ స్కామ్లో మాజీ సీఎం తనయ అరెస్టు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలు, ప్రాజెక్టులు తదితర విషయాలు బీఆర్ఎస్ పలుకుబడిని ప్రజల్లో పూర్తిగా తగ్గించాయి. భవిష్యత్తులో తమ పార్టీ బీఫాం లభిస్తే చాలు..ఎమ్మెల్యేలుగా గెలుస్తారని, నాయకులు పోయినా..కార్యకర్తలను లీడర్లుగా తీర్చిదిద్దుతామని పార్టీ అధినేత కేసీఆర్ చెప్తున్నారు. కానీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ పార్టీ ఏ మేరకు బరిలో నిలిచి..సత్తా చాటుతుందనే విషయమై స్పష్టతనివ్వడం లేదు. రోజురోజుకూ పార్టీ కేడర్ సైతం నైరాశ్యంలోకి వెళ్తోంది. 'అసెంబ్లీ, పార్లమెంటు' ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి ప్రజలనే బాధ్యులను చేయడం పట్ల ఆత్మావలోకనం చేసుకోవాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. 'తెలంగాణ' రాష్ట్ర సాధనకు చేసిన పోరాటం కేంద్రబిందువుగా ప్రారంభమైన పార్టీ చివరకు..తెలంగాణ పదమే లేకుండా అయిపోయిన తర్వాత..'జై తెలంగాణ' అని నినదించడంలో ఏ మేరకు నమ్మశక్యంగా ఉంటుందనే చర్చ కూడా జనంలో ఉంది. ఆత్మసమీక్ష అనంతరం చేసుకుంటేనే బీఆర్ఎస్ పార్టీకి మనుగడ ఉంటుందని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.

**కె. బాపురావు,**
**99084 58335.**

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# దశాబ్ద కాలంగా విద్యా వ్యవస్థ నిర్వీర్యం

● తెలంగాణ లోని తయారు కాని సుశిక్షిత ఉపాధ్యాయులు ● శిక్షణ లేని ఉపాధ్యాయులు విద్యార్థులను ఏ విధంగా బోధిస్తారు? ● ఉన్నత విద్యను ప్రయివేటు పరం చేయడానికి కుట్రలు, కుతంత్రాలు ఇష్టానుసారం ప్రయివేటు విశ్వవిద్యాలయాలకు అనుమతులు ● పదేళ్లుగా కానరాని పదోన్నతులు, బదిలీలు, ఉపాధ్యాయ ఖాళీల భర్తీ

**డాక్టర్. ఎస్. విజయ భాస్కర్**
**9290826988**



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థ నిర్వీర్యం గా మారింది. తెలంగాణ రాష్ట్రం లోని ఉపాధ్యాయులను తయారు చేసే డి.ఎడ్ ( డిప్లొమా ఇన్ సర్వీస్),బి.ఎడ్ ( బ్యాచిలర్ ఇన్ సర్వీస్) కళాశాలల్లో ఉపన్యాసకుల ( లెక్చరర్ ల )ను భర్తీ చేయకపోవడం వలన సుశిక్షితులైన ఉపాధ్యాయులు తయారు కాలేక పోయారు. శిక్షణ లేని ఉపాధ్యాయులు విద్యార్థులను ఏ విధంగా బోధిస్తారనేది ఊహకు కూడా అందని విషయం. విశ్వవిద్యాలయాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ ఖాళీలు సంవత్సరాల తరబడి ఉన్నా దానిని భర్తీ చేసిన పాపాన పోవడం లేదు.కొంతమందిని కాంట్రాక్టు పద్ధతిలో తీసుకొని కాంట్రాక్టు ప్రొఫెసర్ అని పిలుస్తూ నెలకు కొంచెం స్టై ఫండ్ ఇచ్చి చేతులు దులుపుకున్నారు. విశ్వవిద్యాలయాలలో పరిశోధనలు జరగడం లేదు.పరిశోధన పుస్తకాలు వస్తున్న సరైన మార్గదర్శకం లేక డిగ్రీ కోసం సమర్పించినట్లు ఉంటున్నాయని పదవీ విరమణ చేసిన ఆచార్యులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకున్న వారు వారికే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.స్టేట్ లెవెల్ ఎలిజిబుల్ టెస్ట్ (స్లెట్), నేషనల్ ఎలిజిబుల్ టెస్ట్ (నెట్), జెఆర్ఎఫ్, పిహెచ్.డి లు చేసి గత దశాబ్ద కాలంగా విశ్వవిద్యాలయాలలో అధ్యాపకుల పోస్టుల కోసం ఎదురు చూస్తున్నారు.

కొంత మంది గత ప్రభుత్వంలో పలుకు బడి కలిగిన వ్యక్తులు, మాజీ మంత్రులు, శాసన సభ సభ్యులు, శాసన మండలి సభ్యులు ప్రయివేటు విశ్వవిద్యాలయాలకు అనుమతి తీసుకొని ఉన్నత విద్యను ప్రయివేటు పరం చేయడానికి కుట్రలు, కుతంత్రాలు చేసి ప్రయివేటు విశ్వవిద్యాలయాలకు అనుమతి సాధించుకున్నారు.

జూనియర్, డిగ్రీ కళాశాలల్లో గత దశాబ్ద కాలంగా పోస్టులను భర్తీ చేయకపోవడం వల్ల ఉన్న అధ్యాపకులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పాఠశాల విద్యలో గత దశాబ్ద కాలంగా పదోన్నతులు, బదిలీలు, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయలేదు.ప్రభుత్వ పాఠశాలలు, పంచాయతీ రాజ్, మున్సిపల్ పాఠశాలలలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేయాలని అధికారుల చుట్టూ , మంత్రుల చుట్టూ, రాజకీయ నాయకుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగిన ప్రయోజనం కలగలేదు. ఇందిరా పార్క్ దగ్గర ధర్నాలు, బహిరంగ సభలు, నిరసన ప్రదర్శనలు ఎన్ని చేసినా చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లు ఏ మాత్రం ప్రయోజనం కలగలేదు. తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పదోన్నతులు లేక తొమ్మిది సంవత్సరాలు, బదిలీలు లేక ఆరు సంవత్సరాలు గడిచిన పట్టిచ్చుకున్న నాథుడే లేడు. ప్రభుత్వ, పంచాయతీ రాజ్, మున్సిపల్ పాఠశాలలలో నుండి విద్యార్థులను రెసిడెన్షియల్ అందులో మైనారిటీస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ అంటూ వేరు చేస్తూ అందులో చేర్పించారు.విద్యార్థులు ఉంటే ఉపాధ్యాయులను ఇస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఉపాధ్యాయులు లేనిదే తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపేది లేదని తల్లిదండ్రులు అంటుండడంతో ఉన్న ఉపాధ్యాయులకు ఏమి చేయాలో తెలియని దిక్కు తోచని స్థితి.కొన్ని ప్రాథమిక పాఠశాలలకు ఐదు తరగతులకు ఒకే ఉపాధ్యాయుడు ఉండడం అతనికి తలకు మించిన భారం పెరిగిపోయింది.అన్నితరగతులకు ఒకే ఉపాధ్యాయుడు అన్ని సబ్జెక్టులు బోధించి రావడం ఆందోళన కరమైన విషయం. గత దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్ర విద్యా వ్యవస్థ పై నిర్లక్ష్యం, నిర్లిప్తత ప్రదర్శించడం వల్ల అనేక పాఠశాలు నిర్వీర్యం కావడం పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరడం,పేయింట్ లేక పాతబడిన గోడలలో తరగతులు నిర్వహించేవారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎ.రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించగానే విద్యా, వైద్యం కోసం ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తానని హామీ ఇచ్చారు.తెలంగాణ విద్యా శాఖ ఎవరికి కేటాయించకుండా తామే స్వయంగా పర్యవేక్షిస్తూ కోర్టు లలో కేసులలో కౌంటర్ దాఖలు చేయించి తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్, మున్సిపల్ పాఠశాలలలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా పూర్తి చేశారు.తెలంగాణ రాష్ట్రంలోని భాష ( తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీ, కన్నడ ) మిగతా దేశీయ భాషలను బోధించే ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాలలలో పనిచేస్తూ ప్రాథమిక పాఠశాల వేతనాలు తీసుకుంటూ శ్రమదోపిడికి, వెట్టిచాకిరికి గురయ్యేవారు.అధికారులకు, ముఖ్యమంత్రులకు, విద్యా శాఖ మంత్రులకు కలిసినప్పుడు భాష పండితులకు చాలా అన్యాయం జరుగుతోందని పదోన్నతులు కల్పిస్తామని హామీలు తప్ప అమలు చేసిన పాపాన పోలేదు.ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి వచ్చే శాసన మండలి ఎన్నికల సమయంలో భాష పండితులకు పదోన్నతులు ఇస్తున్నట్లు జీవో 2,3,16,17,110 తీసుకొని రావడం అన్ని దిన పత్రికలలో పతాక శీర్షికలతో ప్రచురించబడి శాసన మండలి ఎన్నికలు జరగడం ముగియగానే అటుకు ఎక్కించడం పరిపాటిగా మారింది.2017 డిసెంబర్ నెలలో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలో మనదేశ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రపంచ తెలుగు ప్రతినిధుల సాక్షిగా భాష పండితులకు పదోన్నతులు ఇస్తామని, భాష పండితుల పదోన్నతుల్లో ఉన్న కోర్టు కేసులను త్వరగా పరిష్కరించి పదోన్నతులు కల్పిస్తామని హామీ ఇచ్చి ఆరు సంవత్సరాలు గడిచినా అమలు చేయలేదు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ విద్యా శాఖ తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు లో కౌంటర్ దాఖలు చేసి పండితుల పోస్టులు పండితులకే అన్న తీర్పును డివిజనల్ బెంచ్ లో సాధించారు.కొంతమంది ఎస్జీటీ ఉపాధ్యాయులు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టుకు వెళ్తే అక్కడ కూడా భాష పండితులకు అనుకూలంగా తీర్పు రావడం ఎస్జీటీ ఉపాధ్యాయుల కేసును డిస్మిస్ చేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్రం లోని 33 జిల్లాలలో 10948 మంది భాష పండితులకు స్కూల్ అసిస్టెంట్లు గా పి.ఈ.టీ లను ఫిజికల్ డైరెక్టర్ లుగా పదోన్నతులు 25,30 వేల మందికి బదిలీలు జరిగాయి.దాదాపు 900 మంది వరకు భాష పండితులు,పి.ఈ.టీ లు పదోన్నతులు రాలేదు. ఉన్నత పాఠశాలలో కేవలం స్కూల్ అసిస్టెంట్లు మాత్రమే ఉండాలనే అనేక విద్యా కమిషన్లు, విద్యా కమీటీలు, విద్యా సంబంధిత అధికారులు సిఫార్సులు చేశాయి.ఉన్నత పాఠశాలలలో కేవలం స్కూల్ అసిస్టెంట్ లు ఉండేటట్లు చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, తెలంగాణ విద్యా శాఖ అధికారులను కోరుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్, మున్సిపల్ పాఠశాలలలో ఉపాధ్యాయుల పదోన్నతుల విషయంలో గత ప్రభుత్వంలో కంటే ప్రస్తుత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నారు ఎలాంటి అడ్డా అదుపూ లేకుండా బదిలీలు, పదోన్నతులు పూర్తి చేయడం అభినందించదగినదే విషయం.ఎయిడెడ్ విద్యాసంస్థల్లో గత దశాబ్ద కాలంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చింది.గతంలో వందల సంఖ్యలో విద్యార్థులు ఉన్న ఎయిడెడ్ విద్యాసంస్థలు మూతపడుతున్నాయి.తెలంగాణ రాష్ట్రం లోని 33 జిల్లాలలో బదిలీలు పదోన్నతులు జరిగాయి.గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ, పంచాయతీ రాజ్, మున్సిపల్ పాఠశాలలలో పాఠశాల బిల్డింగ్ లు శిథిలావస్థకు చేరడం వల్ల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేసేవారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ విద్యా శాఖ ప్రభుత్వ, పంచాయతీ రాజ్, మున్సిపల్ పాఠశాలలలో ఆదర్శ అమ్మ పాఠశాలల పేరిట నిధులను కేటాయించి పాఠశాలలకు మౌలిక సదుపాయాల కల్పించడం, పాఠశాలలకు గోడలను మరమ్మతులు చేపించడం,ఎలక్ట్రిక్ పనులు మరుగుదొడ్లు మంచినీటి సరఫరా అన్ని సౌకర్యాలు సదుపాయాలు కల్పిస్తున్నారు.

ప్రభుత్వ, పంచాయతీ రాజ్, మున్సిపల్ పాఠశాలలలో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన ఉండడంతో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నది.కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల కోసం రాష్ట్ర మంత్రులు, శాసన సభ సభ్యులు, శాసనమండలి సభ్యులు, ఉన్నతోన్నత ఉద్యోగస్తుల పైరవీలు చేస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలలో కంప్యూటర్ ల్యాబ్ లు, గ్రంథాలయం లు, డిజిటల్ బోధన, అనుభవం కలిగిన ఉపాధ్యాయుల చేత విద్యా బోధన జరుగుతుంది.

# ఓటమి తాలూకు మంట బాగానే ఉందే ?

● సీఎంల భేటీపై వైసీపీ బురద చల్లుతోంది ? ● సమస్యల పరిష్కారం కోసం చంద్రబాబు , రేవంత్ భేటీ అవటాన్ని జీర్ణింకోలేకపోతున్నారా ? ● నేతల వ్యాఖ్యలు చూస్తు వాళ్ళల్లోని ఉక్రోషం కనిపిస్తోంది

**బి. వెంకటరమణ**
**94407 40015**



ఘోరఓటమిని వైసీపీ నేతలు తట్టుకోలేకపోతున్నారా ? సమస్యల పరిష్కారం కోసం చంద్రబాబునాయుడు, రేవంత్ రెడ్డి భేటీ అవటాన్ని జీర్ణయింకోలేకపోతున్నారా ? అంటే అవుననే అనుకోవాల్సొస్తోంది. ముఖ్యమంత్రుల భేటీపై రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్, మాజీమంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు వాళ్ళల్లోని ఉక్రోషాన్ని తెలియజేస్తోంది. సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రుల భేటీ అయినందుకు సంతోషించాల్సిందిపోయి సమావేశంపై బురదచల్లేయటం చాలా అన్యాయం. 2014లో రాష్ట్రం విడిపోయిన తర్వాత విభజన సమస్యలు అలాగే ఉండిపోయాయి. సమస్యను వెంటనే పరిష్కరించుకోకపోతే అది పరిష్కరించలేని వివాదాంగా మారిపోతుంది. సమస్యలను పెంచుకుంటే పోవటం వల్ల ముఖ్యమంత్రులు, పార్టీలు, నేతలు బాగానే ఉంటారు కాని నష్టపోయేది రాష్ట్రాలు, ప్రజలే. 2014లో విభజన జరిగిన దగ్గర నుండి నాలుగు రోజుల క్రితంవరకు కూడా ఇద్దరు ముఖ్యమంత్రులు సమస్యల పరిష్కారం కోసం కూర్చుని మాట్లాడుకున్నది లేదు. 2014లో సీఎంలు అయిన చంద్రబాబు, కేసీయార్ మధ్య సంబంధాలు ఉప్పు నిప్పులాగుండేవి. కాబట్టి వీళ్ళు కూర్చుని మాట్లాడుకునేందుకు కనీసం ప్రయత్నం కూడా చేయలేదు. తర్వాత కేసీయార్-జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నారు. వీళ్ళిద్దరి సన్నిహితులే కాని సమస్యల పరిష్కారానికి ఒక్కసారి కూడా కూర్చోలేదు.

తర్వాత రేవంత్-జగన్ ముఖ్యమంత్రులుగా ఉన్నా మీటింగ్ విషయంలో ఎలాంటి ప్రయత్నాలు జరగలేదు. ఈమధ్యనే జరిగిన ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాతే సమస్యల పరిష్కారానికి భేటీ జరగాలని డిసైడ్ అయ్యింది. సమస్యల పరిష్కారానికి సుముఖంగా ఉన్నట్లు రేవంత్ ప్రకటించారు. రేవంత్ ప్రకటించగానే చంద్రబాబు లేఖరాశారు. దాని ఫలితమే మొన్నటి 5వ తేదీన ఇద్దరు సీఎంలతో పాటు రెండు రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలు, వివిధ శాఖల ఉన్నతాధికారుల సమావేశం. రెండున్నర గంటల భేటీలో సమస్యలు ఏమున్నాయనే విషయాన్ని చర్చించుకున్నారు. సమస్యల పరిష్కారానికి మూడు అంచెల్లో కమిటీలను వేయాలని డిసైడ్ చేశారు. దీన్నే భరత్, అంబటి తట్టుకోలేకపోతున్నారు. వీళ్ళిద్దరు మీడియాతో మాట్లాడుతు ముఖ్యమంత్రులు ఇద్దరు ఎందుకు భేటీ అయ్యారో ప్రజలకే కాదు చివరకు సీఎంలకు కూడా అర్థం కావటంలేదన్నారు. సీఎంల భేటీలో చాలా ప్రశ్నలకు సమాధానాలు రాలేదని మండిపడ్డారు. రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు హైదరాబాద్ నుండి ఎందుకు పారిపోయి విజయవాడకు వచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న అనేక సమస్యలపై చంద్రబాబు ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. జరిగిన చర్చల్లో రెండు రాష్ట్రాలకు మంచి జరిగుంటే సీఎంలు ఆ విషయాలను ఎందుకు జనాలకు చెప్పలేదంటు పెద్ద లాజిక్ లేవనెత్తారు. విద్యుత్, నీటి సమస్యలు, బకాయిలు, ఆస్తులు, అప్పుల సమస్యలపై సమావేశంలో ఏమి పరిష్కారాలు చూపించారని నిలదీశారు.వీళ్ళ ప్రశ్నల్లోనే వీళ్ళ ఉక్రోషం బయటపడుతోంది. పదేళ్ళుగా పేరుకుపోయిన అనేక సమస్యలకు ఒక్కరోజు సమావేశంలోనే పరిష్కారం సాధ్యమా ? కుటుంబంలోని ఇద్దరు వ్యక్తుల మధ్య తలెత్తే వివాదాన్ని పరిష్కరించటానికే రోజులు పడుతుంది. ఒక్కోసారి పరిష్కారం కాక కొట్టుకుంటున్నారు, కోర్టులకు ఎక్కుతున్నారు. అలాంటిది రెండు రాష్ట్రాల మధ్య సమస్యలను పరిష్కారించుకోవటం అంత సులభంకాదు. కాకపోతే సమస్యల పరిష్కారానికి చర్చలకు మించిన వేదిక లేదు. కాబట్టి ఎన్నిసార్లయినా సమావేశాలు జరగాల్సిందే తప్పదు. సమస్యలను పరిష్కరించుకోవాలని సీఎంలు అనుకుని భేటీ అవటం శుభపరిణామమే. గడచిన పదేళ్ళలో అసలు భేటీకే ప్రయత్నాలు జరగలేదన్న విషయాన్ని అంబటి, మార్గాని మరచిపోయినట్లున్నారు. నిజానికి విభజన సమస్యల పరిష్కారం సాధ్యమయ్యేది కాదు. నీటి సమస్యలను పరిష్కరించాల్సింది కేంద్రంలోని సెంట్రల్ వాటర్ కమీషన్(సీడబ్ల్యూసీ)యే కాని ముఖ్యమంత్రులు కాదు. విద్యుత్ బకాయిల సమస్య కూడా అంత తేలిగ్గా పరిష్కారమయ్యేది కాదు. ఆస్తులు, అప్పుల పరిష్కారం కూడా అంత సులభంకాదు.విడవమంటే పాముకు కోపం కరవమంటే కప్పకు కోపం అన్నట్లుగా తయారైంది పోయింది విభజన సమస్యల వ్యవహారం. సమస్యల పరిష్కారంలో భాగంగా ఏ సీఎం కాస్త తగ్గినా ప్రతిపక్షాలు, మీడియా మీదపడిపోయి నానా గోలచేస్తుంది. ఈ సమస్య చంద్రబాబుకన్నా రేవంత్ కు చాలా ఎక్కువ. ఎవరి రాష్ట్ర ప్రయోజనాలు ఆ ముఖ్యమంత్రికి ముఖ్యం. సమస్యల పరిష్కారంలో రేవంత్ వల్ల తెలంగాణాకు అన్యాయం జరిగిందని అనుకుంటే ప్రతిపక్షాలు అవసరంలేదు ముందు పార్టీలోని వ్యతిరేకులే గోల మొదలుపెట్టేస్తారు. ఇక ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీలు చేసే యాగీ గురించి చెప్పాల్సిన అవసరమే లేదు. ఈ విషయాలు బాగా తెలుసు కాబట్టే రేవంత్ చాలా కచ్చితంగా వ్యవహరిస్తున్నారు. సమావేశంలోనే హైదరాబాద్ లో ఉన్న మూడు భవనాలు ఏపీకి కావాలని చంద్రబాబు అడిగితే కుదరదని కచ్చితంగా రేవంత్ చెప్పేశారు. తప్పదని అనుకుంటే భూమిని కేటాయిస్తాం కొనుక్కోమని చెప్పేశారు.మొదటి సమావేశం కాబట్టి సమస్యలు ఏమున్నాయో చర్చించారు. ఏ సమస్యల పరిష్కారానికి ఏ స్థాయిలో చర్చలు జరగాలో డిసైడ్ చేశారు. అందుకనే వివిధ శాఖల ఉన్నతాధికారులతో మొదటి కమిటీని వేశారు. తర్వాత ఇద్దరు చీఫ్ సెక్రటరీలతో రెండో కమిటీని, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మూడో కమిటీని వేశారు. మొత్తం సమస్యలెన్ని, ఏ సమస్య ఏ కమిటి స్థాయిలో చర్చలు జరగాలని నిర్ణయించారు. సమస్యల పరిష్కారానికి కమిటీలను వేయటం మంచిదే కదా. జనాలేమో సమస్యలు పరిష్కారం కావాలని కోరుకుంటుంటే వైసీపీ నేతలేమో అసలు సమావేశం జరపటాన్నే తప్పుపడుతుండటం చాలా ఆశ్చర్యంగా ఉంది. చూడబోతే సమస్యల పరిష్కారం కోసం ఇద్దరు ముఖ్యమంత్రులు భేటీ అవటాన్ని తట్టుకోలేకపోతున్నారా అనే సందేహం పెరిగిపోతోంది.

# బిఆర్ఎస్‌కు ఆగస్టు సంక్షోభం

● టిఆర్ఎస్ సెల్ఫ్ విలీనంపై సీఎం రేవంత్ ఫోకస్ ● ఆగస్టులో చేరికలు ఖాయమా? ● ఇప్పటికే 6 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరిక ● 6 మంది ఎమ్మెల్సీ రాత్రికి రాత్రి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు ● అయితే ఆగస్టులో పదుల సంఖ్యలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరే అవకాశం ● అధిక మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరితే ప్రతిపక్ష హూదా కూడా కరివే?

**విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో**
**9391698181**



గతంలో రాజకీయ పార్టీలకు ఆగస్టు సంక్షోభ గండం ఉండేది. తాజాగా తెలంగాణ రాజకీయాల్లో చూస్తే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితి రెండుసార్లు అధికారంలోకి వచ్చి గత ఏడాదిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైంది. అయితే ఆ పార్టీ నుండి ఒక్కొక్కరుగా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. బి ఆర్ ఎస్ పార్టీ నేతలు సైతం చేరికలను తప్పుపడుతుంటే అధికార కాంగ్రెస్ మాత్రం గతంలో మా కాంగ్రెస్ పార్టీ శాసనసభనే సైతం విలీనం చేసుకున్నది మీరు కారా అన్నట్లు నీవు నేర్పిన విద్య నీరజాక్ష అంటూ టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లో చేర్చుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 17 సీట్ల గాను ఒక్క సీటు కూడా గెలవకపోవడంతో ఆ పార్టీ శ్రేణులు నిరాశ నిస్పలు నెలకొనగా పార్టీలు మారే ఎమ్మెల్యేలకు ఇదే అదునుగా పార్టీ మారుతున్నారని పుకార్లు వినిపిస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికలకు ముందు మాత్రమే కాదు... ఎన్నికలు పూర్తైన తర్వాత కూడా తెలంగాణలో వలసలకు బ్రేక్లు పడటం లేదు. బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో ఆ పార్టీ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలు ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీలోకి జంప్ అవుతున్న సంగతి తెలిసిందే. ఇలా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునే వారి సంఖ్య ఇప్పట్లో తగ్గే ప్రసక్తే లేదు అని తెలుస్తోంది. ఒకవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్లోకి రావడం....కాంగ్రెస్ హైకమాండ్ సైతం వలసలకు గేట్లు ఎత్తివేయడంతో ఈ వలసలు మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరితే...కాంగ్రెస్ పార్టీతో మరో 15 మంది ఎమ్మెల్యేలు టచ్లో ఉన్నారంటూ వస్తున్న వార్తలు రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ క్రమంలో ఆ 15 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎవరు?కారు దిగేది ఎవరు? కేసీఆర్కు హ్యాండిచ్చే ఆ ప్రముఖులు ఎవరకు అనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్గా మారింది. దీంతో బీఆర్ఎస్ పార్టీకి ఆగస్టు సంక్షోభం తప్పదా అంటూ పొలిటికల్ సర్కిల్స్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

వలసలతో బీఆర్ఎస్ బేజారు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ హాట్గా సాగుతున్నాయి. రెండు రోజులకు ఒకరు చొప్పున బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి చేరడం పొలిటికల్ హీట్ రాజేస్తోంది. ఇప్పటి వరకు బీఆర్ఎస్ నుంచి మెత్తం ఏడుగురు ఎమ్మెల్యేలు కారు దిగి సైకిలెక్కేశారు. అంతేకాదు ఆరుగురు ఎమ్మెల్సీలు ఒకేసారి హస్తం గూటికి చేరారు. త్వరలో వీరి జాబితాలోకి ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిలు సైతం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ పార్టీ నుంచి మరో 15 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరతారనే టాక్ వినిపిస్తోంది. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సైతం ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 15మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీని వీడతారని చెప్పుకొచ్చారు. అది కూడా త్వరలోనేనని చెప్పుకొచ్చారు. ఇది ఖచ్చితంగా జరిగి తీరుతుందని అన్నారు. ఈ వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీలో కలకలం సృష్టిస్తు న్నాయి. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 64 స్థానాల్లో గెలుపొంది అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. అధికారంలోకి వచ్చిన కొన్నిరోజుల్లోనే బీఆర్ఎస్, బీజేపీలు తీవ్ర విమర్శలు చేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని విమర్శలు గుప్పించారు. అంతేకాదు కేసీఆర్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం ప్రగల్భాలు పలికారు. ఈ వ్యాకలను సీరియస్గా తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. అంతే నెలల వ్యవధిలోనే వలసలకు గేట్లు ఎత్తివేసింది. నాడు వలసలను తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్ బీఆర్ఎస్, బీజేపీ హెచ్చరికల నేపథ్యంలో ముందే అప్రమత్తమై వలసలకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరిగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారు. ఇదంతా సీఎం రేవంత్ రెడ్డి వ్యూహమేనని తెలుస్తోంది. గతంలో కాంగ్రెస్ పార్టీ ఎల్పిని ఎలా అయితే బీఆర్ఎస్లో విలీనం చేసుకుందో నేడు అదే అస్త్రాన్ని బీఆర్ఎస్పై ప్రయోగించాలనే యోచనలో రేవంత్ రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ఎల్పిని విలీనం చేసుకుంటామంటూ కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం పదే పదే చెప్పుకొస్తున్నారు. ఈ పరిణామాలు ఆ బీఆర్ఎస్ పార్టీ లీడర్లు, క్యాడర్లో కలవరం మొదలయింది. ఏ ఎమ్మెల్యే ఎప్పుడు హ్యాండిస్తారో తెలియక తలలు పట్టుకుంటున్న పరిస్థితి బీఆర్ఎస్ పార్టీలో నెలకొంది. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ పార్టీని వీడే 15మంది ఎమ్మెల్యే ఆగస్టు నెలలో కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం హింట్ ఇస్తున్నారు. రెండు మూడు రోజుల్లో ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డితోపాటు పలువురు మాజీ జెడ్పీటీసీ, ఎంపీపీలు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అనంతరం ఆగస్టుతో ఈ వలసలను పూర్తి చేసి బీఆర్ఎస్ఎల్పీ విలీనం దిశగా సీఎం రేవంత్ రెడ్డి అడుగులు వేస్తారని తెలుస్తోంది. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీకి ఆగస్టు సంక్షోభం వెంటాడేది. అధికారం ఉన్నప్పుడు రాచరిక పాలన, నియంతృత్వం, అహంకారం, అవినీతి కార్యక్రమాలే అక్రమం కాదు సక్రమం అంటూ పాలన కొనసాగింది. చివరకు మాజీ సీఎం కేసీఆర్ కు పూలు అమ్ముకున్న చోటే కట్టెలు అమ్ముకునే పరిస్థితి వచ్చిందని మేధావి వర్గాలు చర్చ జరుగుతోంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపించిన కెసిఆర్ 2001 నుండి 2014 వరకు ఉమ్మడి రాష్ట్ర రాజకీయాలను సైతం తన వైపే తిప్పుకునే విధంగా కేంద్ర బిందువుగా మారారు. 60 ఏళ్ల కోట్లాట, మూడు తరాల ఉద్యమం, చివరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆ తర్వాత రెండు సార్లు టిఆర్ఎస్ అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రిగా అధినేత కేసిఆర్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ప్రభుత్వానికి అవసరమున్న ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ఫక్తు రాజకీయ పార్టీ అంటూ కెసిఆర్ టిడిపి, కాంగ్రెస్, సిపిఐ, బి ఎస్ పి పార్టీల నుండి గెలుపొందిన ఎమ్మెల్యేలను టిఆర్ఎస్ లో చేర్చుకుని రాజకీయ ఆటకు తెర లేపారు. దీంతో కెసిఆర్ కు మించిన నాయకుడే లేదన్న విధంగా ఇతర రాజకీయ పార్టీలను ప్రతిపక్ష హూదా సైతం లేకుండా చేయడంతో ప్రశ్నించే వారే కనుమరుగయ్యారు. చివరకు ధర్నా చౌక్ ను సైతం ఎత్తేసి ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం ప్రారంభించారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కు ఎదురేలేదన్న విధంగా పరిపాలన కొనసాగింది. అయితే అధికారం పోగానే కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిని చేర్చుకుంటుండడంతో ఏకంగా కెసిఆర్ రంగంలోకి దిగారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ వేదికగా ఎమ్మెల్యేలతో సమావేశాలు ఏర్పాటు చేసి భవిష్యత్తు మనదే తిరిగి అధికారంలోకి వస్తాం 15 ఏళ్లు మనమే అధికారంలో ఉంటామని నచ్చచెప్పినప్పటికీ ఎమ్మెల్యేలు వినకుండా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. అంతేగాక ఎమ్మెల్యేలు పోతే ఏమవుతుంది మెడికల్ లాంటి యువతను తయారు చేస్తామని కెసిఆర్ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. అంతేగాక పోయేటోళ్లు పోనీ టిఆర్ఎస్ పార్టీ కోసం టార్చ్ లైట్ పట్టుకొని వస్తారని ప్రకటించారు. ఇలాంటి ప్రకటనలు విన్నప్పటికీ టిఆర్ఎస్ ఎమ్మెల్యేలలో ఏదో అనుమానం మరేదో ఆశతో కాంగ్రెస్లో చేరుతున్నారు తెలియని పరిస్థితి టిఆర్ఎస్ నేతలకు ఎదురవుతుంది.నేడు అదే ఆగస్టు సంక్షోభం ఇప్పుడు బీఆర్ఎస్ ఎదుర్కోబోతుందా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతుంది. ఇంకా కొన్ని విషయాలు తెలియాలంటే ఆగస్టు చివరి వరకు మనం ఎదురు చూడాల్సిందే!

# నష్టాల్లో మార్కెట్ సూచీలు

దేశీయ మార్కెట్ సూచీలు బుధవారం అప్రమత్తంగా ట్రేడింగ్ను మొదలుపెట్టాయి. నిన్నటి ర్యాలీ తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. దీంతో సెన్సెక్స్ ఉదయం 9.19 సమయంలో 196 పాయింట్లు నష్టపోయి 80,154 వద్ద, నిఫ్టీ 25 పాయింట్ల నష్టంతో 24,407 సమీపంలో ట్రేడవుతున్నాయి. రైల్ వికాస్ నిగమ్, ఎల్జీ బాలకృష్ణన్ అండ్ బ్రదర్స్, జీహెచ్సీఎల్, గుజరాత్ మినరల్స్, కిమ్స్ షేర్లు లాభాల్లో ట్రేడవుతుండగా.. నేషనల్ ఫర్టిలైజర్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, రాష్ట్రీయ కెమికల్స్, హింద్ కాపర్ షేర్లు అత్యధిక నష్టాల్లో ఉన్నాయి. ప్రధాన రంగాల సూచీలు మొత్తం లాభాల్లోనే కొనసాగుతుండటం విశేషం. డాలర్తో పోలిస్తూ రూపాయి మారకం విలువ రూ.83.47 వద్ద కొనసాగుతోంది. మదుపర్ల సంపదగా పరిగణించే, బీఎస్ఈలోని నమోదిత సంస్థల మొత్తం మార్కెట్ విలువ మంగళవారం రూ.1.56 లక్షల కోట్లు పెరిగి జీవనకాల గరిష్ఠమైన రూ.451.27 లక్షల కోట్లు (5.41 లక్షల కోట్ల డాలర్లు)గా నమోదైంది. దీంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగారు. ఆసియా-పసిఫిక్ మార్కెట్లలో షాంఘై సూచీ, ద.కొరియాకు చెందిన కోస్పీ, ఆస్ట్రేలియాకు చెందిన ఏఎస్ఎక్స్ 200 మాత్రమే నష్టాల్లో కొనసాగుతున్నాయి. మిగిలిన ప్రధాన సూచీలు మొత్తం లాభాల్లోనే ట్రేడవుతున్నాయి.



### ప్రత్యేక ధరలతో టాటామోటార్స్

## 'కింగ్ ఆఫ్ ఎస్యువిల' పండుగ



ముంబై : భారతదేశపు ప్రముఖ ఆటోమోటివ్ తయారీదారు మరియు భారతదేశపు ప్రముఖ ఎస్యువి తయారీదారు అయిన టాటా మోటార్స్, భారతీయ రోడ్లపై 2 మిలియన్లకు పైగా ఎస్యువిలతో ఒక చారిత్రాత్మక మైలురాయిని గర్వంగా జరుపుకుంది. సఫారి, హారియర్, నెక్సాన్, పంచ్లను కలిగి ఉన్న విస్తృత ఎస్యువిపోర్ట్ఫోలియో, పాతకాలపు ఐకానిక్ నేమ్ప్లేట్లు – సియెర్రా మరియు సఫారి, ఈ మైలురాయిని సాధించడంలో కీలకపాత్ర పోషించాయి. ఈ బలమైన ఎస్యువిలు ప్రతి ఒక్కటి సెగ్మెంట్ నిర్వచించాయి మరియు కస్టమర్ అంచనాలకు అనుగుణంగా అత్యుత్తమ–తరగతి భద్రత, అత్యాధునిక డిజైన్ మరియు అధునాతన సాంకేతికతలను అందించడంలో టాటా మోటార్స్ అంకితభావాన్ని కలిగి ఉంటాయి, వాటిని నిజమైన 'ఎస్యువిల రాజు'గా మార్చాయి. టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ వివేక్ శ్రీవత్స మాట్లాడుతూ , "ఎస్యువిసెగ్మెంట్ను అర్థం చేసుకోవడం మరియు ప్రతి కస్టమర్ అవసరాలకు సరైన ఉత్పత్తిని అందించడంలో మా సామర్థ్యం, స్థిరత్వం మరియు ఆధిపత్య నాయకత్వాన్ని కొనసాగించడంలో మాకు ఎంతో సహాయపడుతుంది. విభాగం. మా మల్టీ పవర్ట్రెయిన్ స్ట్రాటజీ మద్దతుతో, బలమైన, సురక్షితమైన మరియు సాంకేతికంగా అభివృద్ధి చెందిన ప్రపంచ స్థాయి ఎస్యువిలను భారతీయ వినియోగదారులకు అందించడం మా విధానం. 2 మిలియన్ల ఎస్యువి విక్రయాల మార్కును సాధించడం ఈ విధానానికి నిదర్శనం మరియు ఎస్యువి భవిష్యత్తు వృద్ధికి వేగాన్ని నిర్దేశిస్తుందన్నారు.

## 250 బ్రాండ్ల ఇండియన్ డిజె ఎక్స్ పో 2024



2024 ఆగస్టు 8 నుండి 10 వరకు న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్ హాల్ నంబర్ 8 – 11 – 14 లో జరగనున్న భారతీయ డిజె ఎక్స్పో యొక్క 2024 ఎడిషన్ ను సందర్శించనున్న భారతదేశంలోని మ్యూజిక్ అండ్ ఈవెంట్స్ అండ్ ఎంటర్టైన్మెంట్ పరిశ్రమకు చెందిన పరిశ్రమ నిపుణులందరికీ మరొక గొప్ప అవకాశం. 250కి పైగా బ్రాండ్ల ప్రదర్శనతో, ఈ సంవత్సరం ఎక్స్పో నిజంగా పెద్దదిగా మారింది మరియు లౌడ్ స్పీకర్లు, స్పీకర్ భాగాలు, యాంప్లిఫైయర్లు, డిజె పరికరాలు, లేజర్లు మరియు లైటింగ్ మరియు ఎల్ఇడి స్క్రీన్ల నుండి స్పెషల్ ఎఫెక్ట్స్ యంత్రాలు మరియు కేబుల్స్ మరియు కనెక్టర్లు మరియు స్పీకర్ క్యాబినెట్లు మరియు మరెన్నో పరికరాలను అందిస్తుంది. దేశవ్యాప్త అవగాహనతో ఇండియన్ డీజే ఎక్స్ పో ప్లాట్ ఫామ్ ఇప్పుడు భారతదేశం నలుమూలల నుండి పరిశ్రమ నిపుణులను ఆకర్షిస్తుంది. బిజినెస్ విజిటర్స్ ఇప్పటికే ఉన్న బ్రాండ్లు తమ ప్రొడక్ట్ లైన్లను ప్రదర్శించడం మరియు భారతదేశంలో ఈవెంట్స్ అండ్ ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీ యొక్క పెరుగుతున్న మార్కెట్లలో ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్న కొత్త బ్రాండ్లను చూడవచ్చు.

### ఈవీ ఛార్జింగ్ కోసం జేఎస్ డబ్ల్యూ

## ఎంజీ మోటార్ ఇండియా - షెల్ ఇండియా ఒప్పందం



దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వెహికిల్స్ (ఈవీ) కోసం పబ్లిక్ ఛార్జింగ్ మౌలికసదుపాయం పెంచడానికి షెల్ ఇండియా మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎస్ఐఎంపీఎల్)తో జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా ఒక వ్యూహాత్మకమైన సహకారాన్ని ఈరోజు ప్రకటించింది. గొప్ప వాహనం ఛార్జింగ్ అనుభవం కోసం దేశంలో షెల్ వారి విస్తృతమైన స్టేషన్ నెట్ వర్క్ ప్రయోజనాన్ని జేఎస్ డబ్ల్యూ మోటార్ ఇండియా కస్టమర్స్ పొందగలరు. తాజా అవగాహన ఒప్పందం ప్రకారం , షెల్ ఇండియా సీసీఎస్ 50కేడబ్ల్యూ మరియు 60 కేడబ్ల్యూ డీసీ ఫాస్ట్ ఛార్జర్స్ ను పూర్తి భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తుంది. ఈవీ ఛార్జింగ్ నెట్ వర్క్ కు మద్దతునిస్తుంది మరియు ఈవీ యూజర్స్ కోసం దూర ప్రయాణాలను సమన్వయం చేస్తుంది. ఈ ఛార్జర్స్ ఎంజీ కస్టమర్స్ కు మైఎంజీ యాప్ మరియు షెల్ వారి నెట్ వర్క్ డిస్కవరీ టూల్ ద్వారా అందుపాటులో ఉండి, సౌకర్యానికి మరియు వినియోగించడాన్ని సులభం చేయడాన్ని నిర్థారిస్తాయి. గౌరవ్ గుప్తా, చీఫ్ గ్రోత్ ఆఫీసర్, జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా మాట్లాడుతూ "భారతదేశపు రెండవ అతి పెద్ద ఈవీ తయారీదారుగా, మా కస్టమర్స్ కోసం ఎలక్ట్రిక్ వాహనం (ఈవీ) యాజమాన్యం అనుభవం మెరుగుపరిచే లక్ష్యాన్ని కలిగి ఉన్నాము. షెల్ ఇండియాతో మా భాగస్వామం సుస్థిరమైన సంచారానికి మా భాగస్వామ్య నిబద్ధతను తెలియచేస్తుంది మరియు దేశవ్యాప్తంగా ఈవీని అనుసరించడంలో సహాయపడుతుంది. మౌళికసదుపాయాల విస్తరణ ఈవీ ఫాస్ట్ ఛార్జింగ్ ను మరింత సౌకర్యవంతం చేస్తుంది, అందుబాటులో ఉంచుతుంది మరియు ఇబ్బందిరహితమైన దూర ప్రయాణాలకు ప్రణాళిక చేయడంలో ఈవీ కస్టమర్స్ కు సహాయపడుతుంది. అని అన్నారు.

# ఫోన్ - పే పేమెంట్ గేట్ -వే నాలెడ్జ్ సదస్సు గ్రాండ్ సక్సెస్

హైదరాబాద్ : భారతదేశపు అగ్రగామి డిజిటల్ పేమెంట్స్ ప్లాట్ఫారం ఫోన్పే హైదరాబాద్లో కాన్ఫ్లుయెన్స్, కనెక్ట్ 2024 అనే రెండు ఫ్లాగ్షిప్ ఈవెంట్లను కలిపి తన పేమెంట్ గేట్వే సదస్సును విజయవంతంగా నిర్వహించింది. ఎస్ఎఈలు, అవగాహన భాగస్వాములను శక్తివంతం చేసే దిశగా నిర్వహించిన ఈ అవగాహన, నెట్వర్కింగ్ సదస్సుకు ఈ రంగంలో అగ్రగాములుగా ఉన్న సంస్థలు, ఔత్సాహికులు, టెక్నాలజీ నిపుణులు హాజరయ్యారు. వెబ్ డెవలపర్లు, ఐటి సొల్యూషన్ స్ట్రాటజిస్టులు, ఈఆర్పి కన్సల్టంట్ల కోసం రూపొందించిన ఫోన్పే PG కాన్ఫ్లుయెన్స్ ఫోన్పే PG పార్టనర్ ప్రోగ్రాంలోని విశిష్ఠతలను అందించింది. ప్రొడక్ట్ ఆఫరింగ్స్, ఇందులోని రివార్డింగ్ అఫిలియేట్ ప్రోగ్రాంను నిర్మించుకుని, దీని ద్వారా ఎలా సంపాదించుకోవచ్చనే దాని గురించి నేర్చుకున్నారు. ఫోన్పే పిజి కనెక్ట్ 2024 ఇ-కామర్స్, డి2సి బ్రాండ్లపై దృష్టి సారించింది. ఇది వివిధ బిజినెస్ యజమానులు ఫోన్పే ప్రముఖులతో కలసి, అభిప్రాయాలు పంచుకుని, ఫోన్పే పేమెంట్ గేట్ వే గురించి మరిన్ని వివరాలు తెలుసుకునే అవకాశాలను కల్పించింది. ఈ ఈవెంట్కు హెరిటేజ్ ఫుడ్స్ సీఈవో శ్రీదీప్ కేశవన్ సహా 50 ఇ-కామర్స్, డి2సి బ్రాండ్ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ ఈవెంట్ విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేసిన ఫోన్పే పేమెంట్ గేట్వే & ఆన్లైన్ మర్చంట్స్ విభాగం హెడ్ అంకిత్ గౌర్, "కాన్ఫ్లుయెన్స్, కనెక్టను కలపడం ద్వారా, మేము వివిధ రంగాలను ఏకతాటిపైకి తెచ్చి, నాలెడ్జ్ను షేర్ చేసుకునేలా ఒక ప్రత్యేక ప్లాట్ ఫారంను క్రియేట్ చేశాము. ఈ ఫార్మట్ మా భాగస్వాములు, మర్చంట్ల అవసరాలను పరిష్కరించే అవకాశాన్ని మాకు అందేలా చేసింది. అదే సమయంలో మా ప్రొడక్టులు, సర్వీసులను మెరుగుపరిచేందుకు అవసరమైన విలువైన అంశాలను కూడా మేము పొందాము. నాణ్యమైన వనరులతో స్టార్టప్ పవర్ హౌస్గా వేగంగా అవతరిస్తున్న హైదరాబాద్ నగరంలో ఇంత ఉత్సాహంగా వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొనడం ఎస్ఎంఈలను శక్తివంతం చేసి, భారతదేశపు డిజిటల్ పురోగతి యానానికి అండగా నిలబడాలన్న మా చిత్తశుద్ధిని మరింత దృఢం చేస్తోంది" అని వ్యాఖ్యానించారు. కనెక్ట్ సదస్సులో హెరిటేజ్ ఫుడ్స్ సీఇఓ శ్రీదీప్ కేశవన్ మాట్లాడుతూ, "వ్యాపార సంస్థలు విజయవంతం కావడానికి నేడు అనేక రకాలైన వనరులు అందుబాటులోకి వచ్చాయి. ఒక్కో వ్యాపార సమస్యకు ఒక్కో ప్రత్యేకమైన పరిష్కారం అందుబాటులో ఉండవచ్చు కానీ తమ వినియోగదారులు ఏమి కోరుకుంటున్నారనే విషయాన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. నేడు, చట్టబద్ధంగా కార్యకలాపాలు సాగించే వ్యాపార సంస్థలు చాలావరకు తమ కస్టమర్ అవసరాలను అర్థం చేసుకోవడం కోసం డేటాను విరివిగా ఉపయోగిస్తున్నాయి. వివిధ సంస్థలు తమ వ్యాపారాలను విస్తరించుకునే క్రమంలో ప్రస్తుతం అవి పని చేస్తున్న తీరును అర్థం చేసుకుని, మారుతున్న ట్రెండ్స్ కు అనుగుణంగా తమను తాము సరి చేసుకోవడంలో కనెక్టాంటి ఈవెంట్లు ముఖ్య పాత్ర పోషిస్తాయి." అని అన్నారు.

# ఉపాధిరంగ మార్కెట్ లో శ్రామిక శక్తి విస్తరణ



టీమ్ లీజ్ స్టాఫింగ్ అంచనా భారతదేశ అగ్రగామి నియామక సంస్థ, ఉపాధి, ఉద్యోగ నైపుణ్యాలు, వ్యాపార సరళతలను విప్ల వీకరించిన టీమ్ లీజ్ సర్వీసెస్ దేశ ఉపాధి రంగ వాటాదారుల కోసం 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధ భాగం (2024 ఏప్రిల్ %-% సెప్టెంబర్) కు గాను నియామక ధోరణులను తెలియజేస్తూ "టీ మ్ లీజ్స్ ఎంప్లాయిమెంట్ అవుట్ లుక్ రిపోర్ట్' ను విడుదల చేసింది. 20 నగరాల్లో 1,417 యాజమాన్యాలను సమగ్రంగా సర్వే చేసి ఈ నివేదికను రూపొందించింది. వ్యాపార సంస్థలు, విధాన నిర్ణేతలు, వాటాదారులకు సంబంధించి రాబోయే దిశాత్మక, గుణాత్మక మార్పులను ఈ నివేదిక విశ్లేషించింది. 23 పరిశ్రమల్లో 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధ సంవత్సరంలో 6% కంటే ఎక్కువ శ్రామికశక్తి విస్తర ణను ఈ నివేదిక అంచనా వేసింది. ఇందులో వెల్లడైన అంశాలు భారతీయ ఉపాధి మార్కెట్లో సానుకూల నియామక సెంటిమెంట్ను సూచిస్తున్నాయి. సర్వేలో పాల్గొన్న 56% మంది యజమానులు రాబోయే నెలల్లో తమ శ్రామిక శక్తి పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. 23% మంది తమ ప్రస్తుత శ్రామిక శక్తి స్థాయిలను కొన సాగించాలని భావిస్తున్నారు. వారితో పోల్చి చూస్తే, 21% మంది యజమానులు తమ సిబ్బంది సంఖ్య తగ్గనుం దని అంచనా వేస్తున్నారు. ఈ సర్వే ప్రకారం, ఆరోగ్య సంరక్షణ, ఫార్మా, వాహన రంగం, తయారీ, ఇంజినీరింగ్, మౌలిక వసతుల రంగాలు త మ శ్రామిక శక్తిని పెంచుకునే ప్రణాళికలను సూచిస్తున్న అత్యధిక యజమానులు ఉన్న పరిశ్రమలుగా ఉన్నా యి. నిర్మాణ రంగం %ఁ% రియల్ ఎస్టేట్, ప్రయాణ %ఁ% ఆతిథ్య రంగాలు, ఈవీ %ఁ% ఈవీ మౌలిక వసతుల రంగాలు శ్రామిక శక్తి పరిమాణ వృద్ధి పరంగా ప్రముఖ పరిశ్రమలుగా నిలిచాయి. నగరాల వారీగా ధోరణులను పరిశీలిస్తే, ఉపాధి అవకాశాలు వృద్ధి చెందుతున్న నిర్దిష్ట భారతీయ నగరాలను ఈ నివేదిక ప్రముఖంగా చాటిచెబుతోంది. ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ ముందంజలో ఉన్నాయి. వీటిలో వరుసగా 53.21%, 50.46% మరియు 47.57% యజమానులు ఇప్పటికే నిలదొక్కుకున్న ఈ జాబ్ హబ్లలో తమ శ్రామిక శక్తి పరిమాణాలను పెంచనున్నట్లు సూచిస్తున్నారు. అదనంగా, కోయంబత్తూర్, విశాఖపట్నం, జైపూర్ వంటి అభివృద్ధి చెందుతున్న ఉద్యోగ కేంద్రాలు చెప్పుకోదగ్గ వృద్ధిని చూస్తున్నాయి. వీటికి సంబంధించి వరుసగా 18.28%, 15.88% మరియు 15.46% యజమానులు తమ శ్రామిక శక్తిని విస్తరించడానికి ఆసక్తిని వ్యక్తం చేస్తు న్నారు. స్టార్టప్లు, చిన్న వ్యాపారాలు, మధ్య తరహా కంపెనీలు తమ శ్రామిక శక్తిని వేగంగా విస్తరిస్తున్నాయి. టీమ్లీజ్ స్టాఫింగ్ సీఈఓ కార్తిక్ నారాయణ్ మాట్లాడుతూ, "2024లో భారతదేశం అత్యంత వేగంగా వృద్ధి చెందు తున్న %+%-20 ఆర్థిక వ్యవస్థగా అంచనా వేయబడింది. బలమైన పెట్టుబడి డిమాండ్ మరియు ద్రవ్యోల్బణం సడలింపుతో పాటు, జాబ్ మార్కెట్ ప్రపంచ ప్రకంపనల నేపథ్యంలో స్థిరంగా ఉంది. ప్రతీ ఐదు సంస్థలలో దాదా పు రెండు సంస్థలు నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాయి, మా నివేదిక ఫలితాలు డైనమిక్ మరి యు ఆశావాద నియామక తీరుతెన్నులపై వెలుగులు ప్రసరింపజేస్తాయి"" అని అన్నారు.

# యమహా డే కు స్మైల్ ఫౌండేషన్ సహకారం



యమహా తన 69వ ఫౌండేషన్ను ఇటీవల జరుపుకుంది, ఇది వినూత్న ఉత్పత్తుల వెనుక స్వచ్ఛమైన మోటార్సైక్లింగ్ ఆనందాన్ని అందించే యుగాన్ని సూచిస్తుంది. ఈ ప్రత్యేక సందర్భంలో, ఇండియా యమహా మోటార్ ) దాని బ్లూ స్ట్రీక్స్ రైడింగ్ కమ్యూనిటీతో కలిసి 500 మందికి పైగా నిరుపేద పిల్లలకు మద్దతునిచ్చే హృదయపూర్వక చొరవ కోసం ఎన్జిఓ - స్మైల్ ఫౌండేషన్తో కలిసి పనిచేసింది. ఈ బ్లూ స్ట్రీక్స్ రైడర్స్ 12 నగరాల్లో నిర్వహిస్తున్న పాఠశాలలను సందర్శించారు, విద్యార్థులతో సంభాషించారు మరియు నోట్బుక్లు, పెన్నులు మరియు పెన్సిల్స్ వంటి అవసరమైన విద్యా సామగ్రిని అందించారు. ఇంకా, ఈ రైడర్లు పాదచారుల నియమాలను పాటించడం, హెల్మెట్లు ధరించడం మరియు ట్రాఫిక్ సిగ్నల్లను అర్థం చేసుకోవడం వంటి వాటి ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, ప్రాథమిక రహదారి భద్రతా చర్యలపై పిల్లలకు అవగాహన కల్పించడానికి ప్రత్యేకమైన సెషన్లను నిర్వహించారు. ఈ ప్రయత్నం ప్రాథమిక రహదారి భద్రతపై అవగాహన కల్పించడం, పిల్లల సమగ్ర అభివృద్ధికి దోహదపడడం మరియు ట్రాఫిక్ బాధ్యతల పట్ల అవగాహన మరియు మరింత బాధ్యత కలిగిన భావి తరాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు, పిల్లలు రైడర్లు మరియు ఇతర విద్యార్థుల ముందు పాడటం మరియు నృత్యం చేయడంలో తమ ప్రతిభను ప్రదర్శించే అద్భుతమైన ప్రదర్శనలను ఆనందంగా ప్రదర్శించారు. దీనితో పాటుగా, కంపెనీ డీలర్ నెట్వర్క్, ఇండియా యమహా మోటార్ తరపున, యమహా డే 2024 వేడుకలను వినియోగదారులకు షోరూమ్లకు ఆహ్వానించి, వారి కోసం కేక్ కటింగ్ వేడుకను నిర్వహించి, బ్రాండ్పై తమకున్న నమ్మకానికి ధన్యవాదాలు తెలియజేస్తుంది. డీలర్ భాగస్వాములు కంపెనీ యొక్క గొప్ప వారసత్వం మరియు గత 69 సంవత్సరాలలో బ్రాండ్ ప్రవేశపెట్టిన ఐకానిక్ ఉత్పత్తుల గురించి కూడా కస్టమర్లకు తెలియజేసారు. యమహా ఇండియా తన ఉద్యోగులు మరియు వారి కుటుంబాల కోసం అనేక ఆకర్షణీయమైన కార్యకలాపాలతో ఈ రోజును జరుపుకుంది. "యమహా డే" అని పిలువబడే ఫౌండేషన్ డే, బ్రాండ్పై లోతైన అవగాహన మరియు ఆప్యాయతను పెంపొందించడానికి ప్రతి సంవత్సరం జూలై 1న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు, చివరికి "యమహా యొక్క ప్రత్యేక శైలి"ని దాని ఉత్పత్తులు మరియు సేవల ద్వారా వ్యక్తపరుస్తుంది.

# 'స్విస్ బ్యూటీ సెలెక్ట్'ను ప్రారంభించిన స్విస్ బ్యూటీ




భారతదేశంలోని ప్రముఖ మేకప్ బ్రాండ్లలో స్విస్ బ్యూటీ సెలెక్ట్ ద్వారా ప్రత్యేక ఉత్పత్తి శ్రేణితో తన 11వ వార్షికోత్సవాన్ని సెలబ్రేట్ చేసుకుంటుంది. బ్రాండ్ దాని అసాధారణ వారసత్వాన్ని కొనసాగించడంలో భాగంగా, ఈ నూతన శ్రేణితో ప్రీమియం విభాగంలోకి ప్రవేశించింది. అందం గురించిన ఔత్సాహికుల అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్యతలకు అనుగుణంగా రూపొందించబడింది, స్విస్ బ్యూటీ సెలెక్ట్ చర్మ సంరక్షణ మరియు మేకప్ యొక్క ఖచ్చితమైన కలయికను అందించే హైబ్రిడ్ మేకప్ శ్రేణిగా జాగ్రత్తగా రూపొందించబడింది. ఉత్పత్తులు లిక్విడ్ లిప్స్టిక్లు, బుల్లెట్ లిప్స్టిక్లు, ఐషాడో, మస్కారా వంటి బహుళ కేటగిరీలలో ఉన్నాయి మరియు బ్రాండ్ ప్రతి నెలా కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టడాన్ని కొనసాగించాలని ప్లాన్ చేస్తుంది. మేకప్తో పాటు కొత్తగా ప్రారంభించిన కలెక్షన్లో విటమిన్ ఇ, కొబ్బరి నీళ్ల గొప్ప గుణాలు మరియు ఇతర మేలైన చర్మ సంరక్షణ పదార్థాలు కూడా ఉన్నాయి. ఈ శ్రేణిలోని ఉత్పత్తులు మైక్రో-ట్యూబింగ్ మరియు హిలూరిప్ టెక్నాలజీ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఉత్పత్తి పనితీరును మెరుగుపరచడం కోసం తయారు చేయబడ్డాయి, వినియోగదారులు ప్రపంచంలోని ఉత్తమమైన చర్మ సంరక్షణ మరియు కలర్ కాస్మెటిక్స్హోహోలను పొందేలా చేస్తుంది. ఈ శ్రేణిలోని అన్ని ఉత్పత్తులు చర్మ సంబంధితంగా పరీక్షించబడ్డాయి, పూర్తిగా వేగన్ మరియు సున్నితమైనవి కావడంతో, అందం మరియు చర్మ సంరక్షణలో ఉన్నత నైతిక ప్రమాణాల పట్ల స్విస్ బ్యూటీ యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. స్విస్ బ్యూటీ భారతదేశంలోని 550 నగరాల్లో 25,500 రిటైల్ అవుట్హోహోలెట్ల నెట్వర్కు కలిగి ఉంది. ఇంకా టైర్ 2 మరియు స్మార్ట్ సిటీలలోకి ప్రవేశించడం ద్వారా ఆ నెట్వర్కు 30,000కి పెంచాలని యోచిస్తోంది. 2025 నాటికి, బ్రాండ్ తన ప్రత్యేకమైన స్టోర్ల సంఖ్యను రెండు రెట్లు పెంచి, మొత్తం 24కి పెంచాలని ప్రణాళికలు చేస్తుంది. స్విస్ బ్యూటీ తన వస్తువుల యాక్సెసిబిలిటీని పెంచే ప్రయత్నంలో ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యూటీ-సహాయక సంస్థల సంఖ్యను 147కి పెంచాలని మరియు 450కి పైగా టచ్పాయింట్లను జోడించాలని భావిస్తోంది.

### క్రాస్ ఓవర్స్ పరిపూర్ణమైన

## వాహనాలుగా ఉండటానికి 5 కారణాలు



భారతదేశపు రద్దీగా ఉండే పట్టణ దృశ్యాలు మరియు విభిన్నమైన రహదారి పరిస్థితులు రోజూవారీ రద్దీ నుండి తేలికగా ప్రయాణించే వాహనాలను డిమాండ్ చేస్తున్నాయి. ఎస్ యువీలు, సిడాన్స్ రెండిటి లక్షణాలు గల క్రాస్ ఓవర్స్, రెండు వాహనాల రకాల ఉత్తమమైన ఫీచర్స్ ను కలిగి ఉన్నాయి. వాటి స్టైలిష్ ఎక్స్టీరియర్స్ కింద క్రాస్ ఓవర్స్ కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన సస్పెన్షన్ వ్యవస్థ ఉంది, ఇది వాహనాల నిర్వహణను మెరుగుపరుస్తుంది మరియు సాఫీ రైడ్ కేటాయిస్తుంది. ఇది వాటికి గల స్టైల్, స్థలం, సౌకర్యం, ఆచరణసాధ్యతల మిశ్రమం వలన క్రాస్ ఓవర్స్ ను భారతదేశపు రహదారుల కోసం ఉత్తమమైన ఎంపికగా చేసింది. భారతదేశపు రహదారుల కోసం క్రాస్ ఓవర్స్ అయిదు ప్రధానమైన కారణాలుగా ఎందుకు నిలిచాయి ఈ కింద ఇవ్వబడింది.

1. మెరుగుపరచబడిన రైడ్ మరియు నిర్వహణ లక్షణాలు: క్రాస్ ఓవర్స్ సంప్రదాయబద్ధమైన ఎస్ యువీ వ్యవస్థలకు బదులు కార్ ప్లాట్ ఫాంస్ పై రూపొందించబడ్డాయి. ఇవి గణనీయంగా వాటి రైడ్ ను మరియు నిర్వహణ లక్షణాలను మెరుగుపరుస్తాయి. పెద్ద ఎస్ యువీల కంటే ప్రయాణికులు సాఫీ మరియు మరింత సౌకర్యవంతమైన రైడ్ ను ఆనందించవచ్చు. ఇంకా, వాటికి గల తక్కువ గురుత్వాకర్షణ శక్తి వాటిని మరింత స్థిరంగా, సులభంగా డ్రైవ్ చేయడానికి వీలు కల్పిస్తుంది, జాతీయ రహదారులు మరియు నగర వీధుల్లో కూడా ఆహ్లాదకరమైన ప్రయాణ అనుభవాన్ని నిర్థారిస్తాయ.
2. సులభంగా నిర్వహించవచ్చు: భారతదేశపు సన్నని మరియు రద్దీ వీధుల్లో ప్రయాణించడం ఎంతో సవాలుతో కూడింది, కానీ క్రాస్ ఓవర్స్ ఈ విషయంలో అద్భుతంగా పని చేస్తాయి. వాటి సరైన సైజ్ అవి చిన్న స్థలాల్లో కూడా సులభంగా నిర్వహించేలా అవకాశం ఇస్తుంది. లోతైన మలుపులు మరియు ఇరుకు ప్రదేశాల్లో పార్కింగ్ చేయడం అవలీలగా చేయవచ్చు. ఈ సౌలభ్యం డ్రైవర్స్ కు తక్కువ ఒత్తిడ్ని మరియు మరింత సమర్థవంతమైన రోజూవారీ ప్రయాణాన్ని ఇస్తుంది.
3. మరింత ఇంటీరియర్ స్థలంలో ఆకర్షణీయమైన & తాజా స్టైలింగ్ :క్రాస్ ఓవర్స్ ఆధునికమైన మరియు స్టైలిష్ ఎక్స్ టీరియర్స్ ను కలిగి ఉండి విస్తృత శ్రేణి వినియోగదారులను ఆకట్టుకుంటున్నాయి. అవి ఇంటీరియర్ లో కావలసినంత స్థలం అందిస్తాయి, ప్రయాణికులకు కావలసినంత లెగ్ రూమ్ మరియు హెడ్ రూమ్ ఇస్తాయి. స్టైలిష్ డిజైన్ యొక్క ఈ కలయిక మరియు విశాలమైన ఇంటీరియర్స్ కుటుంబాలు మరియు వ్యక్తులకు క్రాస్ ఓవర్స్ ను ఆకర్షణీయమైన ఆప్షన్ గా చేసాయి.
4. మెరుగైన సామర్థ్యం మరియు శ్రేణి : ఇంధన సామర్థ్యం ప్రయాణికులకు కీలకమైన ప్రాధాన్యత, మరియు క్రాస్ ఓవర్స్ ఈ విషయంలో సంప్రదాయబద్ధమైన ఎస్ యువీలను అధిగమించి పని చేస్తాయి. చాలా క్రాస్ ఓర్స్ సామర్థ్యంతో రాజీ లేకుండా ఇంధన ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచే ఆధునిక ఇంజన్ టెక్నాలజీస్ మరియు తేలికైన మెటీరియల్స్ ను కలిగి ఉన్నాయి. ఈ మెరుగుపరచబడిన సామర్థ్యం వలన సింగిల్ ట్యాంక్ ఇంధనంతో లేదా స్వచ్ఛమైన ఈవీ ప్లాట్ ఫాంస్ పై రూపొందించి ఉంటే గొప్ప రేంజ్ తో దూర ప్రయాణాలు చేయడానికి అవకాశం ఇస్తుంది. రీఫ్యూయింగ్ స్టాప్స్ కోసం తరచుగా వాహనాలను ఆపుచేయడం, తరచుగా ఛార్జింగ్ మరియు మొత్తం ప్రయాణ ఖర్చులను తగ్గిస్తుంది.
5. పోటీయుత ధరలు: క్రాస్ ఓవర్స్ వ్యయం మరియు ఫీచర్స్ మధ్య అమోఘమైన సమతుల్యతను అందిస్తాయి, చాలామంది బయ్యర్స్ కు ఖర్చుకు తగిన ఎంపికను ఇస్తాయి. అవి పెద్ద ఎస్ యువీల యొక్క ఎన్నో ప్రయోజనాలు ఇస్తాయి– అనగా అత్యధికంగా గ్రౌండ్ క్లియరెన్స్ మరియు గొప్ప డ్రైవింగ్ స్థానం వంటి అత్యధిక ధరలతో సంబంధమున్న వాటిని అలాంటి ధరలు చెల్లించకుండానే అందిస్తాయి. ఈ పోటీయుత ధరలు క్రాస్ ఓవర్స్ యువ ప్రొఫెషనల్స్ మరియు బడ్జెట్ హితమైన మరియు విలక్షణమైన వాహనం కోసం పరిశీలిస్తున్న కుటుంబాల కోసం పెద్ద ఎత్తున ప్రజలకు అందుబాటులోకి తెచ్చాయి.క్రాస్ ఓవర్స్ భారతదేశపు రహదారుల యొక్క విలక్షణమైన డిమాండ్స్ కోసం పరిపూర్ణంగా సరిపోతాయి. వాటి సౌకర్యం, నిర్వహణ, స్టైలిష్ డిజైన్, సామర్థ్యం మరియు సరసమైన ధరలు వాటిని రోజూ ప్రయాణించే వారికి ఉత్తమమైన ఎంపికను చేసాయి. మీరు రద్దీగా ఉండే పట్టణ వీధుల్లో ప్రయాణిస్తున్నా లేదా వారాంతపు విహారానికి ప్రణాళిక చేసినా, క్రాస్ ఓవర్స్ ప్రతి ప్రయాణానికి మీకు అవసరమైన నమ్మకం మరియు విలక్షణతను అందచేస్తా.

### హెల్త్ సిటీ ప్రాజెక్ట్ రూపొందించిన


## డా. రవిశంకర్ పొలిశెట్టి



తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో మరిన్ని స్మార్ట్ సిటీలను అభివృద్ధి చేయాలనే దాని ప్రణాళికలను వేగవంతం చేస్తున్నందున, పాలీ సైంటిఫిక్ ఆయుర్వేద మార్గదర్శకులు డా. రవిశంకర్ పొలిశెట్టి, ఆరోగ్య సంరక్షణ మరియు వైద్య రంగాలలో అధునాతన ఆవిష్కరణలను సులభతరం చేసే ఒక ప్రధాన హెల్త్ సిటీ ప్రాజెక్ట్ను హైదరాబాద్కు అందజేస్తున్నారు. ఈ చొరవ ఆరోగ్య సంరక్షణ మరియు వైద్య శాస్త్రంలో అధునాతన ఆవిష్కరణలను సులభతరం చేయడం, నగరం ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే కొత్త ఆలోచనలు మరియు వ్యాపారాలను నడిపించడం లక్ష్యంగా పెట్టుకుంది.ప్రముఖ కార్డియాక్ సర్జన్ అయిన డాక్టర్ పోలిశెట్టి, ఆయుర్వేద పరిశోధకుడిగా మారారు, ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యవంతమైన నగరాలను నిర్మించడానికి అంకితమైన అంతర్జాతీయ సంస్థ అయిన అసోసియేషన్ ఆఫ్ నేషనల్ గ్రీన్ అండ్ క్లైమేట్ కౌన్సిల్స్ కి ప్రతినిధిగా నియమించబడ్డారు. ఈ గౌరవం కేవలం వ్యాధుల చికిత్సకు మించి సంపూర్ణ ఆరోగ్య వ్యూహాలను నొక్కిచెప్పే స్థిరమైన పట్టణ పర్యావరణ వ్యవస్థలను రూపొందించడంలో ఆయన చేసిన కృషిని గుర్తిస్తుంది.

స్మార్ట్ హెల్త్ సిటీకి సంబంధించిన తన ప్రణాళికలపై డా. పోలిశెట్టి "ఆధునిక వైద్యంతో ఆయుర్వేదం వంటి సాంప్రదాయిక వ్యవస్థలను సమన్వయం చేయడం ద్వారా కీలకమైన సమాచారాన్ని సేకరించి సమగ్ర పరిష్కారాలను అందించడం ద్వారా స్మార్ట్ సిటీలు డేటా ఆధారిత, సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ నుండి ప్రయోజనం పొందుతాయి. ఈ ఏకీకరణ వల్ల రోగలక్షణ చికిత్సలను దాటి, ఆరోగ్య సమస్యలు తలెత్తకముందే వాటిని నివారించడానికి వ్యూహాలను రూపొందించడంలో మాకు సహాయపడుతుంది," అని చెప్పారు.


# కొత్త ఆర్డి 280యు ప్రోగ్రామింగ్ మానిటర్ తెచ్చిన బెన్ క్యూ



డిస్ప్లే టెక్నాలజీలో గ్లోబల్ అగ్రగామి బెన్ క్యూ, ఆర్డి సిరీస్లో మరో వినూత్న ఆర్డి 280యు మానిటర్ను ఆవిష్కరించింది ఁ ఇది ప్రోగ్రామర్లు మరియు డెవలపర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన మానిటర్ల యొక్క మొట్టమొదటి శ్రేణి. ఆర్డి 280యు అనేది బెన్ క్యూ ప్రత్యేకమైన ఫైన్-కోటెడ్ ప్యానెల్తో రూపొందించబడింది, ఇది కోడింగ్ కోసం రూపొందించబడిన అధునాతన యాంటీ-గ్లేర్ మరియు యాంటీ-రిఫ్లెక్టివ్ లక్షణాలను కలిగి ఉంది, డెవలపర్లకు సరైన మరియు అనుకూలమైన కోడింగ్ వాతావరణాన్ని అందిస్తుంది.

ఆర్డి సిరీస్ నైట్ అవర్స్ ప్రొటెక్షన్తో సౌకర్యానికి ప్రాధాన్యతనిస్తుంది, ఇందులో కనిష్ట ప్రకాశం, కంటి-కేర్ ఫిల్టర్, డార్క్ రూమ్ ఆప్టిమైజేషన్ మరియు ఆటోమేటిక్ యాంబియంట్ లైట్ సర్దుబాటు కోసం బ్రైట్నెస్ ఇంటెలిజెన్స్ జీనీ2 ఉన్నాయి. డిస్ప్లే పైలట్ 2 సాఫ్ట్వేర్ కూడా ఓఎస్డి లేకుండా ఫంక్షన్ సర్దుబాట్లను ప్రారంభించడం ద్వారా వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. ఇది డెస్క్టాప్ విభజన, సాఫ్ట్వేర్ డిమ్మింగ్, అప్లికేషన్ మోడ్, డైరెక్ట్ సెర్చ్, ఫోకస్, సర్కాడియన్ మోడ్, హైడిపిఐ మరియు షార్ట్కట్ల వంటి సాధనాలను కలిగి ఉంటుంది. బెన్క్యూ ఇండియా మరియు దక్షిణాసియా మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ సింగ్ మాట్లాడుతూ, "అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డెవలపర్లకు సాధికారత కల్పించడంలో మా నిబద్ధతలో ఆర్డి280యు గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ఆర్డి సిరీస్ మరియు కంటి సంరక్షణపై దాని దృష్టి మరియు ఎర్గోనామిక్స్ ఉత్పాదకతను పెంపొందించడానికి మరియు వారి క్రాఫ్ట్ను పరిపూర్ణం చేయడానికి ఎక్కువ గంటలు వెచ్చించే డెవలపర్ల శ్రేయస్సుకు ప్రాధాన్యతనిస్తుందిబీ " అని తెలిపారు.

# ఏపి- తెలంగాణలతో కలిసి పని చేస్తాం



అసోచామ్ ఏపి & తెలంగాణ చైర్మన్ కటారు రవి కుమార్ రెడ్డి అసోచామ్ 1వ ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని హైదరాబాద్లోని నోవాటెల్లో నిర్వహించింది. అసోచామ్ ఆంధ్రప్రదేశ్ %ఁ% తెలంగాణ స్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్ మరియు ఏక్సిస్ ఎనర్జీ గ్రూప్ సిఎండి కటారు రవి కుమార్ రెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీధర్ పిన్నపురెడ్డి, కో-చైర్మన్, ఆంధ్రప్రదేశ్ %ఁ% తెలంగాణా స్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ మరియు క్రిస్టల్ టాసెంటర్స్ %ఁ% క్లౌడ్ 4 సి సిఎండి బీ మరియు శ్రీ బన్సిధర్ బండి, కో-ఛైర్మన్, అసోచామ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ మరియు స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

2024-25 సంవత్సరానికి అసోచామ్ మొదటి రాష్ట్ర కౌన్సిల్ను నిర్వహిస్తున్న రవి కుమార్ రెడ్డి, తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి మరియు అభివృద్ధికి తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలతో సహకరించడానికి ఛాంబర్ యొక్క నిబద్ధతను నొక్కి చెప్పారు. "సుస్థిరత, సాధికారత, వ్యవస్థాపకత మరియు డిజిటలైజేషన్ వంటి కీలక రంగాలను గుర్తించి పరిష్కరించేందుకు అసోచామ్ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలతో కలిసి పని చేస్తుంది" అని శ్రీ రెడ్డి చెప్పారు. "ఈ రాష్ట్రాలలో కలుపుకొని మరియు స్థిరమైన సామాజిక-ఆర్థిక వృద్ధిని నడపడమే మా లక్ష్యం."అన్నారు. "పరిశ్రమ నాయకులు మరియు వివిధ సంఘాల నుండి ఇన్పుట్లు మరియు సూచనలను క్రోడీకరించడం" ద్వారా రాష్ట్రాల వేగవంతమైన ఆర్థిక అభివృద్ధికి అసోచామ్ రంగాల వారీగా రోడ్మ్యాప్ను సిద్ధం చేసిందని శ్రీ రెడ్డి పంచుకున్నారు. పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నామని, ఈ రాష్ట్రాలను దేశంలోనే ప్రధాన పెట్టుబడి గమ్యస్థానాలుగా మార్చేందుకు పారిశ్రామిక విధానాలకు సంబంధించిన సిఫార్సులను అసోచామ్ త్వరలో సమర్పించనుందని ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్లో ఇటీవలి ఎన్నికలలో విజయం సాధించినందుకు శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడును ఆయన అభినందించారు, "కొత్త ప్రభుత్వం తన వాగ్దానాలను నిలబెట్టుకుంటుంది మరియు రాబోయే బహుళ సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజల ఆశలు మరియు ఆకాంక్షలను నెరవేరుస్తుంది" అని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఉక్రెయిన్‌కు ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు ఇస్తాం

మాస్కో : రష్యా భీకర దాడులతో అల్లాడిపోతున్న ఉక్రెయిన్కు తాము ఐదు వ్యూహాత్మక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను సరఫరా చేస్తామని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. వాషింగ్టన్లో జరుగుతున్న నాటో దేశాధినేతల సదస్సు ప్రారంభోపన్యాసంలో ఆయన ఈవిషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం ఈ సైనిక కూటమి ఎన్నడూ లేనంత శక్తిమంతంగా ఉందని ఆయన అభివర్ణించారు. అదే సమయంలో రష్యా-ఉకయిన్ యుద్ధం ఇప్పుడు పెనుమార్పు చోటుచేసుకొనే దశను ఎదుర్కొంటోందని తెలిపారు.
ఉక్రెయిన్కు పేట్రియాట్, ఇతర ఆయుధ వ్యవస్థలను సరఫరా చేసేందుకు జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, రొమానియాతో కలిసి పనిచేస్తామని బైడెన్ వివరించారు. ఈ యుద్ధం త్వరలోనే ముగుస్తుందని బైడెన్ జోస్యం చెప్పారు. ఉక్రెయిన్ కచ్చితంగా సురక్షితంగా ఉంటుందని.. రష్యాకు మాత్రం రక్షణ లేదని వ్యాఖ్యానించారు. 13 నిమిషాలపాటు బైడెన్ ఎటువంటి తడబాటు లేకుండా ప్రసంగించారు. ఈ సదస్సుకు 32 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు.
ఉక్రెయిన్లో అమాయక ప్రజల మరణాలు పెరుగుతున్న నేపథ్యంలో బైడెన్ ఈ నిర్ణయం తీసుకొన్నారు. దీనిప్రకారం ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతోపాటు.. వ్యూహాత్మకమైన యాంటీ ఎయిర్ బ్యాటరీస్ను నాటో కీవ్కు సరఫరా చేయనుంది. గత కొన్ని నెలలుగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ పశ్చిమదేశాలను ఆయుధాల కోసం పలుమార్లు అభ్యర్థించారు. ఇటీవలే రష్యా క్షిపణి ఒకటి రాజధాని కీవ్లోని పిల్లల ఆసుపత్రిని ధ్వంసం చేసిన రెండజుల్లోనే ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. యుద్ధం మొదలైన నాటినుంచి జరిగిన అతి ఘోరమైన దాడిగా దీనిని ఆ నగర మేయర్ అభివర్ణించారు. ఒక్క సోమవారం రోజే రష్యా చేసిన దాడుల్లో 43 మంది ప్రాణాలు కోల్పోయారు.



# మోడీ పర్యటన ఓ గేమ్ ఛేంజర్

● ప్రధాని మోడీ మాస్కో పర్యటనపై రష్యా స్పందన ● పుతిన్‌తో జరిగిన చర్చలు చరిత్రాత్మకం
● రష్యా సైన్యంలో ఉన్న భారతీయులను వెనక్కి ● పుతిన్-మోడీలు అనేక అంశాలపై ప్రధానంగా దృష్టి సారింపు
● తదుపరి ఆస్ట్రియాలో పర్యటించిన ప్రధాని ● పారిశ్రామిక వేత్తలతో ప్రత్యేక సమావేశం



డిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల మాస్కో పర్యటన, పుతిన్తో జరిగిన చర్చలు చరిత్రాత్మకమని రష్యా పేర్కొంది. ఈ పర్యటనను గేమ్ ఛేంజర్గా అభివర్ణించింది. ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా రష్యా సైన్యంలో ఉన్న భారతీయులను వెనక్కి రప్పించడంతోపాటు పలు కీలకాంశాలపై పుతిన్-మోదీలు ప్రధానంగా దృష్టి సారించినట్లు భారత్లోని రష్యా రాయబార కార్యాలయం వెల్లడించింది.
ప్రస్తుతం అంతర్జాతీయంగా ఘర్షణ పూరిత భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో మాస్కోలో పర్యటించి, పుతిన్తో వార్షిక శిఖరాగ్ర చర్చలు జరపడం చరిత్రాత్మకమని, ఈ పరిణామం గేమ్ ఛేంజర్ అని భారత్లోని రష్యా దౌత్యవేత్త రోమన్ బాబుష్కిన్ పేర్కొన్నారు. మోదీ పర్యటనను యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా గమనించిందన్న ఆయన.. ఇరుదేశాల మధ్య వాణిజ్య విస్తరణ, స్థానిక కరెన్సీలో చెల్లింపులపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చలు జరిపారన్నారు. తమ సైన్యంలో పనిచేస్తున్న భారతీయులను వెనక్కి పంపించే అంశంపై ఇరు దేశాలు ఒకేలా ఆలోచిస్తున్నాయని అన్నారు. దీనికి త్వరలోనే పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
తదుపరి బుధవారం ఆస్ట్రియాలో పర్యటిస్తున్నారు. ఆ దేశ ఛాన్సలర్ కార్ల్ నెహామ్మెర్.. ప్రధానికి ఘనంగా స్వాగతం పలికారు. మన దేశ ప్రధాని ఒకరు ఆస్ట్రియాకు వెళ్లడం 41 ఏళ్లలో ఇదే తొలిసారి. గతంలో 1983లో ఇందిరా గాంధీ ఆస్ట్రియా పర్యటనకు వెళ్లారు. వియన్నా విమానాశ్రయంలో ప్రధాని మోదీకి గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు. అనంతరం మోడీ హోటల్ రిట్జ్ కార్ల్టన్ చేరుకున్నారు. హోటల్కు చేరుకున్న తర్వాత ప్రధాని భారతీయ ప్రజలను కలుసుకున్నారు. హోటల్లో ప్రధాని మోడీకి స్వాగతం పలికేందుకు వందేమాతరం ట్యూన్ వినిపించారు. ఈ ట్యూన్ తో వియన్నా ప్రతిధ్వనించింది. అనంతరం ఆస్ట్రియా ఛాన్సలర్ కార్ల్ నెహ్మర్తో విందులో పాల్గొనేందుకు ప్రధాని మోడీ వచ్చారు. విందు సందర్భంగా ఇరువురు నేతల మధ్య పలు అంశాలపై చర్చ జరిగింది. ఆస్ట్రియా అధ్యక్షుడు అలెగ్జాండర్ వాన్ డెర్ బెల్లెతో కూడా ప్రధాని మోడీ భేటీ కానున్నారు.
ప్రధాని నరేంద్ర మోడీకి వియన్నాకు స్వాగతం అంటూ ఆస్ట్రియా ఛాన్సలర్ కార్ల్ నెహమ్మర్ ట్వీట్ చేశారు. మిమ్మల్ని ఆస్ట్రియాకు స్వాగతించడం మా గౌరవం. ఆస్ట్రియా, భారత్ భాగస్వాములు. మీ పర్యటనలో మా రాజకీయ, ఆర్థిక చర్చల కోసం నేను ఎదురు చూస్తున్నాను. అంటూ రాసుకొచ్చారు.

పారిశ్రామికవేత్తలతో ప్రధాని మోదీ సమావేశం


ప్రధాని మోడీ ఆస్ట్రియాలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వియన్నాలో పారిశ్రామికవేత్తలతో ప్రధాని మోడీ సమావేశం కానున్నాఅయ్యారు. ఆస్ట్రియాలో నివసిస్తున్న భారతీయులతో కూడా ఆయన సంభాషించారు. మధ్యాహ్నం 1.45 గంటలకు ఆస్ట్రేలియా ప్రతినిధులతో, 3 గంటలకు సీఈవోతో ప్రధాని మోడీ సమావేశం అయ్యారు. ఆ తర్వాత సాయంత్రం 4 గంటలకు ప్రధాని మోడీ ఆస్ట్రియా ఛాన్సలర్తో కలిసి భోజనం చేసారు. సాయంత్రం 5.30 గంటలకు రాష్ట్రపతిని కలిసారుప్రధాని మోడీ పర్యటన ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది. ఇండియా-ఆస్ట్రియా స్టార్టప్ బ్రిడ్జ్ మరింత ఊపందుకునే అవకాశం ఉంది.

రష్యా అత్యున్నత పురస్కారం అందుకున్న మోడీ

మాస్కోలో రష్యా అత్యున్నత గౌరవం ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టల్తో ప్రధాని నరేంద్ర మోడీని సత్కరించారు. ప్రధాని మోడీని అధ్యక్షుడు పుతిన్ సన్మానించారు. 2019లో ప్రధాని మోడీ రష్యా పర్యటన సందర్భంగా మాస్కో ఈ గౌరవాన్ని ప్రకటించింది. రష్యాలో, ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టల్ ఉత్తమ పనితీరు కనబరిచిన పౌరులు లేదా సైనిక సిబ్బందికి ప్రదానం చేస్తారు. ప్రధాని మోడీ రష్యా అత్యున్నత గౌరవాన్ని అందుకోవడం భారత్, రష్యాల మధ్య ఉన్న లోతైన స్నేహానికి ప్రతీక. రష్యా అత్యున్నత గౌరవాన్ని అందుకున్న మొదటి భారతీయుడు, నాల్గవ రష్యాయేతర వ్యక్తి ప్రధాని మోడీ. ప్రధాని మోడీతో పాటు అజర్బైజాన్ అధినేత హేదర్ అలియేవ్, కజకిస్థాన్ తొలి అధ్యక్షుడు సుల్తాన్, చైనా అధ్యక్షుడు జీ జిన్పింగ్లకు ఈ గౌరవం లభించింది.

## భారత్‌తో మాది వ్యూహాత్మక భాగస్వామ్యం

● భారత్-రష్యా సంబంధాలపై ఆందోళన లేదు
● భారత్‌తో బంధం కొనసాగుతుందని మరోసారి స్పష్టం చేసిన అమెరికా



వాషింగ్టన్: రష్యాతో భారత్ సన్నిహిత సంబంధాలు కొనసాగించడంపై ఆందోళనలు ఉన్నప్పటికీ.. భారత్తో తమ వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతుందని అగ్రరాజ్యం స్పష్టం చేసింది. ఆ రెండు దేశాల మధ్య సంబంధాలు ఎంతోకాలంగా ఉన్నవేనని గుర్తుచేసింది. ఉక్రెయిన్ సంక్షోభం వేళ ప్రధాని నరేంద్రమోదీ మాస్కో పర్యటనను పాశ్చాత్యదేశాలు ఆసక్తిగా గమనించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అమెరికా విదేశాంగ శాఖ, రక్షణ శాఖలు స్పందించాయి. భారత్, రష్యాల మధ్య చాలాకాలంగా ద్వైపాక్షికసంబంధాలు ఉన్నాయి. అమెరికా కోణంలో చూస్తే.. భారత్ వ్యూహాత్మక భాగస్వామే. రష్యాతో వారి సంబంధాలపై మాకు పూర్తి స్పష్టత ఉంది. ఈ వారం నాటో శిఖరాగ్ర సదస్సు జరగనున్న వేళ.. మోదీ పర్యటన చేయడంపై యావత్ ప్రపంచం దృష్టి పెట్టింది అని పెంటగాన్ ప్రెస్ సెక్రటరీ మేజర్ జనరల్ ప్యాట్ రైడర్ పేర్కొన్నారు.
ప్రపంచ దేశాలతో తాము దూరం కాలేదని ఈ పర్యటన ద్వారా పుతిన్ ప్రకటించుకున్నా అందులో ఆశ్చర్యం లేదని ప్యాట్ రైడర్ అభిప్రాయపడ్డారు. యుద్ధానికి వెళ్లాలనే నిర్ణయమే రష్యాను ప్రపంచానికి దూరం చేసిందన్న ఆయన.. దానివల్ల రష్యా ఎంతో మూల్యం చెల్లిస్తోందన్నారు. ఉక్రెయిన్ సంక్షోభానికి సంబంధించి కేవలం రష్యాతోనే కాకుండా జెలెన్స్కీతోనూ ఇటీవల మోదీ మాట్లాడారని, శాంతియుత పరిష్కారానికి భారత్ మద్దతు ఇస్తుందనే భరోసా కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు.
రష్యాతో భారత్ సంబంధాలపై ఆందోళనలు ఉన్నప్పటికీ వాటిపై తమకు స్పష్టత ఉందని అమెరికా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ పేర్కొన్నారు. ఆ రెండు దేశాల మైత్రి కొనసాగింపుపై తమ ఆందోళనలను భారత్ ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామని అన్నారు. రష్యాతో భారత్కు ప్రత్యేకమైన, వ్యూహాత్మకమైన భాగస్వామ్యం ఉన్న విషయం తెలిసిందే.

## ప్రాజెక్టులు తర్వగా పూర్తి చేయండి

అధికారి కాళ్లు పట్టుకోబోయిన బీహార్ సీఎం నితీష్ కుమార్

పాట్నా : బీహార్ సీఎం నితీష్ కుమార్ వార్తల్లో వ్యక్తిగా మారారు. మౌలిక సదుపాయాల పనుల్ని వేగవంతం చేయాలని కోరుతూ, నితీష్ చేతులు జోడించి వేడుకోవడం వైరల్గా మారింది. బీహార్లో జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం తన సీటు నుంచి లేచి, ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలని కోరుతూ చేతులు జోడించి ఐఏఎస్ అధికారి వైపు వెళ్లారు. ఆ ఐఏఎస్ అధికారి రాష్ట్ర అదనపు హోం కార్యదర్శిగా పనిచేస్తున్న ప్రత్యయ అమృత్.
రాజధాని పాట్నాలో కంగన్ ఘాట్ వరకు జేపీ గంగా మార్గ్ పొడగింపును ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి నితీష్ కుమార్ బుధవారం పాట్నాలో పర్యటించారు. త్వరతగతిన గంగా మార్గాన్ని విస్తరించేందుకు అధికారులు వేగవంతంగా పనిచేయాలని కోరారు. నితీష్ కుమార్ హఠాత్తుగా ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేస్తే నీ పాదాలను తాకుతానని వ్యాఖ్యానించారు. ఐఏఎస్ అధికారి ప్రత్యయ అమృాఎత్కి నమస్కరించి పాదాలను తాకినట్లు సైగ చేశాడు. అవాక్కయిన ప్రత్యయ అమృాఎత్ చేతులు ముడుచుకుని ఆపడానికి ప్రయత్నించాడు.
బీహార్లో వచ్చే ఏడాది అక్టోబర్-నవంబర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల ముందు భారీ ప్రాజెక్టులను పూర్తి చేయాలని నితీష్ కుమార్ లక్ష్యంగా పెట్టుకున్నారు. బీపీ గంగా మార్గ్ పనులు వేగవంతం చేయాలని ఆయన అధికారులను కోరుతున్నారు. గతేడాది ఈ ప్రాజెక్టు రెండో దశను సీఎం ప్రారంభించారు. అక్టోబర్ 11,2013న జయ ప్రకాష్ నారాయణ్ జయంతి సందర్భంగా నితీష్ కుమార్ జేపీ గంగా మార్గానికి శంకుస్థాపన చేశారు.
ఇప్పటికే వరసగా వంతెనలు కూలిపోతున్న క్రమంలో ఎన్నికల లోపు భారీ ప్రాజెక్టులను పూర్తి చేసి, ఎన్నికలకు వెళ్లాలని నితీష్ కుమార్ భావిస్తున్నారు.



మూడు వారాల్లో బీహార్లోని 13 వంతెనలు కూలిపోయాయి. వరస ఘటనలతో ప్రభుత్వం 15 మంది ఇంజనీర్లను సస్పెండ్ చేసింది. రాష్ట్రంలోని అన్ని పాత వంతెనలను సర్వే చేసి తక్షణ మరమ్మతులు చేయాలని నితీష్ కుమార్ అధికారుల్ని ఆదేశించారు.

## భారత్ చైనా సరిహద్దు వద్ద భారీగా గోల్డ్ స్మగ్లింగ్

● 108 కిలోల బంగారం సీజ్
● లద్దాఖ్ వద్ద బంగారాన్ని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తుల అరెస్ట్
● మొబైల్ ఫోన్‌ను సీజ్ చేసిన ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్




లడఖ్ : చైనా నుంచి అక్రమంగా బంగారం తరలించేందుకు ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తుల్ని లద్దాఖ్లో అరెస్ట్ చేశారు. లేహ్ జిల్లాలోని న్యోమా సెక్టార్ వద్ద ఇద్దరూ పట్టుబడ్డారు. ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్ నిందితుల్ని అరెస్ట్ చేసింది. జులై 9వ తేదీన వీళ్లిద్దరినీ పట్టుకునేందుకు ఆపరేషన్ చేపట్టారు ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్పో లీసులు. లాంగ్ రేంజ్ ప్యాట్రోలింగ్ చేశారు. లద్దాఖ్లో సరిహద్దు ప్రాంతాలపై నిఘా పెట్టేందుకు ఈ ప్యాట్రోలింగ్ని చేపడుతున్నారు. అలా గస్తీ కాస్తుండగా బార్డర్కి సరిగ్గా కిలోమీటర్ దూరంలో నిందితులను పట్టుకున్నారు. ఔషధ మొక్కల్ని తీసుకెళ్లడానికి వచ్చామని, తమకేమీ తెలియదని బుకాయించారు నిందితులు. వాళ్లుండే ప్రాంతంలో సోదాలు నిర్వహించిన పోలీసులు కాసేపటికే పెద్ద ఎత్తున బంగారాన్ని గుర్తించారు. 108 కిలోల గోల్డ్ని స్వాధీనం చేసుకున్నారు. గోల్డ్తో పాటు మరి కొన్ని వస్తువులనూ గుర్తించి సీజ్ చేశారు. రెండు మొబైల్స్, బైనాక్యులర్, కత్తులు, టార్చ్, సుత్తి సహా మరి కొన్నింటిని స్వాధీనం చేసుకున్నారు. వెంటనే ఆ ఇద్దరినీ కొయుల్లోని హెడ్క్వార్టర్స్కి తరలించారు. కేంద్రహోం మంత్రిత్వ శాఖ ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్కి పూర్తి అధికారాలు ఇచ్చింది. సరిహద్దు ప్రాంతంలో ఏ చిన్న అలికిడి అయినా వెంటనే అప్రమత్తమవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. సీజ్ చేసిన వస్తువుల్ని కస్టమ్స్ అధికారులకు అప్పగించారు. పూర్తి స్థాయిలో విచారణ చేపట్టిన తరవాత వాళ్లపై చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

## భూ సేకరణలో మానవీయ కోణంతో వ్యవహరించాలి

● రైతులతో కలెక్టర్లు నేరుగా మాట్లాడాలి ● ఆర్ఆర్ఆర్ అంతటికీ ఒకే నెంబర్ ● ప్రత్యామ్నాయ భూ కేటాయింపులతో అటవీ భూముల స్వాధీనం ● ఎన్ హెచ్ఏఐ పరిధి సమస్యలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి జాతీయ రహదారులకు భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. నిబంధనల ప్రకారం ఎంత ఎక్కువ పరిహారం వస్తుందో అంత రైతులకు దక్కేలా చూడాలన్నారు. తెలంగాణలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్ హెచ్ఏఐ) పరిధిలో రహదారుల నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలపై డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం నుంచి సహకారం ఉన్నా భూ సేకరణ ఎందుకు ఆలస్యమవుతోందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూములకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలు తక్కువ ఉండడం, మార్కెట్ ధరలు ఎక్కువగా ఉండడంతో భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడం లేదని కలెక్టర్లు తెలిపారు. స్పందించిన ముఖ్యమంత్రి తరతరాలుగా వస్తున్న భూములను రైతులు శాశ్వతంగా కోల్పోతున్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు. కలెక్టర్లు రైతులతో పిలిచి మాట్లాడి వారిని ఒప్పించాలని సూచించారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం, ఉత్తర భాగం వేర్వురుగా చూడొద్దని, ఆ రెండింటికి కలిపి ఒకే నెంబర్ కేటాయించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరగా, ఆయన సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఆ ప్రక్రియకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, ఎన్ హెచ్ఏఐ మధ్య త్రైపాక్షిక ఒప్పందం (ట్రైపార్టియేట్ అగ్రిమెంట్) కుదుర్చుకోవాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. వెంటనే దానిని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణలో ఉన్న ఆటంకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అలైన్ మెంట్ విషయంలో పొరపడి కొందరు రైతులు కోర్టును ఆశ్రయించారని, దాంతో హైకోర్టు స్టే ఇచ్చిందని యాదాద్రి భువనగిరి కలెక్టర్ హన్మంత్ కె.జెండగే తెలిపారు. స్టే తొలగింపునకు వచ్చే శుక్రవారం నాటికి కౌంటర్ దాఖలు చేయాలని కలెక్టర్ కు ముఖ్యమంత్రి సూచించారు. నాగ్ పూర్-విజయవాడ కారిడార్ లో ఖమ్మం జిల్లాలో భూ సేకరణ పరిస్థితి ఏమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఖమ్మం సమీపంలోని విలువైన భూముల గుండా రహదారి పోతుందని, పరిహారం విషయంలో రైతులను ఒప్పిస్తున్నామని ఖమ్మం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తల్లాడ-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ రహదారి పనులు సాగుతున్నందున, ప్రస్తుతం ఖమ్మం నుంచి అశ్వారావుపేట వరకు ఉన్న జాతీయ రహదారిని రాష్ట్ర రహదారిగా మార్చుకోవాలని ఎన్ హెచ్ఏఐ అధికారులు సూచిస్తున్నారని, దానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని, జాతీయ రహదారిగానే దానిని కొనసాగించాలని మంత్రి తుమ్మల అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ నాగ్ పూర్-విజయవాడ కారిడార్ లో భాగంగా నిర్మిస్తున్న రహదారిలో పెద్ద గ్రామాలున్న చోట సర్వీసు రోడ్లు నిర్మించాలని, రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలుగా అవసరమైన చోట్ల అండర్ పాస్ లు నిర్మించాలని ఎన్ హెచ్ఏఐ అధికారులను కోరారు. ఈ అంశాన్ని పరిశీలిస్తామని ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి బదులిచ్చారు. జాతీయ రహదారుల వెంట వ్యవసాయ వాహనాలు, రైతులు వినియోగించుకునేలా గ్రావెల్ రోడ్లు నిర్మించాలనే ప్రతిపాదన సమీక్షలో వచ్చింది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి తెలిపారు. గ్రావెల్ రహదారి నిర్మించడం వలన రైతులకు ఉపయోగపడడంతో పాటు భవిష్యత్తులో రహదారి విస్తరణకు ఇబ్బందులు ఉండవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

★ సమన్వయంతో ముందుకు సాగండి

ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల, విజయవాడ-నాగ్ పూర్ కారిడార్ రహదారులకు సంబంధించి అటవీ శాఖ భూముల బదలాయింపు సమస్య సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వచ్చింది. స్పందించిన ముఖ్యమంత్రి అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములు కేటాయించాలని నిజామాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లకు సూచించారు. ఈ విషయంలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను అటవీ శాఖకు బదలాయించి అటవీ శాఖ భూములను తీసుకొని రహదారుల నిర్మాణానికి ఉన్న ఆటంకాలను తొలగించాలని ముఖ్యమంత్రి సూచించారు. వివిధ శాఖల పరిధిలోని యుటిలిటీస్ తొలగింపునకు సంబంధించి చెల్లింపులు వేగవంతం చేయాలని, ఏవైనా సమస్యలుంటే ఎన్ హెచ్ఏఐతో సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు.

★ హైదరాబాద్ -మన్నెగూడ రహదారి పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అందుకు ఎన్హెచ్ ఏఐ అధికారులు అంగీకరించారు.

★ రెండు నెలల్లో హైదరాబాద్-విజయవాడ విస్తరణ పనులు

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి ఆరు వరుసల విస్తరణ పనులకు భూ సేకరణ పూర్తయినందున వెంటనే పనులు చేపట్టాలని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు మెంబర్ అనిల్ చౌదరిని కోరారు. రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని ఆయన బదులిచ్చారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ఓఎస్డీలు శేషాద్రి, మాణిక్ రాజ్, చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం, మౌలిక వసతుల సలహాదారు శ్రీనివాసరాజు, ఎన్ హెచ్ఏఐ ప్రాంతీయ అధికారి రజాక్, పీసీసీఎఫ్ డోబ్రియల్, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, జాయింట్ సెక్రటరీ హరీష్, మెదక్, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, నిజామాబాద్ కలెక్టర్లు పాల్గొన్నారు.

## ఈడీ కొత్త ఛార్జిషీటు.. 37వ నిందితుడిగా కేజ్రీవాల్



న్యూఢిల్లీ: ఎక్సైజ్ పాలసీ కి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ కొత్త ఛార్జిషీటు దాఖలు చేసింది. ఈ కేసులో 38 మందిని నిందితులుగా పేర్కొనగా, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పేరును 37వ నిందితుడుగా చేర్చింది. ఛార్జిషీటు ప్రకారం, ఈ కేసులో కేజ్రీవాల్ను కీలక నిందితుడిగా ఈడీ పేర్కొంది. గోవా ఎన్నికల్లో ముడుపుల సొమ్ము వినియోగించిన విషయం ఆయనకు తెలుసునని వివరించింది. అరవింద్ కేజ్రీవాల్కు, మరో నిందితుడు వినోద్ చౌహాన్కు మధ్య జరిగిన వాట్సాప్ ఛాట్ వివరాలను ఛార్జిషీటులో ఈడీ ప్రస్తావించింది. గోవా ఎన్నికల సందర్భంగా కె.కవిత వ్యక్తిగత సహాయకుడు రూ.25.5 కోట్ల సొమ్మును వినోద్ ద్వారా ఆమ్ ఆద్మీ పార్టీకి పంపాడని, అరవింద్ కేజ్రీవాల్తో వినోద్కు మంచి సంబంధాలున్నాయనే విషయం వారి మధ్య జరిగిన ఛాటింగ్తో స్పష్టమవుతోందని ఈడీ పేర్కొంది.

కేజ్రీవాల్ బెయిలుపై ఈడీ సవాల్..15న విచారణ

కాగా, మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్కు మంజూరు చేసిన బెయిలును సవాలు చేస్తూ ఈడీ వేసిన పిటిషన్పై జూలై 15న విచారణకు ఢిల్లీ హైకోర్టు బుధవారంనాడు చేపట్టనుంది. కేజ్రీవాల్కు జూన్ 20న ట్రయల్ కోర్టు బెయిలు మంజూరు చేయగా, దానిపై హైకోర్టు స్టే ఇచ్చింది.

## బీహార్‌లో కూలిన మరో బ్రిడ్జి

3 వారాల్లో 13కి చేరిన సంఖ్య



పాట్నా ... బీహార్లో బుధవారం మరో వంతెన కూలిపోయింది. రాష్ట్రంలో వరుస ఘటనలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి.. ఇంజనీర్లను సస్పెండ్ చేసింది. కానీ ఈ పరంపర మాత్రం ఆగడం లేదు. తాజా సంఘటనతో మూడు వారాల్లో 13వ వంతెన కూలిపోయింది. సహర్సా జిల్లాలోని మహిషి గ్రామంలో తెల్లవారుజామున ఈ బ్రిడ్జి కూలిపోయింది. మూడు వారాల్లో రాష్ట్రంలో జరిగిన 13వ సంఘటనగా అధికారి తెలిపారు. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనాస్థలికి చేరుకుని పరిస్థితుల్ని సమీక్షించారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని సహర్సా అదనపు కలెక్టర్ జ్యోతి కుమార్ తెలిపారు. ప్రమాదానికి సంబంధించి మరింత సమాచారం రావల్సి ఉందని పేర్కొన్నారు. వరుసగా వంతెనలు కూలడంతో బీహార్ ప్రభుత్వం 15 మంది ఇంజనీర్లను సస్పెండ్ చేసింది. మరోవైపు రాష్ట్రంలోని పాత వంతెనలపై సర్వే నిర్వహించి తక్షణ మరమ్మతులు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ గత వారం ఆదేశించారు.

## త్వరలో రైతులకు శుభవార్త

● ఆగస్టు 15లోపే రుణ మాఫీ ● మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఎంపీలకు వర్తించదు ● ప్రభుత్వ ఉద్యోగులకు మినహాయింపు ఇచ్చే యోచనలో సర్కార్ ● మరి కొద్ది రోజుల్లో విధి విధానాల వెల్లడి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణ మాఫీ పై త్వరలోనే విధి విధాలను వెల్లడించనున్నట్లు తెలిసింది. గత ఏడాది తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రైతు రుణమాఫీ అనే అంశం అత్యంత హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. గతంలో కేసీఆర్ రైతుబంధుకు కౌంటర్ గా ఈ హామీ తీసుకొచ్చారనే కామెంట్లూ నాడు వినిపించాయి. అయితే ఈ హామీ అమలు విషయంలో రేవంత్ సర్కార్ చాలా జాగ్రత్తలు తీసుకుని, ఉన్నంతలో వ్యూహాత్మకంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది. గతంలో బీఆరెస్ అధికారంలో ఉన్నప్పుడు రైతుబంధు పథకం ఉండేది. ఎవరికి ఎన్ని ఎకరాలున్నా.. ఆ భూములు ఉన్న వ్యక్తి అమెరికాలో ఉన్నా, ఐటీ కట్టే స్థాయిలో ఉన్నా, అతడు ఎమ్మెల్యే అయినా, ఎంపీ అయినా, ఎమ్మెల్సీ అయినా, మంత్రి అయినా కూడా వారి భూములకు రైతు బంధు అందేది అనే విమర్శ విపరీతంగా వినిపించేది. దీనివల్ల ప్రభుత్వ సొమ్ము వృథా అవుతుందనే విమర్శలు బలంగా వినిపించేవి. ఈ సమయంలో రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న రైతు రుణమాఫీ హామీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా రైతులకు శుభవార్త అందించారు.. రైతు రుణమాఫీపై కీలక ప్రకటన చేశారు. ఇందులో భాగంగా.. ఆగస్టు 15వ తేదీ లోపు రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. రైతు రుణమాఫీ పూర్తి చేసే వరకూ ఇదే మాట మీద ఉంటానని వెల్లడించారు. ఇదే సమయంలో ఈ రైతు రుణమాఫీకి సంబంధించిన విధివిధానాలను మరో రెండు రోజుల్లో ప్రకటిస్తామని పేర్కొన్న రేవంత్... దీనికి సంబంధించిన మార్గదర్శకాలను అధికారులు సిద్ధం చేస్తున్నారని అన్నారు. ఇలా అధికారులు మార్గదర్శకాలు ప్రకటించిన వాటికి అనుగుణంగా అర్హుల జాబితాను సిద్ధం చేస్తామని.. రోజుల వ్యవధిలోనే ఈ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ జరిగిపోతుందని తెలిపారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... రైతు రుణమాఫీ విషయంలో మంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు బిగ్ షాకిచ్చారు. వీరెవరికీ రుణమాఫీ వర్తింపచేయొద్దని నిర్ణయించారు! దీంతో... ఈ నిర్ణయంపై ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. ఈ నిర్ణయం సహేతుకమైనదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయని అంటున్నారు. అయితే... ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం మినహాయింపు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఇక ఈ రైతు రుణమాఫీ కోసం 32 వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇందులో 10వేల కోట్లు ఇప్పటికే సిద్ధంగా ఉండగా.. టీజీఐఐసీ భూములను బ్యాంకులకు తాకట్టు పెట్టడం ద్వారా మరో రూ.10 వేల కోట్లు, రుణాల రూపంలో మరో రూ.10వేల కోట్లను సమకూరుస్తున్నట్లు భావిస్తున్నారని అంటున్నారు.

### ఫోన్ ట్యాపింగ్‌పై మీడియా సంయమనం పాటించాలి : హైకోర్టు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ హై కోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఈ కేసుపై ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ విషయంలో మీడియా సంయమనం పాటించాలని సూచించింది. వ్యక్తిగత జీవితాల్లోకి వెళ్లి అనవసర రాద్ధాంతం చేయొద్దని స్పష్టం చేసింది. జడ్జీలు, వారి కుటుంబ సభ్యుల పేర్లు ఫోన్ నెంబర్లు, ఫొటోలు బహిర్గతం చేయొద్దని హైకోర్టు ఆదేశించింది. కొన్ని పత్రికల్లో జడ్జి పేరు, మొబైల్ నెంబర్ ప్రచురించినట్లు కోర్టు ఈ సందర్భంగా ప్రస్తావించింది. ఈ విషయంలో మీడియా సంయమనం, బాధ్యతతో వ్యవహరిస్తుందని నమ్ముతున్నామని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. ఫోన్టాపింగ్ కేసుకు సంబంధించిన వార్త రాసేటప్పుడు మీడియా జాగ్రత్తగా ఉండాలని చెప్పింది. ఫోన్ టాపింగ్ కేసులో ఇప్పటికే ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేశారని గుర్తుచేసింది. అందుకే ప్రస్తుతానికి ఎలాంటి ఆదేశాలు ఇవ్వాలనుకోవడం లేదని ధర్మాసనం పేర్కొంది.

## యూట్యూబర్ ప్రణీత్ హనుమంతు అరెస్ట్..



హైదరాబాద్.. సోషల్ మీడియాలో తండ్రీ కుమార్తె బంధాన్ని అపహాస్యం చేస్తూ కామెంట్స్ చేసి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న తెలుగు యూట్యూబర్ ప్రణీత్ హనుమంతును హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. బెంగళూరులో ప్రణీత్ హనుమంతును అదుపులోకి తీసుకున్న పోలీసులు.. బెంగళూరు కోర్టులో అతడిని హాజరు పరిచి ట్రాన్సిట్ వారెంట్ మీద హైదరాబాద్ తీసుకురానున్నారు. వివరాలు.. ప్రణీత్ హనుమంతు, మరో ముగ్గురు యూట్యూబర్స్.. తండ్రీ కుమార్తె ఉన్న ఓ వీడియోపై అసహ్యకరమైన వ్యాఖ్యలు చేయగా సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నాడు. నెటిజన్లతో పాటు పలువురు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు.. ఇలా అన్ని వర్గాల ప్రజలు ప్రణీత్ హనుమంతుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన గాదరి కిషోర్

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: బీఆర్ఎస్ నాయకులు నిరుద్యోగుల కోసం ఆమరణ దీక్ష చేసి చనిపోతే పీడ పోతదని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్లో గాదరి కిశోర్ మీడియాతో మాట్లాడారు. నిరుద్యోగుల కోసం కేటీఆర్, హరీశ్రావును దీక్ష చేయమని రేవంత్ అంటున్నరు. వాళ్లు ఆమరణ దీక్ష చేస్తూ సచ్చిపోతే పీడ పోతది అంటున్నారు. ఇవేనా సీఎం స్థాయిలో ఉండి మాట్లాడే మాటలు. మేం తెలంగాణ ఉద్యమంలో అనేక ఉద్యమాలు, దీక్షలు చేశాం. వందల కేసులు మాపై పెట్టారు.. జైళ్లకు పోయాం. అప్పుడు ఎక్కడున్నావ్ రేవంత్..? చంద్రబాబు సంక నాకుతున్నవ్. తుపాకీ పట్టుకుని తెలంగాణ వద్దు సమైక్యాంధ్ర కావాలని తిరిగావు. ఉద్యమ నేపథ్యం లేదు. ఉద్యమం గురించి తెల్వదు. కానీ ఉద్యమ నాయకులను, నిరుద్యోగులను అవమానిస్తావు అంటూ నిప్పులు చెరిగారు గాదరి కిశోర్. రాహుల్ గాంధీ పార్లమెంట్లో మాట్లాడుతూ.. నీట్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మరి ఆయన నీట్ రద్దు గురించి మాట్లాడినందుకు రాహుల్ను కూడా ఆమరణ దీక్ష చేయమని చెబుతున్నావా..? ఆయనను కూడా చచ్చిపోవాలని అంటున్నావా..? ఓ చీడ పురుగును నెత్తిన ఎత్తుకున్నాం అని రేవంత్ రెడ్డే దీక్ష చేసి చచ్చిపోతే బాగుంటదని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు అంటే బాగుంటదా..? అని గాదరి కిశోర్ ప్రశ్నించారు.

నోరు తెరిస్తే ఇబ్బందికరమైన మాటలు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి హోదాలో ఏం పనులు చేయాలి. ప్రజలు, నిరుద్యోగుల డిమాండ్లు నిజాయితీగా ఉన్నాయా..? లేదా అనేది ఆలోచించాలి. రేవంత్ శాడిస్టులాగా ప్రవర్తిస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున నిరుద్యోగులు నిరసనలు వ్యక్తం చేస్తుంటే ప్రజా గొంతుకలు మూగబోయాయి. కోదండరాం ఎక్కడ పోయిండు. ఎక్కడ పోయింది మీ గొంతు. ప్రస్తుతం ఓయూలో 300 మంది పోలీసులు ఉన్నారు. బీఆర్ఎస్వీ నాయకులను అరెస్టు చేశారు. ప్రజా సంఘాలలో పని చేసే వారు కూడా మద్దతు ఇవ్వడం లేదు. నిరుద్యోగులది సహేతుకమైన సమస్య. మెగా డీఎస్సీ వేస్తా అని చెప్పినవ్.. వేయాలని అడుగుతున్నరు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 30 వేల ఉద్యోగాలు ఇచ్చామనడానికి సిగ్గు ఉండాలి.



# ఇక మిగిలింది మిలిటెంట్ పోరాటాలే



- పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలి
- సహించాం..భరించాం..ఇంకెంత కాలం
- రాజ్యాధికారంలో మా వాటా మాక్కావాలి
- చట్ట సభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్
- బీసీల డిమాండ్లకు కాంగ్రెస్ మద్దతు : వీహెచ్

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః ప్రజాస్వామ్య దేశంలో బీసీలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వారా అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. దేశంలో అత్యధిక జనాభా గల బీసీలను ఓటు బ్యాంకుగానే పరిగణిస్తున్నారని, ఇంకెంత కాలం భరించాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలకతీతంగా బీసీలు మరాఠాలు, గుజ్జర్లు, జాట్ల తరహాలో మిలిటెంట్ పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బుధవారం బిసి మేధో మదన సదస్సు జరిగింది. దీనికి పలు యూనివర్సిటీల నుండి పలువురు ప్రొఫెసర్లు, 28 బీసీ సంఘాలు, 36 కుల సంఘాలు, 48 ఉద్యోగ సంఘాల నాయకులు హాజరైనారు. మరియు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి బీసీ నాయకులు హాజరైనారు. ఈ సమావేశం ఈ క్రింద డిమాండ్లను ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశానికి రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ అధ్యక్షత వహించగా పీసీసీ మాజీ అధ్యక్షుడు వి.హన్మంతారావు, జాతీయ బీసీ సంఘం నేతలు, గుజ్జ కృష్ణ, గుజ్జ సత్యం, ఎర్ర సత్యనారాయణ, నీలం వెంకటేశ్, అనంతయ్య, వేముల రామకృష్ణ తదితర బీసీ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ దేశం దిశా, గతిని మార్చేది ఓటు తోనే అని చెప్పారు. సంకల్ప బలంతో పోరాటం చేస్తే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో యువత రాజకీయాలవైపు దృష్టి సారించాలన్నారు. ప్రతి ఒక్కరిలో నాయకత్వ లక్షణాలు ఉంటాయని, అందుకోసం యువత కృషి చేయాలని చెప్పారు. బీసీల హక్కుల సాధనకై దేశవ్యాప్తంగా ఉద్యమాలను చేపడతామని తెలిపారు. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే.. ప్రజలకు మేలు జరుగుతుందని, ఆ దిశగా ఏ పార్టీ నాయకులు చర్యలు చేపడతలేరని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తన పోరాటాల ఫలితమే ఫీజు రీయంబర్స్మెంట్, గురుకులాలు, హాస్టళ్లు తెలుగు రాష్ట్రాల్లో ఏర్పడ్డాయని తెలిపారు. బీసీల డిమాండ్ల కోసం రాజ్యసభలో కేంద్రప్రభుత్వాన్ని నిలదీశానని, మరోసారి బీసీ బిల్లు కై గళమెత్తుతానని కృష్ణయ్య స్పష్టం చేశారు. అనంతరం వీహెచ్ మాట్లాడుతూ బీసీల డిమాండ్లకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందని తెలిపారు. జనగణనలో కుల గణనకు ఇప్పటికే రాహుల్ గాంధీ ఓకే చెప్పారని, పార్లమెంటులో బీసీ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందని తెలిపారు.

ఈ సమావేశంలో ఈ క్రింది తీర్మానాలు ఆమోదించారు :

పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో బి.సి లకు 50 శాతం రిజవేషన్లు కల్పించాలి.

కేంద్ర ప్రభుత్వ త్వరలో చేపట్టబోయే జనాభ గణనలో బి.సి కుల గణన చేపట్టాలి.

పంచాయతీరాజ్ సంస్థలో బి.సి రిజర్వేషన్లను 34 శాతం నుండి 52 శాతం కు పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలి.

బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి.ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలి.

అసెంబ్లీ-పార్లమెంట్ సీట్లను 100 శాతం పెంచాలి. ఇలా పెంచిన సీట్లను ఇంతవరకు అసెంబ్లీ-పార్లమెంట్ గడప తొక్కని బి.సి కులాల వారికి నామినేటెడ్ పద్ధతి మీద ఆంగ్లో-ఇండియన్లకు ఇచ్చిన మాదిరిగా నామినేట్ చేయాలి.

కేంద్రంలో బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బి.సి ల అభివృద్ధికి విద్యా అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలి. ప్రత్యకంగా కేంద్ర స్థాయి లో స్కాలర్ షిప్ లు, ఫీజుల రియంబర్స్ మెంట్,ఉపాధి రంగంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి.

ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బి.సి లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి యాక్టును తీసుకరావాలి.

బి.సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్ ను తొలగించాలి.

రాష్ట్రంలో కేంద్రంలో విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బి.సి ల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాతం కు పెంచాలి.

ప్రపంచీకరణ సరళీకృత ఆర్థిక విధానాలు రావడంతో ప్రైవేటు రంగంలో పెద్దయెత్తున పరిశ్రమలు వచ్చాయి. అందుకే ఎస్సీ/ఎస్టీ/బి.సి లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలి.

సుప్రీమ్ కోర్టు- హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ఎస్టీ/బి.సి లకు రిజర్వేషన్లు పెట్టాలి.

కేంద్ర స్థాయిలో రెండు లక్షా కోట్ల బడ్జెట్ తో బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి.కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలి.

# జర్నలిస్టును అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నాం

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: ఉస్మానియా యూనివర్సిటీ సాక్షిగా జర్నలిస్టుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు ప్రకటించారు. డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగులు డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ నిరసనలు తెలియజేస్తుంటే, విధి నిర్వహణలో భాగంగా ఆ వార్తలు కవర్ చేయడమే వారు చేసిన తప్పా? అని నిలదీశారు. జర్నలిస్టులను అరెస్టు చేయడం, బలవంతంగా పోలీస్ స్టేషన్కు తరలించడం మీడియా హక్కును, స్వేచ్ఛను కాలరాయడమే అని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల పట్ల అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని మార్చుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. అదుపులోకి తీసుకున్న జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్రావు పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ మెయిన్ లైబ్రరీ వద్ద డీఎస్సీ అభ్యర్థుల ఆందోళనలను కవరేజ్ చేసేందుకు వెళ్లిన జీ న్యూస్ రిపోర్టర్ పట్ల పోలీసులు అమర్యాదగా ప్రవర్తించిన సంగతి తెలిసిందే. జీ న్యూస్ రిపోర్టర్ చొక్కా పట్టుకుని పోలీసులు లాక్కెళ్లారు. నేను జర్నలిస్టును.. మీ పని మీరు చేసుకోండి.. మా పని మేం చేసుకుంటాం అంటుంటే కూడా పోలీసులు వినిపించుకోకుండా, బలవంతంగా పోలీసు వాహనంలో ఎక్కించారు

**కరెంట్ కోతలను అరికట్టండిః హరీశ్ రావు**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంతో పాటు జిల్లాల్లో కరెంట్ కోతలు సర్వ సాధారణంగా మారాయని ప్రజలు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. కరెంట్ కోతలను నివారించాలని విద్యుత్ అధికారులకు రోజు కొన్ని వేల వినతులు వస్తున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎప్పుడంటే ఎప్పుడు కరెంట్ కోతలు కొనసాగుతూనే ఉన్నాయి. హైదరాబాద్ నగరంలో గంటల కొద్ది కరెంట్ కోతలు ఉంటున్నాయని వచ్చిన వార్తా కథనాలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో కరెంట్ కోతలు ఉండటం విద్యుత్ నిర్వహణ లోపానికి నిదర్శనం అని పేర్కొన్నారు. విద్యుత్ సౌధ పక్కనే ఉన్న ఆనంద్ నగర్, మాసాబ్ ట్యాంక్లో రాత్ర నుంచి ఉదయం వరకు కరెంటుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడితే పట్టించుకునే వారే కరువయ్యారు అని తెలిపారు. ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి కరెంటు కోతలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు హరీశ్రావు పేర్కొన్నారు.



పాలమూరు జిల్లాలో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో సీఎం రేవంతడ్డి మాట్లాడుతుండగా 10 నిమిషాల తర్వాత 6:42 గంటల సమయంలో కరెంట్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ఫ్యాన్లు, లైట్లు ఆఫ్ అయ్యాయి. ఫంక్షన్హాల్లో ఉన్న జనరేటర్ సహాయంతో కార్యక్రమం కొనసాగింది. సీఎం వెళ్లిపోయాక విద్యుత్తు సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఎక్కడా నిమిషం కూడా కరెంట్ పోవడం లేదని సీఎం చెప్పారు.. కానీ ఆయన ప్రసంగంలోనే కరెంట్ పోవడం గమన్హరం

## సునీల్ కనుగోలు కాదు.. సునీల్ కొనుగోలు

**వీ హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు**

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీ హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలుపై ఎవరూ ఊహించని విధంగా వీహెచ్ వ్యాఖ్యానించారు. ఆయన సునీల్ కనుగోలు కాదు.. సునీల్ కొనుగోలు అంటూ తీవ్ర విమర్శలు చేశారు వీహెచ్. గాంధీ భవన్లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. లోక్సభ ఎన్నికల్లో కొన్ని చోట్ల ఓటమి జరిగింది.. కొన్ని చోట్ల గెలిచారు. ఓటమి గల కారణాలపై ఏఐసీసీ ప్రతినిధులు ఎంక్వైరీ చేస్తున్నారు. లోక్సభ ఎన్నికల్లో పార్టీ ఓటమికి గల కారణాలను, ఎవరి ఆలోచన వారు తప్పనిసరిగా చెబుతారు. అన్నింటి కంటే ముందు కొనుగోలును అడగాలి. సీఎంను కాదు. సునీల్ కొనుగోలు ఎలాంటి రిపోర్ట్ ఏం ఇచ్చాడో తెలియదు. సునీల్ కొనుగోలులోనే అంతా ఉంది. ఆయన ఏం రిపోర్టు ఇచ్చిండు అనేది తేలాలి. దీపా మున్షి కూడా ఇక్కడే ఉన్నారు. ఎవరి ఓపీనియన్ వారు చెబుతారు. నేను కూడా ఒక క్యాండిడేట్ను. నాకు కూడా తీవ్ర అన్యాయం జరిగింది. నేను చెప్పుకోలేకపోతున్నాను అని వీహెచ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యసభకు పంపించే అవకాశం ఇస్తే బాగుంటుంది. ఎనిమిదేండ్లలో నాకు ఒక్క పదవి కూడా లేదు.

## ఓయూలో నిరసనకారులపై, జర్నలిస్టులపై దాడుల అమానుషం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వ సహాయం లో నిరసనకారులు జర్నలిస్టులపై దాడులు చేయడం అమానుషమని రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి రాణి రుదమ్ర ఆరోపించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉస్మానియా యూనివర్సిటీ దగ్గర డీఎస్సీ వాయిదా కోసం పోరాటం చేస్తున్న విద్యార్థులతో పాటు జర్నలిస్ట్ లపై కూడా పోలీసులు చేయి చేసుకోవడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వలస కాంగ్రెస్ పాలనలో తెలంగాణ యూనివర్సిటీ లు ఏ విధంగా పోలీసుల లాఠీ దెబ్బలతో రక్త మొడినయో మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో అదే పోలీసుల ధమన ఖాండ కనిపిస్తుందన్నారు. ఉద్యోగాల కోసం స్వరాష్ట్రం కావాలని విద్యార్థుల భలి దానాలతో తెచ్చుకున్న తెలంగాణ లో గత ప్రభుత్వం ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల కు అన్యాయం చేస్తున్నాయనీ, కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టో లో పెట్టిన 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వక పోగా , ప్రతిపక్షంలో ఉన్నపుడు డిమాండ్ చేసిన 25 వేల టీచర్ పోస్టుల తో మెగా డీఎస్సీ వేయకపోగా డీఎస్సీ వాయిదా కోసం పోరాడుతున్న విద్యార్థుల పై చేయి చేసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ దోరణి కి నిదర్శనం అని అన్నారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంబమైన మీడియా ప్రతినిదిని చొక్కా పట్టుకుని లాక్కెళ్లడం ప్రశ్నించే గొంతుల పై ఉక్కు పాదం మోపడమేనని, నిరుద్యోగుల ఓట్ల బిక్ష తో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తూ, 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడం, గ్రూప్ 2 గ్రూప్ పోస్టుల పెంపు, డీఎస్సీ పోస్ట్ ఫోన్ చేయాలని డిమాండ్ చేశారు.కవరేజ్ కు వచ్చిన మీడియా మిత్రుల పై పోలీస్ ల దాడి విషయంలో హోమ్ శాఖ కు కూడా తానే మంత్రి గా సెల్ఫ్ డిక్లేర్ చేసుకున్న రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# జేఎన్టీయూలో ఎస్టేట్ అధికారుల నిర్లక్ష్యంతోనే సమస్యలు

- పర్యవేక్షణ లోపంతోనే పలు సమస్యలు
- ఎస్టేట్ అధికారుల పనితీరు, పర్యవేక్షణ మారాలి
- రెన్యువల్ చేసిన టెండర్లను తక్షణమే రద్దు చేయాలి
- నాణ్యతా ప్రమాణాలు పాటించని టెండర్లు అవసరమా?
- యూనివర్సిటీ సొమ్మును సరిగా సద్వినియోగపర్చాలి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలో గత కొంత కాలంగా టెండర్లు మారడం లేదు. ప్రతి సంవత్సరం పనికి తగిన విధంగా ఎస్టిమేట్ చేసి ఆన్లైన్ టెండర్లను ఆహ్వానించి యూనివర్సిటీ నిబంధనలను ప్రకారం టెండరు దారులకు పనులు అప్పగించడం ఆనవాయితీ. నూతన బిల్డింగ్స్ , సివిల్ వర్క్స్, పెయింటింగ్, ఫర్నిచర్, సామాగ్రి సప్లై, కెమికల్స్ సప్లై, స్టేష్నరి మరియు యూనివర్సిటీకి అవసరానికి తగినట్లుగా ఒక లక్షకు పైగా ఖర్చుతో కూడిన పనులకు అర్హతలు కలిగిన వారికి యూనివర్సిటీ ఆన్లైన్లో టెండర్లను పిలిచి పనులు పూర్తి చేస్తారు. టెండరు దారులు అదే అదునుగా చేసుకుని యూనివర్సిటీ అధికారులు కొందరి కాంట్రాక్టర్లకు కొమ్ము కాస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ లోని టెండర్లు ఉన్నవారికీ ఇప్పించడం లేదా వారికే రిన్యువల్ చేయడం జరుగుతుంది. అలా జరగడానికి యూనివర్సిటీ అధికారుల సహకారం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. యూనివర్సిటీలో ప్రస్తుతం నెలకొన్న సమస్యల నేపథ్యం వెనుక కొందరి అధికారుల మెప్పు పొందేందుకు, వ్యక్తిగత స్వార్థంతో తమ తప్పులను కప్పివుచ్చుకోవడానికి తన అనుచర వర్గంతో సమస్యలు సృష్టించి వారే పరిష్కరిస్తున్నట్లు ఓ ముఖ్య అధికారి నటిస్తున్నారన్న అనుమానాలు కూడా యూనివర్సిటీలో గుప్పుమంటున్నాయి. కొన్ని టెండర్లలలో ఎవరు జోక్యం చేసుకొరని మాట్లాడుకుంటున్నారు. ఒకవేళ టెండర్లను నోటిఫికేషన్ ఇస్తే సహకారం ఉన్న టెండరుదారులు టెండర్లు వేసే సమయంలో అధికారుల సూచనలతో వారికి తెలిసిన వారిచేత ఎక్కువ వేయించి వారి టెండర్లను మాత్రం తక్కువ వేసి టెండర్లను కైవసం చేసుకుంటారంట. ఉద్యోగులకు, టెండర్లకు మధ్య ఒప్పందాలు ఉండడంతో ఇతరులు టెండర్ల పాల్గొన్న వారికి ఆశాభంగమే. వేరేవరైనా టెండర్లను దక్కించుకుంటే వాళ్ళ అనుచర వర్గాల నుండి మరియు కొందరి చేత ఫిర్యాదులు చేయించి డిఫాల్ట్ చేయించి భవిష్యత్తులో పాల్గొనకుండా కూడా పథకం ప్రకారం నడుచుకుంటూ ఉంటారని ఆరోపణలు ఉన్నాయి. అందుకు నిదర్శనంగా డిపార్ట్మెంట్స్ లలో, క్యాంపస్ ఆవరణంలో ఎక్కడి పడితే అక్కడ చెత్త, చెదారం, ప్లాస్టిక్ బాటిల్స్ ఉన్న, సెక్యూరిటీ సిబ్బంది తక్కువున్నా, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పని లోపమున్న, టెండరు దారులు నాసిరకంగా పనిచేస్తున్న కూడా అధికారులు పట్టించుకోకుండా బిల్లులను ఇస్తున్నారు. పైగా అలాంటి టెండర్లను రద్దు చేయాల్సింది పోయి వారికే మళ్ళీ టెండర్లు రిన్యువల్ చేస్తున్నారు. ఉద్యోగులను ప్రశ్నిస్తే మంది సరిపోను లేరు అంటారు. స్వీపర్లైతే ఊడ్చినా ఊడ్వకున్నా అందరిచేత సంతకాలు పెట్టించాలని హుకుం జారీ చేస్తారని స్వీపర్స్ చెప్తారు. వారిని నిలదీయలేక ఉద్యోగులు లేదా సంబంధిత వ్యక్తులు సంతకం పెట్టేస్తున్నారు. దానిని అలుసుగా తీసుకొని ఉద్యోగులను తగ్గించి టెండరు దారులు సొమ్ము చేసుకొంటున్నారు. సెక్యూరిటీ గార్డుల టెండర్లను సామర్థ్యం కంటే తక్కువ మందిని పెట్టి వారినే ఓవర్ టైమ్ పేర్లతో కాలం వెళ్లబుచ్చుకొని యూనివర్సిటీ నిధులను స్వాహా చేస్తున్నారు. విద్యార్థులు ఫిర్యాదులు చేసినప్పుడు స్లీపర్స్ , గార్డెనర్స్ చేసే పనిని ప్రైవేట్ వారిని రప్పించి బుల్డోజర్, ట్రాక్టర్లు పెట్టి యూనివర్సిటీ ధనాన్ని దుబారా చేస్తున్నారు.కొన్నిచోట్ల ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సరిగా పనిచేయకపోవడం వల్ల సమస్యలు జఠిలం అవుతున్నాయి. యూనివర్సిటీలో సివిల్ వర్క్స్ చేసిన కూడా నాసిరకం వాడటంతో వాటర్ లీకేజీ, పైపులు పగలడం, నల్లాలు విరగడం, వాటర్ ప్లాంట్స్ పాడవడం పరిపాటి అయింది. నూతన బిల్డింగ్స్ కొట్టడంలో నాణ్యమైన సామాగ్రి వాడకపోవడం వల్ల పగుళ్లు, వాటర్ లీకేజీలకు గురౌతున్నాయి కాంట్రాక్టర్లకు మాత్రం యూనివర్సిటీ బిల్లులు చెల్లించడం తప్పడం లేదు. ఎస్టేట్ ఉద్యోగులు నియమ నిబంధనలను మాత్రం రికార్డుల్లో భద్రపరుస్తున్నారు. టెండరు దారుల చేత పనిచేయించడాన్ని, నాణ్యత పరిక్షించడాన్ని మాత్రం గాలికొదిలేస్తున్నారు. ప్రశ్నిస్తే అధికారుల చెప్పినట్లు వ్యవహరిస్తున్నామని బదులిస్తున్నారు. బిల్డింగ్స్, ఎలక్ట్రిక్, ఫర్నిచర్, డ్రైనేజీ పైప్లైన్ మరియు ఇతర సివిల్ వర్క్స్ లలో వాడే సామాగ్రి



నాణ్యత లోపమా, చేసే పని విధానంలోని నాణ్యత లోపమా, డిజైన్ లోపమా అని ఎస్టేట్ అధికారులు నాణ్యతను అంచనా వేయలేక పోవడమా లేక బినామీ అధికారుల జోక్యం వల్లనో తెలియదు కానీ సమస్యలు మాత్రం పరిష్కారం కావడంలేదు. అత్యుత్సాహం ప్రదర్శిస్తారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని టెండర్లు యూనివర్సిటీకి అవసరమా? అని యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ ఒకసారి ఆలోచించాలని జేయన్టీయుహెచ్ జేఏసీ తరవున విజ్ఞప్తి చేస్తున్నాము. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా యూనివర్సిటీ మరియు ప్రభుత్వ సొమ్మును మాత్రం వృథా చేస్తున్నారు. ఇకనైనా ఎస్టేట్ అధికారులపై, టెండర్లపై మరియు బినామీ టెండర్లపై, సహకరిస్తున్న ముఖ్య అధికారైనా సరే వారిపై కన్నేసి కఠిన చర్యలు చేపట్టి యూనివర్సిటీలో పేరుకుపోయిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలి. యూనివర్సిటీలోని ప్రభుత్వ ధనాన్ని బకాసురుల నుండి రక్షించాలని జేయన్టీయుహెచ్ జేఏసీ తరవున హెచ్చరిస్తున్నాము. యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ బుర్ర వెంకటేశం మరియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు తక్షణమే స్పందించి వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని ఎస్టేట్ అధికారులను అప్రమత్తం చేసి యూనివర్సిటీలో అన్ని టెండర్లను రికాల్ చేసి నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న టెండర్లను వెంటనే రద్దు చేసి నూతన టెండర్లను ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు.

## డీఎస్సీ అభ్యర్థుల నిరసన చూపిస్తే పాపమా..?



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి : ఉస్మానియా యూనివర్సిటీ మెయిన్ లైబ్రరీ వద్ద డీఎస్సీ అభ్యర్థుల ఆందోళనలను కవరేజ్ చేసేందుకు వెళ్లిన జీ న్యూస్ రిపోర్టర్ పట్ల పోలీసులు అమర్యాదగా ప్రవర్తించిన సంగతి తెలిసిందే. జీ న్యూస్ రిపోర్టర్ చొక్కా పట్టుకుని పోలీసులు లాక్కెళ్లారు. నేను జర్నలిస్టును.. మీ పని మీరు చేసుకోండి.. మా పని మేం చేసుకుంటాం అంటుంటే కూడా పోలీసులు వినిపించుకోకుండా, బలవంతంగా పోలీసు వాహనంలో ఎక్కించారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ సర్కార్పై ఆయన నిప్పులు చెరిగారు. ఉస్మానియా యూనివర్సిటీలో జీ న్యూస్ రిపోర్టర్, కెమెరామెన్లను అక్రమంగా అరెస్టు చేయడం దారుణం అని కేటీఆర్ మండిపడ్డారు. విధి నిర్వహణలో భాగంగా జర్నలిస్టులు వార్తల కవరేజీకి వెళ్లడం నేరమా..? డీఎస్సీ అభ్యర్థుల నిరసన చూపిస్తే పాపమా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. నిన్న బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద ఓ మహిళా జర్నలిస్టుతో కూడా పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. ఇవాళ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జీ న్యూస్ రిపోర్టర్ గల్లాపట్టి అక్రమ అరెస్టు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్టులకు రక్షణ లేదా..? ప్రజాపాలన అంటే జర్నలిస్టులపై జబర్దస్తీ చేయడమా..?ఉస్మానియా యూనివర్సిటీలో ఎందుకింత నిర్బంధం..? అని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటినుంచి.. ఉస్మానియాలో ఉద్యమం నాటి దృశ్యాలు కనిపిస్తున్నాయి. మళ్లీ పోలీసుల బూట్ల చప్పుళ్లు, ముళ్లకంచెలు అడగడుగునా దర్శనమిస్తున్నాయి. జర్నలిస్టుల పట్ల పోలీసుల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజాస్వామ్యంలో పత్రికాస్వేచ్ఛను హరిస్తే సహించే ప్రసక్తే లేదు. వెంటనే జీన్యూస్ జర్నలిస్టులను బేషరతుగా విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధం

**ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం**



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః బీఆర్ఎస్ నేతలు విద్యార్థులను రెచ్చగొడుతున్నారని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం అన్నారు. బీఆర్ఎస్ నేతలు గాదరి కిశోర్, బాల్క సుమన్ పరుశ పదజాలంతో కాంగ్రెస్ ప్రభుత్వం మీద విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఒక్కనాడు కూడా జాబ్ క్యాలెండర్ను ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. తాము బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తమపై కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. గత పదేళ్లలో ఒక్కసారి కూడా డీఎస్సీ నోటిఫికేషన్ ఎందుకు వేయలేదని నిలదీశారు. బుధవారం గాంధీభవన్లో మీడియాతో ప్రీతం మాట్లాడుతూ.. ఇవుడు తాము నోటిఫికేషన్ వేస్తే బీఆర్ఎస్ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. సీఎం రేవంతడ్డి మీద పరుషంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మాజీ సీఎం కేసీఆర్ సిగ్గు లేకుండా దళితులను ముందు పెట్టి మాట్లాడిస్తున్నారని దుయ్యబట్టారు. ఆయన ఎంగిలి మెతుకుల కోసం కొందరు మాట్లాడుతున్నారని విమర్శించారు. నిరుద్యోగుల గురించి మాట్లాడటానికి బీఆర్ఎస్కి నైతిక అర్హత లేదని చెప్పారు.రేవంత్ వచ్చాక నిరుద్యోగులకు స్వేచ్ఛ వచ్చిందన్నారు. ధర్నాలు చేస్తున్న వాళ్లు కనీసం ఉద్యోగం కోసం దరఖాస్తు కూడా చేయలేదని అన్నారు. డబ్బులు ఇచ్చి పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిపిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇలాగే చేస్తే బట్టలూడదీసి ఉరికేయాల్సి వస్తదని హెచ్చరించారు. తన పదవి, రాజకీయం వదిలి నీ ముందుకు వస్తానని సవాల్ విసిరారు. బరిగే పడతాం, మీ ముందుకు వస్తాం. దొర దగ్గరే ఉండాలా? ఉద్యోగాలు రావద్దా? ఉద్యోగాలు వస్తున్నాయి అంటే మీకు కడుపులో మంట అని ప్రీతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రేవంత్ ప్రభుత్వంలో నిరుద్యోగులపై దమన కాండ



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: రేవంత్ ప్రభుత్వంలో నిరుద్యోగులపై దమన కాండ నడుస్తోందని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపించారు. యూనివర్సిటీ హాస్టళ్లల్లో కరెంటు కూడా తీసేస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ , బీసీ మంత్రులకు అధికారులకు అడుగడుగునా అవమానం జరుగుతోందని చెప్పారు. బుధవారం తెలంగాణ భవన్లో బాల్కసుమన్ మీడియాతో మాట్లాడుతూ.. యాదాద్రి గుడిలో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి అవమానం జరిగిందని, నిన్న బల్కం పేట ఎల్లమ్మ గుడిలో పొన్నం ప్రభాకర్కు అవమానం జరిగిందని అన్నారు. దళిత ఎస్ ఐ శ్రీరాములు శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ పాలనలో మాటల్లో తప్ప చేతల్లో సామాజిక న్యాయం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి అందర్నీ బెదిరించే ధోరణిలో మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నిన్న మహబూబ్ నగర్లో నిరుద్యోగులను అవమాన పరిచేలా సీఎం రేవంత్ మాట్లాడిన తీరును ఖండిస్తున్నామన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకుని నిరసనలు అణచి వేద్దామనుకుంటున్నారా అని ప్రశ్నించారు. నిరుద్యోగుల అండతో గద్దె నెక్కిన రేవంత్ ఇప్పుడు వారిని అణచి వేస్తున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ కడప వెళ్లి ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల కోసం ఊరూరు తిరుగుతానని అంటున్నారని విమర్శించారు. సమైక్య వాదుల కోసం రేవంత్ తాపత్రయ పడుతున్నారని బాల్కసుమన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**టీజీఎస్ఆర్టీసీ నోటిఫికేషన్ అంటూ ప్రచారం...**

## అదంతా ఫేక్ : సజ్జనార్

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః టీజీఎస్ఆర్టీసీ నోటిఫికేషన్ విడుదలైందని, ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలంటూ కొన్ని లింక్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని, కానీ అవన్నీ ఫేక్ అని టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'ఆర్టీసీ ఉద్యోగార్థులకు ముఖ్య గమనిక!!' అంటూ ఆయన ట్వీట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మేరకు సంస్థలో 3035 ఉద్యోగాల భర్తీకి సంబంధించి కసరత్తు ప్రారంభమైందన్నారు. కానీ నోటిఫికేషన్ విడుదలైందంటూ జరుగుతున్న ప్రచారం నిజం కాదన్నారు. ఈ ఫేక్ ప్రచారంలో ఉద్యోగార్థుల అర్హతలు, దరఖాస్తు ఫీజు, తదితర వివరాలను కూడా పేర్కొన్నారని తెలిపారు. కానీ వాటిని, అలాంటి లింక్లను ఉద్యోగార్థులు నమ్మవద్దని సూచించారు. క్లిక్ చేసి వ్యక్తిగత వివరాలను నమోదు చేయవద్దన్నారు.

## దళిత బహుజన పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా నక్కా రాజేంద్రరావు



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః దళిత బహుజన పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు గా నియమించడం జరిగింది. ఈ మేరకు పార్టీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ నియామకం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు బుధవారం .పార్టీ లో చురుకుగా పనిచేస్తానని పార్టీ కేంద్ర కమిటీ కి రాజేదర్రావు చేసిన విజ్ఞప్తి ని పరిగణలోకి తీసుకోవడం జరిగింది.ఇందిలో భాగంగా ఎస్సీ. ఎస్టీ ప్రజల సమస్యలు పరిష్కారం కోసం వివిధ స్థాయిల్లో ఉద్యమం చేసి బాధితుల పక్షాన నిలబడినందుకు పార్టీ లో సముచిత గుర్తింపు ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ లో దళిత బహుజన జాతులను పొలిటికల్ పవర్ సాధన కోసం బాబాసాహెబ్ డాక్టర్. అంబేద్కర్ గారి ఆలోచన విధానం లో ఎస్సీ. ఎస్టీ. బీసీ. మైనారిటీ సామాజిక వర్గం జీవన. ఆర్థిక. అభివృద్ధి కోసం రాజ్యాంగ హక్కుల సాధన. రక్షణ కోసం రాజేందర్రావు కృషి చేస్తారని.. బాధితుల పక్షం న రాజ్యాధికారం పోరాటం రాజేందర్ చేస్తారని పార్టీ జాతీయ అధ్యక్షులు కృష్ణ స్వరూప్ ఆశభావం వ్యక్తం చేసారు.అదేవిధంగా పార్టీ మండలం. నియోజకవర్గం. జిల్లా. నగర పార్టీ శాఖలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వచ్చే నెలలో హన్మకొండ.వరంగల్ రూరల్ జిల్లా ల పార్టీ సదస్సును పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని రాజేందర్రావు కు తెలియజేయడం జరిగింది. ఈ నియామకం ఉత్తర్వుల సమాచారం ను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దాసరి అన్నపూర్ణ కు తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేద వతి, ప్రధాన కార్యదర్శి బీరం సతీష్ కుమార్ లకు ఇవ్వడం జరిగింది.



# భారతావనిలో యువతరం ఉరకలు



## విశ్వంలో జనాభా మనమే అగ్రజులం
## నైపుణ్య భారతంగా మార్చాల్సిన అవసరం
## నేడు 'ప్రపంచ జనాభా దినం'

**నేడు ప్రపంచ జనాభా 804 (8.04 బిలియన్లు) కోట్ల మైలురాయి దాటుతూ, భారతదేశ జనాభా 143 కోట్ల మార్కు దాటుతూ పరుగులు పెడుతోంది. భారత దేశ జనాభా 144 కోట్లతో ప్రథమ స్థానంలో ఉండగా, చైనా 143 కోట్ల జనాభాలో ద్వితీయ స్థానంలో, అమెరికా 33.7 కోట్లతో తరువాత స్థానంలో నిలుస్తున్నాయి. ప్రపంచ జనాభాలో 4.45 బిలియన్ల (అనగా 57 శాతం) వరకు 10 దేశాల్లోనే ఉందని గణాంకాలు తెలుపుతున్నాయి. ప్రపంచ జనాభా ఒక బిలియన్ చేరడానికి 2 మిలియన్ల సంవత్సరాలు పట్టగా, 7 బిలియన్లు నమోదు కావడానికి 200 ఏండ్లు మాత్రమే తీసుకొందనే విషయం కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 1955-65 మధ్య జనాభావృద్ధి రేటు సాలీన 1.8 శాతం ఉండగా, 1965-70 మధ్య 2.1 శాతం, 2010-15 మధ్య కాలంలో 1.2 శాతానికి పడిపోయింది. నేడు జనాభావృద్ధి రేటు ఏడాదికి 1.1 శాతం ఉండవచ్చని అంచనా.**

భూగ్రహపు సుస్థిర ఉనికి కోసం జనాభా 8 బిలియన్లు మాత్రమే ఉండాలని, ఈ మార్కు దాటినపుడు ధరణిపై అధిక జనాభా ఉన్నట్లు, ప్రతికూల ప్రభావాలు చూపే అవకాశం ఉన్నట్లుగా భావించాలి. 2050 నాటికి ప్రపంచ జనాభా 9–10 బిలియన్లకు చేరవచ్చని ఐరాస అంచనా వేస్తూ హెచ్చరిస్తున్నది. ప్రపంచ జనాభా 8 బిలియన్లు దాటకుండా జాగ్రత్త పడాలని ప్రపంచ దేశాలను ఐరాస కోరుతున్నది. 1980ల్లో జననాల రేటు ఏడాదికి 139 మిలియన్లు, 2011లో 135 మిలియన్లు ఉండగా, మరణాల రేటు సాలీన 56 మిలియన్లుగా నమోదు అవుతున్నది. 2012 వివరాల ప్రకారం లింగ నిష్పత్తి 1000 పురుషులు : 900 మహిళలుగా ఉండడం ప్రమాదకరమని భావించాలి. భారత్ లాంటి అధిక జనాభా కలిగిన దేశాల్లో నిరక్షరాస్యత, ప్రజారోగ్య సమస్యలు, నిరుద్యోగం, అశాంతి, ఆర్థిక సామాజిక అసమానతలు, పేదరికం లాంటి పలు సమస్యలు ముడిపడి ఉంటాయి.



**వయస్సు వారీ ప్రపంచ జనాభా:**
1804లో ప్రపంచ జనాభా ఒక బిలియన్ ఉండగా, 1927లో 2 బిలియన్లు, 1960లో 3 బిలియన్లు, 2000లలో 6 బిలియన్లు, నేడు 7.9 బిలియన్లుగా ఉన్నది. ప్రపంచ జనాభాలో 15 ఏండ్ల లోపు జనాభా 26.3 శాతం, 15-64 మధ్య వయస్కులు 65.9 శాతం, 65 ఏండ్లు దాటిన జనాభా 7.9 శాతం ఉన్నది. డబ్ల్యూహెచ్ఓ వివరాల ప్రకారం నేడు ప్రపంచ సగటు జీవితకాలం 72.81 ఏండ్లు (ఇండియా 69 ఏండ్లు) ఉంది. ప్రపంచ జనాభాలో 18.4 శాతం కడు పేదరికంలో, 12.3 శాతం పోషకాహార లోపంతో

## ప్రపంచ జనాభా దినం-2024 నినాదం



11 జూలై 1987న ప్రపంచ జనాభా 5 బిలియన్లు చేరిన వేళ ప్రపంచ బ్యాంకు అధికారి కె.సి. జచరియా సూచన మేరకు, జనాభా విస్ఫోటన ప్రతికూలతలను చర్చించడానికి ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం 11 జూలై 1989 రోజు నుంచి ప్రతి ఏట 'ప్రపంచ జనాభా దినం' పాటించుట జరుగుతున్నది. జనాభా పెరుగుదలతో సంబంధం ఉన్న సమస్యలైన పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, లింగ అసమానతలు, మాతాశిశు మరణాలు, ఆరోగ్య సమస్యలు, లైంగిక అవిద్య, బాల్య వివాహాలు, బాలికల అవిద్య, పట్టణీకరణ, యస్టిడి వ్యాధులు, కుటుంబ నియంత్రణలో అవగాహన లేమి, మానవ హక్కుల ఉల్లంఘనలను అవగాహన కల్పించడానికి ఈ వేదికను ఉపయోగించు కోవడం జరుగుతున్నది. ప్రపంచ జనాభా ప్రతి ఏట 83 మిలియన్లు పెరుగుతూ, 2030 నాటికి 8.6 బిలియన్లు చేరవచ్చని అంచనా. ప్రపంచ జనాభా దినం-2024 నినాదంగా 'బి ప్రౌడ్ అండ్ కంట్రోల్ ది క్లౌడ్' అనే అంశాన్ని తీసుకున్నారు. జనాభావృద్ధిని అరికట్టుటలో సంతానోత్పత్తి రేటుతో పాటు పునరుత్పత్తి ఆరోగ్యం, మాతాశిశు సంక్షేమంపై దృష్టి సారించాలి.

బతుకుతున్నారని విశ్లేషించబడింది. జనసాంద్రతలో సింగపూర్ (ఒక చదరపు కిమీకు 8,033 జనాభా) అగ్రస్థానంలో ఉండగా 10వ స్థానంలో (చదరపు కిమీ 420) ఇండియా ఉన్నది. జనాభా, జనసాంద్రత కలిపిన గణాంకాల ప్రకారం అన్ని దేశాల్లోకి భారత్ ప్రథమ స్థానంలో ఉన్నది. కరోనా మహమ్మారి ప్రళయ వేళ అలల తాకిడి తగ్గుతున్న సంతోష క్షణాల్లో 4వ అల విజృంభించవచ్చనే భయం నడుమ ప్రపంచ జనులు భయం, నిస్సహాయతలతో కాలం గడపడం జరుగుతున్నది. కరోనా లాక్డౌన్లు, కర్ఫ్యూలు, క్రమశిక్షణలతో 12 మిలియన్ల మహిళలు కుటుంబ నియంత్రణకు దూరం అయ్యారని తెలుస్తున్నది.

**జనాభాలో తొలి స్థానం దిశగా భారతం:**
144 కోట్ల జనాభా దాటిన ఇండియా ఇటీవలే చైనా జనాభాను దాటుతూ 1వ స్థానంలో నిలుస్తూ ఉకరలు వేస్తున్నది. ప్రపంచ జనాభాలో 17 శాతం జనాభా భారత్లోనే ఉన్నది. సగటు జీవిత కాలం పెరుగుతున్న ఈ ఆధునిక తరుణంలో జనాభావృద్ధి వేగంగా జరుగుతున్నది. జపాన్ లాంటి దేశాల్లో జనాభా క్రమంగా తగ్గుతున్నప్పటికీ ఇండియా లాంటి దేశాల్లో మాత్రం పెరుగుతోంది. అమెరికాతో పోల్చితే ఇండియాలో భూభాగం సగం కన్న తక్కువగా ఉన్నదని, జనాభాలో మాత్రం నాలుగు రెట్లు అధికంగా ఉంటూ పెద్ద సమస్యగా పరిణమిస్తుతున్నది. ప్రభుత్వాలు తీసుకున్న కుటుంబ నియంత్రణ పటిష్ట చర్యలతో పాటు ప్రజల ఆలోచనల్లో వచ్చిన మార్పులతో కూడా సాలీన జనాభావృద్ధి రేటు ఒక శాతం చేరడం లేదు. భారత్లో వేల గిరిజన తెగలు, వేల కులాలు, వందల భాషలు, పలు మతాలు ఉన్నందున జనాభాను అరికట్టుటలో ఆశించిన ఫలితాలు సిద్ధించడం లేదు. దేశ జనాభా పెరిగిన కొద్దీ బాలిక/మహిళా సమస్యలు అనేక రెట్లు అధికం కావడం జరుగుతున్నది. జనాభా పెరుగుదల సమాజానికి ఓ బహువ్యాధి లక్షణంగా గుర్తించబడింది.

**జనాభా నియంత్రణ మార్గాలు:**
జనాభావృద్ధిని అరికట్టడానికి, నియంత్రించడానికి కుటుంబ నియంత్రణ కనీస అవసరంగా ప్రతి ఒక్క పౌరుడు భావించాలి. జనాభా విస్ఫోటనంతో ప్రత్యక్షంగా జరిగే నష్టాలను సామాన్య ప్రజలకు వివరించాలి. జనాభాను దేశాభివృద్ధిలో భాగస్వాములను చేయాలి. యువ ఇండియాలో 15-24 మధ్య వయస్సుగల యువత 19.1 శాతం, అనగా 23 కోట్ల ఉన్నారు. అత్యధిక యువత కలిగిన భారతం ప్రపంచానికి నైపుణ్య అండ కావాలి. యువతకు సరైన విద్య, నైపుణ్యాలను పెంపొందించడంతో దేశానికే కాకుండా ప్రపంచ దేశాలకు భారత్ నైపుణ్య వెలుగులు పరిచయం చేసే స్థితికి చేరాలి. అందరు యువతీ యువకులకు అత్యవసర శాస్త్రసాంకేతిక విద్యను కల్పిద్దాం.

**యువ భారతం సమగ్రాభివృద్ధికి బాటలు**
విద్యకు సరైన నైపుణ్యం తోడైతేనే యువభారతం సమగ్రాభివృద్ధికి బాటలు పడతాయని గమనించాలి. ప్రస్తుతం అత్యధికంగా వ్యవసాయ రంగంలో శ్రమిస్తున్న యువత ఆధునిక మార్పులకు అనుగుణంగా పట్టణ నిర్మాణ, సేవారంగాల వైపు చూస్తూ ఉపాధికి తగిన నైపుణ్యాలు కొరవడి సతమతం అవుతున్నారని తేలింది. జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్లు సత్వరమే ఏర్పాటు చేసి ప్రణాళికల ప్రకారం డిమాండ్ ఉన్న ఆధునిక కోర్సుల్లో నైపుణ్య శిక్షణను అందించాలి. కోర్సులు/పాఠ్యాంశాలను పరిశ్రమల అవసరానికి తగినట్లుగా మార్చడం, అప్రెంటెస్షిప్, మెంటరింగ్, వృత్తి విద్య కేంద్రాలను పరిశ్రమలతో అనుసంధానం చేయడం, ప్రైవేట్ నైపుణ్య కేంద్రాలకు రాయితీలు ఇవ్వడం, పన్నులు తగ్గించడం లాంటి చర్యల ద్వారా నిరుద్యోగ సమస్య కొంత వరకు తగ్గుతుంది.

## యువభారతం



ప్రస్తుతం భారత జనాభా 144 కోట్లు అని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి తన రిపోర్టులో తెలిపింది. ఈ నివేదికలో కొన్ని ఆసక్తికర విషయాలు ఉన్నాయి. పదేళ్లుగా ఇండియాలో ప్రసవ సమయంలో శిశు మరణాల సంఖ్య బాగా తగ్గిందని చెప్పింది. 2011లో జరిపిన జనాభా లెక్కల ప్రకారం మన దేశ జనాభా 121 కోట్లు. ఇప్పుడు అది 144.17కోట్లకు చేరిందని అంచనా. ఈ 13 ఏళ్లలో 23 కోట్ల మంది పెరిగారు. ఐతే.. చైనాలో జనాభా సంఖ్య ప్రస్తు 142.5 కోట్లు ఉందనీ, అందువల్ల అత్యధిక జనాభా గల దేశంగా చైనా రెండో స్థానంలో ఉందని రిపోర్టు తెలిపింది.
భారత జనాభాలో 24 శాతం మంది 0-14 ఏళ్ల మధ్య వారు ఉన్నారు. 17 శాతం మంది 10-19 ఏళ్ల వారు ఉన్నారు. 68 శాతం మంది 10-24 ఏళ్ల మధ్య వయసు వారు ఉన్నారు. 65 ఏళ్లు దాటిన వారి జనాభా 7 శాతంగా ఉంది. 77 ఏళ్లలో భారత జనాభా రెట్టింపు అయ్యింది. ఈ రకంగా చూస్తే.. ఇండియాలో యువ జనాభా ఎక్కువగా ఉన్నారు. ఇది దేశ అభివృద్ధికి అనుకూల అంశం.

**నైపుణ్య నిధిగా భారత్**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆన్ -ది -జాబ్ ట్రైనింగ్, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్షిప్ (పీపీపీ) విభాగాలు ఏర్పాటు చేయడం, యాజమాన్యం తమ ఉద్యోగులకు నిరంతర 'స్కిల్లింగ్', 'అప్ స్కిల్లింగ్' శిక్షణలు ఇవ్వడం సముచితంగా ఉంటుందని గమనించాలి. అధికారిక వృత్తి విద్య, నైపుణ్య శిక్షణ పొందిన భారత యువతను కనీసం 15 శాతం వరకు పెంచాల్సిన అవసరం ఏర్పడిందని నివేదిక తెలిపింది. ప్రభుత్వాలు, వృత్తి శిక్షణ కేంద్రాలు, యూనివర్సిటీలు, పరిశ్రమలు, సేవా రంగాలు పూనుకొని ఆధునిక నైపుణ్యాలను అందించాలి. యువతను అప్ డేట్ చేస్తూ విదేశాల్లో అవకాశాలను చేజిక్కించు కునేలా, నిరుద్యోగ సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కోవాలి. దేశ సుస్థిరాభివృద్ధికి పటిష్ట పునాదులు వేయాలని సూచనలు చేయడం సముచితం. భారత యువతను నైపుణ్య నిధిగా మార్చడమే మన ముందున్న తక్షణ కర్తవ్యం. భారత్లో ఉపాధి సంక్షోభంయువత అధికంగా ఉన్న యువ భారతాన్ని ఉద్యోగ, ఉపాధి సంక్షోభం వెంటాడుతున్నది. ఇటీవల విడుదలైన 'భారత ఉద్యోగ/ఉపాధి నివేదిక - 2024 (ఇండియా ఎంప్లాయ్మెంట్ రిపోర్ట్ - 2024) పలు నిరుద్యోగ అంశాలను వెల్లడించింది. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ), మానవ అభివృద్ధి విభాగం (ఐహెచ్డీ) సంయుక్తంగా విడుదల చేసిన ఈ నివేదిక ప్రకారం యువ జనాభా అత్యధికంగా ఉన్నప్పటికీ విద్యార్హతలకు తగిన అత్యాధునిక నైపుణ్యాలు కొరవడడంతో ఉద్యోగ, ఉపాధులకు దూరం అవుతున్నట్లు తెలిపింది. సెకండరీ/ఉన్నత విద్యార్హతల నిరుద్యోగ యువత 2000లో 35.2 శాతం ఉండగా 2022లో 65.7 శాతం వరకు పెరిగింది. గత రెండు దశాబ్దాల్లో సెకండరీ/ఉన్నత విద్యార్హతలు కలిగిన యువత నిరుద్యోగ రేటు 6 రెట్లు, డిగ్రీ ఆ పైన విద్యార్హతలు కలిగిన యువత నిరుద్యోగ రేటు 9 రెట్లు పెరగడం గమనించారు. యువభారతం ప్రపంచ ఉన్నత కేంద్రంగా మారాలని, రానున్న శతాబ్దం భారతదేశానిదే అని, ప్రపంచ దేశాలకు నైపుణ్య యువశక్తిని అందించే కేంద్రంగా భారతదేశం మారాలని మన జనాభా బరువు కాదని, జాతి అభివృద్ధికి ఆదరువుతో పాటు కొండంత అండ కావాలని కోరుకుందాం.

**డా: బుర్ర మధుసూదన్ -9949700037**

## మన దేశ జనాభా రికార్డు

మన దేశ జనాభా రికార్డు స్థాయిలో 144.8 కోట్లకు చేరింది. 142.57 కోట్ల మందితో ప్రపంచంలో రెండో అత్యధిక జనాభా కలిగిన దేశంగా చైనా నిలిచింది. భారత్ కంటే చైనా జనాభా 29 లక్షలు తక్కువగా ఉంది. 34 కోట్ల మందితో అగ్రరాజ్యం అమెరికా అత్యధిక జనాభా కలిగిన మూడో దేశంగా రికార్డుకెక్కింది. ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్(యూఎన్ఎఫ్పీఏ) స్టేట్ ఆఫ్ ద వరల్డ్ పాపులేషన్ రిపోర్టు%-%2023ను తాజాగా విడుదల చేసింది. ప్రపంచ దేశాల జనాభా గణాంకాలను వెల్లడించింది. ఇందులో పలు ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి.

- ☛ దేశ జనాభాలో 65 ఏళ్లు దాటినవారు 2063 నాటికి 20 శాతం, 2100 నాటికి 30 శాతానికి చేరుతారని అంచనా. అంటే శతాబ్దాంతం దాకా మనది యువ భారత్గానే ఉంటుంది.
- ☛ జనాభా విషయంలో రాష్ట్రాల మధ్య వ్యత్యాసాలు ఉన్నాయి. కేరళ, పంజాబ్లో వృద్ధుల జనాభా అధికంగా ఉంది.
- ☛ బిహార్, ఉత్తరప్రదేశ్లో యువ జనాభా ఎక్కువగా ఉన్నట్లు తేలింది.
- ☛ ఐక్యరాజ్యసమితి 1950 నుంచి ప్రపంచ దేశాల జనాభా గణాంకాలను సేకరిస్తోంది.




- ☛ ఐక్యరాజ్యసమితి జనాభా జాబితాలో భారత్కు మొదటి స్థానం దక్కడం ఇదే తొలిసారి.
- ☛ 1950లో చైనా జనాభా 55.2 కోట్లు కాగా, భారత్ జనాభా 35.3 కోట్లు ఉండేది. అంటే 73 ఏళ్ల తర్వాత చైనాను భారత్ అధిగమించినట్లు స్పష్టమవుతోంది.
- ☛ 2022లో భారత్ జనాభా 141.2 కోట్లు కాగా, చైనా జనాభా 142.6 కోట్లుగా ఉంది.
- ☛ 2050 నాటికి భారత్ జనాభా 166.8 కోట్లకు చేరుతుందని అంచనా. అదే సమయంలో చైనా జనాభా 131.7 కోట్లకు పడిపోతుందని నిపుణులు చెబుతున్నారు.
- ☛ 1950 నుంచి ప్రపంచ జనాభా క్రమంగా పెరుగుతోంది. 2020లో మాత్రం ఈ పెరుగుదల రేటు ఒక శాతం లోపే ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది.
- ☛ ప్రపంచ జనాభా గత ఏడాది నవంబర్లో 800 కోట్లు దాటిందని ఐక్యరాజ్యసమితి నివేదిక స్పష్టం చేసింది.
- ☛ ఆధునిక కాలంలో మనుషుల సగటు జీవితకాలం మెరుగవుతోంది. అదే క్రమంలో భారత్లో కూడా పురుషుల సగటు ఆయుర్దాయం 71 ఏళ్లు, మహిళల సగటు ఆయుర్దాయం 74 ఏళ్లుగా ఉన్నట్లు నివేదిక తెలియజేసింది.
- ☛ ప్రపంచ జనాభా ప్రస్తుతం 804.5 కోట్లు ఉన్నట్లు అంచనా. ఇందులో మూడింట ఒక వంతు జనాభా కేవలం భారత్, చైనాలోనే ఉండడం గమనార్హం.
- ☛ చైనా, అమెరికాలతో పోలిస్తే భారత్లో జననాల రేటు అధికంగా ఉంది.
- ☛ భారత మహిళ తన జీవిత కాలంలో సగటున ఇద్దరు పిల్లలకు జన్మనిస్తోంది. చైనాలో ఇది 1.2గా, అమెరికాలో 1.6గా ఉంది.



## భారత క్రికెట్‌లో వెలుగులు నింపారు.. సునీల్ గవాస్కర్‌కు బర్త్ డే విషెస్

భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ 75వ బర్త్డే. టెస్టు క్రికెట్లో అద్భుతాలు సృష్టించిన గావస్కర్కు ప్రముఖ క్రికెటర్లు, అభిమానులు శుభాకాంక్షలు చెబుతున్నారు. సుదీర్ఘ ఫార్మాట్లో 10వేల మార్కు తాకిన తొలి బ్యాటర్గా రికార్డు నమోదు చేశాడు. బీభత్సమైన విండీస్ బౌలింగ్ను సమర్థవంతంగా ఎదురొడ్డి నిలిచిన గావస్కర్ బ్యాటింగ్ నైపుణ్యం తరతరాల క్రికెటర్లకు విలువైన పాఠాలుగా మాజీలు అభివర్ణించారు. హ్యాపీ బర్త్డే సునీల్ గావస్కర్జీ. మీ బ్యాటింగ్ నైపుణ్యం అద్భుతం. దూకుడుగా ఆడినా.. డిఫెన్స్తో ప్రత్యర్థి బౌలింగ్ను సులువుగా ఆడేస్తారు. మున్ముందు మరింత మంచి జరగాలని కోరుకుంటూ పుట్టిన రోజు శుభాకాంక్షలు – జై షా, బీసీసీఐ కార్యదర్శి


నా బ్యాటింగ్ హీరోకి ప్రత్యేక శుభాకాంక్షలు. మిస్టర్ సునీల్ గావస్కర్ మీరు 75 దాటేశారు. ఇలాగే మరింతకాలం ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నా. క్రీజ్లో ఎక్కువ సమయం గడపాలనే వారికి మీరే స్ఫూర్తి. ఇప్పటికీ కుర్రాడిగానే ఉన్నారు – సచిన్ తెందూల్కర్ ఆల్టైమ్ గ్రేట్ క్రికెటర్. ఐకానిక్ కామెంటేటర్. యువ క్రికెటర్లకు స్ఫూర్తి. క్రీజ్లో ఉంటే ఎలాంటి బెరుకు లేకుండా ఆడే నైజం. నిర్భయంగా బ్యాటింగ్ ఆడేయడం, క్రికెట్లో తనదైన మార్కు చూపించిన మా సునీల్ గావస్కర్కు బర్త్డే విషెస్. మెంటార్గా అతడి నుంచి విలువైన సమాచారం పొందుతూనే ఉన్నాం – హర్భజన్

సింగ్‌లిటిల్ మాస్టర్ 75వ వసంతంలోకి అడుగు పెట్టారు. భారత బ్యాటింగ్లో విప్లవాత్మక మార్పులకు కారణం మీరు. విష్ యూ హ్యాపీ బర్త్డే – రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఐపీఎల్ ఫ్రాంచైజీసన్నీ సర్. హ్యాపీ బర్త్డే. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి – మునాఫ్ పటేల్, భారత మాజీ బౌలర్

## మూడో టీ20లో జింబాబ్వేపై

# టీమిండియా ఘన విజయం!




జింబాబ్వే టూర్లో టీమిండియా వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. మూడో టీ20లో 183 పరుగుల లక్ష్యఛేదనలో బరిలో దిగిన జింబాబ్వే జట్టు, 20 ఓవర్లు బ్యాటింగ్ చేసి 6 వికెట్లు కోల్పోయి 159 పరుగులు మాత్రమే చేయగలిగింది. 23 పరుగుల తేడాతో వరుసగా రెండో విజయాన్ని అందుకున్న భారత జట్టు, 2–1 తేడాతో సిరీస్లో ఆధిక్యంలోకి వచ్చింది.. డియోన్ మైయర్స్ హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేసినా జింబాబ్వేకి విజయాన్ని మాత్రం అందించలేకపోయాడు.. 1 పరుగు చేసిన వెస్లీ మాధేవేరేని ఆవేశ్ ఖాన్ అవుట్ చేశాడు. 10 బంతుల్లో 3 ఫోర్లతో 13 పరుగులు చేసిన తడివానాశే మారుమని, ఖలీల్ అహ్మద్ బౌలింగ్లో అవుట్ అయ్యాడు. 4 పరుగులు చేసిన బ్రియాన్ బెన్నెట్ని ఆవేశ్ ఖాన్ అవుట్ చేయగా 16 బంతుల్లో 3 ఫోర్లతో 15 పరుగులు చేసిన కెప్టెన్ సికందర్ రజాని వాషింగ్టన్ సుందర్ పెవిలియన్ చేర్చాడు..

జొనాథన్ క్యాంప్బెల్ 1 పరుగు చేసి సుందర్ బౌలింగ్లోనే అవుట్ అయ్యాడు. 39 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది జింబాబ్వే.. క్లైవ్ మదాండే, డియోన్ మైయర్స్ కలిసి ఆరో వికెట్కి 77 పరుగుల భాగస్వామ్యం జోడించారు. 26 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 37 పరుగులు చేసిన క్లైవ్ మదాండేని వాషింగ్టన్ సుందర్ అవుట్ చేశాడు..

డియోన్ మైయర్స్ 45 బంతుల్లో హాఫ్ సెంచరీ అందుకున్నాడు. ఇన్నింగ్స్ 19వ ఓవర్ వేసిన రవి భిష్ణోయ్ బౌలింగ్లో 16 పరుగులు రాబట్టిన జింబాబ్వే బ్యాటర్లు, ఆఖరి ఓవర్లో 18 పరుగులు రాబట్టారు.. డియోన్ మైయర్స్ 49 బంతుల్లో 7 ఫోర్లు, ఓ సిక్సర్తో 65 పరుగులు చేయగా వెల్లింగ్టన్ మసకడ్జ 10 బంతుల్లో ఓ ఫోర్, ఓ సిక్సర్తో 18 పరుగులు చేశాడు. ఈ ఇద్దరూ చివరి 21 బంతుల్లో 43 పరుగులు జోడించారు..


భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ 3 వికెట్లు తీయగా ఆవేశ్ ఖాన్కి 2 వికెట్లు దక్కాయి. ఖలీల్ అహ్మద్కి ఓ వికెట్ దక్కింది. రవి భిష్ణోయ్, శివమ్ దూబే, అభిషేక్ శర్మ భారీగా పరుగులు సమర్పించారు.

అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా, నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 182 పరుగులు చేసింది.. 27 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 36 పరుగులు చేసిన యశస్వి జైస్వాల్ని సికందర్ రజా అవుట్ చేశాడు. గత మ్యాచ్లో ఓపెనర్గా వచ్చి సెంచరీ చేసిన అభిషేక్ శర్మ వన్ డౌన్లో బ్యాటింగ్కి వచ్చాడు. 9 బంతుల్లో ఓ ఫోర్తో 10 పరుగులు చేసిన అభిషేక్ శర్మ కూడా సికందర్ రజా బౌలింగ్లోనే అవుట్ అయ్యాడు..

శుబ్మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్ కలిసి మూడో వికెట్కి 72 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. 49 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 66 పరుగులు చేసిన కెప్టెన్ శుబ్మన్ గిల్, ముజరబానీ బౌలింగ్లో అవుట్ అయ్యాడు. నాలుగో స్థానంలో వచ్చిన రుతురాజ్ గైక్వాడ్ 28 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 49 పరుగులు చేసి, హాఫ్ సెంచరీకి 1 పరుగు దూరంలో అవుట్ అయ్యాడు..

సంజూ శాంసన్ 7 బంతుల్లో 2 ఫోర్లతో 12 పరుగులు చేశాడు. ఆఖరి ఓవర్లో క్రీజులోకి వచ్చిన రింకూ సింగ్ ఒక్క బంతి ఆడి ఒక్క పరుగు చేశాడు.. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబానీ, సికందర్ రజా రెండేసి వికెట్లు తీశారు.

## శ్రీలంకతో టీ20 సిరీస్..
## టీమ్ ఇండియా కెప్టెన్‌గా హార్దిక్ పాండ్య!



ప్రస్తుతం టీమ్ఇండియా.. జింబాబ్వేతో ఐదు టీ20ల సిరీస్లో తలపడుతోంది. ఈ నెలఖారులో భారత జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. ఆతిథ్య జట్టుతో మూడు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, బుమ్రాలు లంకతో వన్డే సిరీస్కు దూరంగా ఉండనున్నారు. హార్దిక్ పాండ్య లంకతో పొట్టి సిరీస్కు నాయకత్వం వహించే అవకాశమున్నట్లు సమాచారం. ఐపీఎల్ తర్వాత జరిగిన టీ20 ప్రపంచకప్లో చోటు దక్కించుకోలేకపోయిన కేఎల్ రాహుల్ శ్రీలంకతో వన్డే సిరీస్తో రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు. ఈ సిరీస్కు అతడు కెప్టెన్గా వ్యవహరించే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. జులై 14న జింబాబ్వేతో భారత్ టీ20 సిరీస్ ముగుస్తుంది. అనంతరం శ్రీలంకతో టీమ్ఇండియా జులై 27–30 మధ్య మూడు టీ20లు, ఆగస్టు 2–7 మధ్య మూడు వన్డేలు ఆడనుంది.

టీమ్ఇండియా కొత్త కోచ్గా గంభీర్ ఏం చేస్తాడో!


కాగా.. టీ20 ప్రపంచ కప్పు భారత్ అందుకోవడంలో చివరి ఓవర్లో హార్దిక్ అత్యంత కీలకంగా వ్యవహరించాడు. మెరుగైన ప్రదర్శనతో భారత్ను గెలుపు దిశగా నడిపించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి రిటైర్మెంట్ ప్రకటించడంతో టీ20 సిరీస్లకు కెప్టెన్ స్థానం ఖాళీ అయ్యింది. దీంతో పాండ్యకు ఆ బాధ్యతలు అప్పగించేందుకు బీసీసీఐ నిర్ణయించినట్లు సమాచారం. అయితే.. దీనిపై బీసీసీఐ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# టీమ్ ఇండియా కొత్త కోచ్‌గా గంభీర్

గౌతమ్ గంభీర్.. ఈ పేరుకు భారత క్రికెట్లో ఓ ప్రత్యేక స్థానముంది. 2007, 2011 ప్రపంచకప్ విజయాల్లో గౌతి కీలకపాత్ర పోషించాడు. రిటైరై కోచ్గా అవతారం ఎత్తిన తర్వాత ఆ పాత్రలోనూ ఒదిగిపోయాడు. దూకుడైన కోచ్గా తనకుంటూ ఓ ప్రత్యేకతను సంపాదించుకున్నాడు. ఆ దూకుడే ఈ ఏడాది ఐపీఎల్లో కోల్కతా జట్టుకు ట్రోఫీని అందించింది. ఈ విజయమే గౌతికి ఓ గొప్ప ఆఫర్ ఇచ్చింది. అదే టీమ్ఇండియా కోచ్ పదవి! రాహుల్ ద్రవిడ్ పదవి కాలం టీ20 ప్రపంచకప్తోనే ముగియడంతో బీసీసీఐ కొత్త కోచ్గా గౌతిని ఎంపిక చేసింది. కానీ అతడు ఈ పాత్రలో ఎలా రాణిస్తాడో అన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. టీ20లకు కోహ్లి, రోహిత్, జడేజా గుడ్బై చెప్పడంతో వారు లేని లోటును భర్తీ చేయడం గౌతి ముందున్న పెద్ద సవాల్. సమర్థులైన కుర్రాళ్లు చాలామందే ఉన్నా.. మూడు ఫార్మాట్లలోనూ ఆడే ఆటగాళ్లను గుర్తించి ప్రోత్సహించడం కీలకం.

సీనియర్లతో సవాల్

గంభీర్కు కోచ్ పదవి అంత తేలికేం కాదు. అతడేం కుర్రాళ్ల జట్టును నడిపించబోవట్లేదు. కోహ్లి, రోహిత్శర్మ లాంటి సూపర్స్టార్లతో పాటు ఇప్పటికే ఎస్టాబ్లిష్ అయిన యువ కెరటాలతో కూడిన భారత జట్టును అతడు ముందుకు తీసుకెళ్లాల్సి ఉంది. ముఖ్యంగా కోహ్లిని సమన్వయం చేసుకుంటూ సాగాల్సి ఉంటుంది. గతంలో ఈ స్టార్తో గౌతికి ఒకటికి రెండుసార్లు వివాదాలు అయ్యాయి. ఈ ఐపీఎల్లో ఇద్దరూ తమ మధ్య విభేదాలు లేవు అన్నట్లుగానే వ్యవహరించారు. కానీ అది ఐపీఎల్! ఇప్పుడు గౌతి భారత జట్టుకు కోచ్! అతడి మార్గనిర్దేశనంలో టీమ్ఇండియా సీనియర్లు ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. గంభీర్ రాకతో కోహ్లి కెరీర్ ఎన్నోరోజులు



ఉండదేమో అని ఇప్పటికే సోషల్ మీడియాలో ఇప్పటికే పోస్టులు కనబడుతున్నాయి. ఒకవేళ అదే జరిగితే టీమ్ఇండియాకు మంచిది కాదు. జట్టు వాతావరణమే దెబ్బ తినే అవకాశం ఉంటుంది. ఇక సీనియర్ ఆటగాడు, సారథి రోహిత్తో గంభీర్ ఎలా ఉంటాడనేది కూడా ఆసక్తికరం. రాహుల్ ద్రవిడ్ మాదిరే పెద్దన్న పాత్ర పోషిస్తూ గంభీర్ జట్టుకు మార్గనిర్దేశనం చేయాల్సిన అవసరం ఉంది.

మంచి ఛాన్స్ భారత జట్టుకు ఎన్నో సేవలు చేసినా కూడా సరైన గుర్తింపు రాలేదన్నది గౌతమ్ గంభీర్ ఏకైక ఫిర్యాదు. చాలాసార్లు బహిరంగంగానే అతడీ విషయాన్ని వెల్లడించాడు. ఇప్పుడు గంభీర్కు మళ్లీ తానేంటో నిరూపించుకునే అవకాశం వచ్చింది. పాత్ర మారినా తన ముద్ర వేసే గోల్డెన్ ఛాన్స్ చిక్కింది. శ్రీలంక పర్యటన ద్వారా కోచ్గా అరంగేట్రం చేయబోతున్న గౌతి.. తొలి టూర్లో ఎలాంటి ఫలితాలు తెస్తాడో చూడాలి. ప్రతిభావంతులను గుర్తించి అవకాశాలు ఇవ్వడం దగ్గర నుంచి.. సీనియర్ల సేవలను సరిగా వాడుకోవడం వరకు అతడి ముందు పెద్ద బాధ్యతలే ఉన్నాయి. ముఖ్యంగా 2025 ఛాంపియన్స్ ట్రోఫీని 2027 వన్డే ప్రపంచకప్లకు బలమైన జట్టును తయారు చేయడానికి ఇప్పటి నుంచే కసరత్తులు జరగాలి. కూర్పుపై ప్రయోగాలు చేయాలి. జట్టుపై అవగాహన రావాలి. ఈ కొత్త బాధ్యతలను మరి గౌతి ఎంతవరకు సమర్థంగా నిర్వర్తిస్తాడో చూడాలి. కోల్కతా జట్టులో తనకు ఎంతో ఉపయోగపడిన కోచ్ అభిషేక్ నాయర్ను కూడా టీమ్ఇండియా కోచింగ్ స్టాఫ్లోకి తీసుకోబోతున్నట్లు సమాచారం. మరి తాను కోరుకున్న కోచింగ్ టీమ్తో.. బలమైన భారత జట్టుతో అతడు ఎలాంటి ఫలితాలు సాధిస్తాడన్నది ఆసక్తికరం.

## మీకు ఇంకేం ప్రశ్నలు లేవా?
## ఇంటర్వ్యూ మధ్యలోనే వెళ్లిపోయిన జకోవిచ్!




వింబుల్డెన్ 2024 ఎడిషన్లో స్టార్ ప్లేయర్ నొవాక్ జకోవిచ్ (ఫ్రా)కు ప్రేక్షకుల నుంచి విభిన్న అనుభవం ఎదురైంది. రౌండ్ 16 సందర్భంగా హోల్గర్ రూనెతో జకోవిచ్ పోటీపడ్డాడు. ఆ మ్యాచ్లో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్కు దూసుకుపోయాడు. ఇవాళ మినౌర్తో తలపడనున్నాడు. అయితే, నాలుగో రౌండ్ మ్యాచ్ ముగిసిన తర్వాత.. ఓ రిపోర్టర్తో జకోవిచ్ మాట్లాడుతూ ఉండగానే ప్రేక్షకులు అరుపులతో హోరెత్తించారు. అగౌరవంగా ప్రవర్తించడంపై జకోవిచ్ తీవ్ర అసహనం వ్యక్తంచేశాడు. కొందరు తమ పరిధిని దాటారని.. ఇలా చేయడం సరైంది కాదని వ్యాఖ్యానించాడు. దీంతో ఇంటర్వ్యూ మధ్యలోనే వాకౌట్ చేశాడు.

మ్యాచ్ ముగిసిన తర్వాత జరిగిన ఇంటర్వ్యూలో ప్రేక్షకులకు ధన్యవాదాలు చెబుతూ ఉంటా. రోజంతా టెన్నిస్ను చూస్తూ ప్రోత్సహించడం సులువేం కాదు. అందుకోసం వారికి థాంక్స్ చెబుతా. ఇప్పటికీ నేను ఆడుతున్నానంటే దానికి కారణం వారి మద్దతే. కానీ, ఇవాళ కొందరు హద్దులు దాటారు. ఇలాంటప్పుడు తప్పకుండా వెంటనే స్పందిస్తా. కోర్టులో చేసే వ్యాఖ్యలు, చర్యలకు నేనేం పశ్చాత్తాపం పడాల్సిన అవసరం లేదు అని సమాధానం ఇచ్చాడు.

దానిపైనే దృష్టి పెడతారా?

ఆ రిపోర్టర్ మరోసారి ప్రేక్షకులకు సంబంధించిన ప్రశ్ననే అడిగారు. దాంతో జకోవిచ్ ఆగ్రహం వ్యక్తంచేస్తూ.. ఈ టాపిక్ కాకుండా మరే ప్రశ్నలు లేవా? అని ప్రతిస్పందించాడు. ప్రేక్షకుల ప్రవర్తన వ్యవహారం కాకుండా ఇతర ప్రశ్నలు మీ దగ్గర లేవా? మీరు కేవలం దానిపైనే దృష్టి పెడతారా? ఇప్పటికే మూడు ప్రశ్నలు అడిగారు. ఇక సరిపోతుంది. ఇతర విషయాలపై మనం మాట్లాడుకుంటే బెటర్ అని ఇంటర్వ్యూని ముగించాడు. ఆ తర్వాత మీడియా సంస్థ కూడా ఈ వ్యవహారంపై పోస్టు చేసింది. ప్రేక్షకులకు సంబంధించిన ప్రవర్తనపై స్పందించాల్సిందిగా జకోవిచ్ను అడగ్గా.. మధ్యలోనే వెళ్లిపోవడం జరిగిందని పేర్కొంది.

ఇంతకీ ఏమైందంటే?

డెన్మార్క్కు చెందిన ప్రత్యర్థి రూనెతో మ్యాచ్లో ఓ పాయింట్ విషయంలో జకోవిచ్ అప్పీలు చేశాడు. ఆ సమయంలో రూనెకు మద్దతుగా నినాదాలు చేస్తూ ప్రేక్షకుల్లో కొందరు విపరీతంగా ప్రవర్తించారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. మైదానంలోనే జకోవిచ్ స్పందించాడు. మీరు కనీసం నన్ను టచ్ కూడా చేయలేరు అని వ్యాఖ్యానించాడు. ఇక మ్యాచ్ ముగిసిన తర్వాత కూడా ప్రేక్షకుల నుంచి ఇలాంటి అనుభవమే ఎదురైంది.

## రోహిత్ శర్మ విషయంలో అతడు ఊహించిందే జరిగింది.. గంభీర్ చిన్ననాటి కోచ్

అందరూ ఊహించినట్లుగానే మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ భారత జట్టు ప్రధాన కోచ్గా నియమితుడయ్యాడు. ఈనేపథ్యంలోనే గంభీర్ చిన్ననాటి కోచ్ సంజయ్ భరద్వాజ్ స్పందించారు. తన శిష్యుడు ప్రధాన కోచ్గా ఎంపిక కావడంపై హర్షం వ్యక్తంచేశారు. గౌతమ్ గురించి కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.


గౌతమ్ భారత జట్టుకు ప్రధాన కోచ్గా ఎంపికవడం గర్వంగా ఉంది. ప్రతీ ఆటగాడిని అతడు బాగా అర్థం చేసుకోగలడు. వారిలో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీసే సామర్థ్యం ఉంది. మెరుగైన ప్రదర్శన ఇచ్చేలా జట్టును తయారుచేయగల సత్తా ఉంది. విజయం సాధించడాన్ని ఆటగాళ్లకు ఒక అలవాటుగా మార్చగలడు. కోచ్గా బాధ్యతలు స్వీకరించనున్న గంభీర్ భారత్ ప్రతిష్ఠను ఉన్నత శిఖరాలకు తీసుకెళతాడు. నియమ, నిబద్ధతలతో శ్రమిస్తాడని ఆశిస్తున్నా. వన్డే ప్రపంచకప్ కోసం భారత్ 13 ఏళ్లుగా నిరీక్షిస్తోంది. గంభీర్ ట్రైనింగ్తో జట్టు కప్పు కైవసం చేసుకుంటుందనడంలో అతిశయోక్తి లేదు అని భరద్వాజ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

మైదానంలోకి దిగితే..

గౌతమ్ గంభీర్ పదేళ్ల వయసు నుంచి ఆటలో సవాళ్లను స్వీకరించాడు. ఎన్ని సమస్యలొచ్చినా గెలుపు పైనే దృష్టి పెట్టేవాడు. విజయం కోసమే ఆడేవాడు. మైదానంలోకి దిగితే అతడికి గెలవడమే లక్ష్యం. ఓటమి గురించి అసలు ఆలోచించడు. ఎంఎస్ ధోనీ సారథ్యంలో భారత్ 2011 వన్డే ప్రపంచకప్ నెగ్గడంలో గంభీర్ కీలక పాత్ర పోషించాడు. ఆటగాడి ప్రదర్శనను ముందుగానే అంచనా వేయగలడు. రోహిత్ శర్మ విషయంలో ఇది రుజువైంది అని పేర్కొన్నారు.

అదే నిజమైంది..

గతంలో రోహిత్శర్మ సరిగా పరుగులు చేయలేని సమయంలో గంభీర్ అతడిపై విశ్వాసం ఉంచాడు. భవిష్యత్తులో రోహిత్ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వగలడని.. గొప్ప క్రికెటర్ అవుతాడని చెప్పాడు. ఇప్పుడు అతడి అంచనాలు నిజమయ్యాయి. ఒక ఆటగాడిలోని ప్రతిభను గుర్తించగలవాడే కోచ్గా ఉండాలి. ఆ అర్హతలన్నీ గౌతమ్కు ఉన్నాయి అని భరద్వాజ్ తెలిపారు. కాగా.. 17 ఏళ్ల తర్వాత టీమ్ఇండియా రెండో టీ20 వరల్డ్ కప్పు కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. అనంతరం రాహుల్ ద్రవిడ్ ప్రధాన కోచ్ స్థానం నుంచి రిటైర్ అయ్యారు. అతడి స్థానంలో గంభీర్ను ఎంపిక చేసినట్లు బీసీసీఐ తాజాగా ప్రకటించింది.



అందుకు నువ్వు అర్హుడివి..

గంభీర్ ప్రధాన కోచ్గా ఎంపిక కావడంపై అతడి సతీమణి నటాషా జైన్ స్పందిస్తూ భర్తకు అభినందనలు తెలిపారు. ఈ స్థానానికి నువ్వు పూర్తి అర్హుడివి అంటూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.

మరోవైపు కోల్కతా నైట్ రైడర్స్ గౌతమ్కు శుభాకాంక్షలు తెలిపింది. జాతీయ జట్టుకు కోచింగ్ ఇవ్వడాన్ని మించిన గొప్ప గౌరవం మరొకటి ఉండదని పేర్కొంది.


# 'మిస్టర్ బచ్చన్' ఫస్ట్ సింగిల్



డైరెక్టర్ హరీష్ శంకర్‌కు మ్యూజిక్‌లో మంచి టేస్ట్ వుంది, ఆయన సినిమాలు థియేటర్లలో విడుదలకు ముందే మ్యూజికల్ గా హిట్ అయ్యాయి. మాస్ మహారాజా రవితేజతో ప్రస్తుతం హరీష్ శంకర్ చేస్తున్న 'మిస్టర్ బచ్చన్' కూడా డిఫరెంట్ జానర్‌లతో కూడిన ఆల్బమ్. ప్రోమోతో ఆదరగొట్టిన తర్వాత, మేకర్స్ ఫస్ట్ సింగిల్- సితార్ లిరికల్ వీడియోని రిలీజ్ చేశారు. సుబ్రమణ్యం ఫర్ సేల్, గద్దలకొండ గణేష్ తర్వాత మిక్కీ జె మేయర్ మళ్లీ హరీష్ శంకర్‌తో జతకట్టారు. ఈ పాట సితార్ సౌండ్స్ తో ప్రారంభమవుతుంది, ఇది మ్యాజిక్ బీట్‌లతో కూడిన కంప్లీట్ క్లాసికల్ నెంబర్. కెవ్వు కేక, అస్మైక యోగ అనే రెండు చార్ట్‌బస్టర్‌ల తర్వాత, హరీష్ , లిరిక్ రైటర్ సాహితీ రీయూనిట్ లో వచ్చిన ఈ పాట మెస్మరైజింగ్ లిరిక్స్ తో ఆకట్టుకుంది. ట్రాక్‌కి అందించిన పదాలు జెమ్స్, సాకేత్ కొమండూరి, సమీర భరద్వాజ్ వోకల్స్ అద్భుతంగా వున్నాయి. అలాగే, చారులత మణి క్లాసిక్ రాగం ట్రూలీ క్లాసికల్. బ్యాక్ పాకెట్, హిప్ మూవ్‌లు ఎలిగెంట్‌గా వున్నాయి. రవితేజ స్టైలిష్ ఎటైర్ లో యంగ్ అండ్ డాషింగ్‌గా కనిపించారు. భాగ్యశ్రీ బోర్స్ గ్లామరస్ దివాలా ఆకట్టుకుంది. వీరిద్దరూ ఆకట్టుకునే కెమిస్ట్రీని పంచుకున్నారు. రవితేజ డ్యాన్స్ మూమెంట్స్ ఎక్స్ లెంట్ గా వుండగా భాగ్యశ్రీ తన ఎలిగెంట్ మూమెంట్స్ తో మెస్మరైజ్ చేసింది. శేఖర్ మాస్టర్ తన అద్భుతమైన కొరియోగ్రఫీతో విజువల్స్‌కి మరింత ఎలిగెన్స్ తీసుకొచ్చారు. అయాంకా బోస్ విజువల్స్ చాలా ఎనర్జిటిక్ అండ్ బ్యూటీఫుల్‌గా వున్నాయి. కాశ్మీర్ లోయలోని ఎక్సోటిక్ లొకేషన్లను చాలా ఆకర్షణీయంగా చూపించారు.


# 'కన్నప్ప'.. తిన్నడు విల్లు విశేషాలివే





డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' మీదున్న అంచనాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. కన్నప్ప టీజర్ అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది. ఇక తాజాగా విష్ణు తన కన్నప్ప సినిమాలో భాగంగా వాడిన విల్లు విశిష్టతను గురించి చెప్పుకొచ్చారు. 'కన్నప్ప'లో తిన్నడు వాడిన విల్లు కేవలం ఆయుధం మాత్రమే కాదు. ఆ ధనస్సు ధైర్యానికి సూచిక. తండ్రీకొడుకుల మధ్య బంధానికి సూచికగా నిలుస్తుంది. కన్నప్ప తండ్రి నాధనాథ తన చేతుల్తో తయారు చేసిన ఆ విల్లు కుటుంబ వారసత్వంగా మారింది. ఆ విల్లుతో కన్నప్ప యుద్ధభూమిలో అసమానమైన బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శిస్తారు. కేవలం ఐదేళ్ల వయసున్న కన్నప్ప అనే యువకుడు ఓసారి అడవిలో క్రూరమైన పులిని ఎదుర్కొంటాడు. ఒక సాధారణ కర్రతో పోరాటం చేసి ఆ పులి నుంచి తప్పించుకుంటాడు. అంత చిన్న వయసులో తన కొడుకు ధైర్య సాహసాల్ని చూసి నాధనాథుడు మురిసిపోతాడు. కన్నప్ప శౌర్యానికి ప్రతీకగా ప్రత్యేకమైన విల్లును తయారు చేస్తాడు. ఆ పులి ఎముకలు, దంతాలతో చేసిన ఆ విల్లు బలానికి, ధైర్య సాహసాలకి ప్రతీకగా నిలుస్తుంది. ఆ విల్లుని రెండుగా విరిస్తే యుద్ధంలో పోరాడేందుకు కత్తుల్లానూ ఉపయోగపడేలా రూపొందించారు.విష్ణు చెప్పిన కథను శ్రద్ధగా విన్న న్యూజిలాండ్‌లోని చిత్ర కళా దర్శకుడు క్రిస్ ప్రత్యేకమైన విల్లుని తయారు చేశారు. కన్నప్ప సినిమా విజన్‌కు అనుగుణంగా, విష్ణు మంచు అంచనాలకు తగ్గట్టుగా ఆ ధనస్సుని రూపొందించాడు. ఈ విల్లుతోనే న్యూజిలాండ్‌లో రెండు నెలల పాటు చిత్రీకరించారు.

# "తంగలాన్" ట్రైలర్ రిలీజ్



చియాన్ విక్రమ్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ "తంగలాన్". ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్ తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. "తంగలాన్" సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. "తంగలాన్" సినిమా త్వరలోనే వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు "తంగలాన్" ట్రైలర్ రిలీజ్ చేశారు. "తంగలాన్" సినిమా ట్రైలర్ ఎలా ఉందో చూస్తే - బ్రిటీష్ పాలనా కాలంలో కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ లో బంగారం కోసం వేట మొదలుపెడతారు బ్రిటీష్ అధికారులు. స్థానిక తెగల వారిని బంగారం వెలికి తీసేందుకు పనిలో పెట్టుకుంటారు. ఒక తెగ నాయకుడిగా విక్రమ్ ను చూపించారు. ఈ బంగారం వేటలో రెండు తెగల మధ్య పోరు మొదలవుతుంది. తన వారిని కాపాడుకునేందుకు ఎంతటి సాహసానికైనా వెనకడుగు వేయని నాయకుడిగా విక్రమ్ చూపించిన భావోద్వేగాలు ఆకట్టుకుంటున్నాయి. విక్రమ్ ఈ పాత్ర కోసం మారిపోయిన తీరు కూడా ఆశ్చర్యపరుస్తోంది. ట్రైలర్‌లో విల్లు, బరిసెలు, ఈటెలతో చేసిన యాక్షన్ సీక్వెన్సులు హైలైట్‌గా నిలుస్తున్నాయి. విక్రమ్ బ్లాక్ పాంథర్‌తో చేసిన ఫైట్స్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు త్వరలోనే "తంగలాన్" సినిమా విడుదలకు సిద్ధమవుతోంది.

# కింగ్ చేతుల మీదుగా 'బహిష్కరణ' ట్రైలర్



యాబైకి పైగా చిత్రాల్లో హీరోయిన్‌గా, విలక్షణ పాత్రల్లో మెప్పించిన నటి అంజలి. తాజాగా ఆమె ప్రధాన పాత్రలో జీ 5, పిక్సల్ పిక్చర్స్ ఇండియా బ్యానర్స్‌పై రూపొందుతోన్న వెబ్ సిరీస్ 'బహిష్కరణ'. ముఖేష్ ప్రజాపతి ఈ సిరీస్‌ను తెరకెక్కిస్తున్నారు. విలేజ్ రివేంజ్ డ్రామా జోనర్‌లో రూపొందుతోన్న ఈ సిరీస్‌లో 6 ఎపిసోడ్స్ ఉంటాయి. ఈ వెబ్ సిరీస్ జూలై 19 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కానుంది. తాజాగా ఈ సిరీస్ ట్రైలర్‌ను టాలీవుడ్ కింగ్ నాగార్జున విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే.. మంచోడు చేసే తప్పేంటో తెలుసా.. చెడ్డోడి చరిత్ర గురించి తెలుసుకోవటం అనే డైలాగ్‌తో ప్రారంభమైంది. ఓ వైపు పచ్చటి పల్లెటూరు, అక్కడ అంజలి, శ్రీతేజ్, అనన్య నాగళ్ల పాత్రల మధ్య సన్నివేశాలను అందంగా చూపిస్తూనే, పల్లెటూరులో ఊరి పెద్ద, అతని మనుషులు చేసే దురాగతాలను చూపించారు.. అలాంటి పల్లెటూర్లోకి పుష్ప అనే అమ్మాయి వస్తుంది. ఆమె వచ్చిన తర్వాత అక్కడి పరిస్థితులు మారుతాయి. ఇంతకీ పుష్ప అక్కడికెందుకు వచ్చింది.. ఊరి పెద్దతో ఆమెకున్న రిలేషన్ ఏంటి? అమ్మాయిలను ఆటవస్తువులుగా చూసింది ఎవరు? ఇలాంటి ఎన్నెన్నో ప్రశ్నలకు సమాధానం బహిష్కరణ సీరీస్.

# 'ద బర్త్‌డే బాయ్' ట్రైలర్



కంటెంట్ ఈజ్ కింగ్ అని ఇప్పటి వరకు ఎన్నో సినిమాలు నిరూపించాయి. కథ, కథనాలు బాగుంటే కొత్త నటీనటుల సినిమాలు అయినా మన తెలుగు ప్రేక్షకులు సూపర్‌హిట్ చేస్తారు. ఆ కోవలోనే స్ట్రాంగ్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం 'ద బర్త్‌డే బాయ్'. రవికృష్ణ, సమీర్ మళ్లా, రాజీవ్ కనకాల ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో పలువురు నూతన నటీనటులు నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని బొమ్మ బొరుసా పతాకంపై ఐ.భరత్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి విస్కి దర్శకుడు. జూలై 19న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్‌కు, టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. కాగా ఈ చిత్రం ట్రైలర్ విడుదల వేడుక బుధవారం హైదరాబాద్‌లో వినూత్నంగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జబర్దస్త్ ఫేం రోహిణి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ యదార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్ర కథ రాసుకున్నాను. నా జీవితంలో తొమ్మిది సంవత్సరాల క్రితం జరిగిన ఓ సంఘటనకు కథ రూపం ఇది. ఈ సినిమా నచ్చితే ఇద్దరికి చెప్పండి. నచ్చకపోతే పది మందికి చెప్పండి. నా అసలు పేరును, నా ఫేస్‌ను సినిమా విడుదలైన తరువాత రివీల్ చేస్తాను. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది' అన్నారు. నిర్మాత ఐ.భరత్ మాట్లాడుతూ ఇదొక కామెడీ డ్రామా. చిత్రంలోని ప్రతి పాత్ర ఎంటర్‌టైన్ చేస్తుంది. ప్రతి పాత్ర, ప్రతి సన్నివేశం కొత్తగా వుంటుంది.ఎం.ఎస్ చదవడానికి విదేశాలకు వెళ్లినప్పుడు ఐదుగురు చిన్ననాటి స్నేహితులకు జరిగిన సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం.

# 'ఆల్ఫా' షూటింగ్‌లో ఆలియాభట్



బాలీవుడ్ లేడీ సూపర్‌స్టార్ ఆలియాభట్ యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ ఫిల్మ్ 'ఆల్ఫా'కోసం షూటింగ్ మొదలు పెట్టారు. అత్యంత భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది ఆల్ఫా సినిమా. యష్‌రాజ్ ఫిల్మ్స్ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న స్పై యూనివర్స్ మూవీ 'ఆల్ఫా'. ఇటీవల గ్రాండ్‌గా అనౌన్స్ అయిన ఈ సినిమా సెట్స్ కి హాజరయ్యారు నటి ఆలియా భట్. ఇప్పుడు వైరల్ అవుతున్నది 'ఆల్ఫా'లో ఆలియా అసలైన లుక్ కాదు. సినిమాలో ఆమె లుక్ ఎవరి ఊహలకూ అందనంత గొప్పగా ఉంటుంది. ఆమె సెట్స్‌లోకి ఎంటర్ అవుతున్నప్పుడు క్లిక్‌మనిపించిన లుక్కే వైరల్ అవుతోంది. అసలు ఆల్ఫా సెట్స్ నుంచి లుక్ లీక్ అయ్యే ఛాన్సే లేదు. సెట్‌కి అంతగా భద్రతను కల్పించింది యూనిట్. ఫస్ట్ ఫీమేల్ లీడ్ యష్‌రాజ్ స్పై యూనివర్స్‌గా తెరకెక్కుతోంది 'ఆల్ఫా'. ఇందులో ఆలియా సూపర్ ఏజెంట్‌గా నటిస్తారు. శివ రవైల్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. యష్‌రాజ్ ఫిల్మ్స్ లో ఇంతకు ముందు ప్రపంచ ప్రఖ్యాత ప్రాజెక్ట్ 'ది రైల్వే మెన్' కు డైరక్ట్ చేసిన ఘనత శివ రవైల్‌ది. భోపాల్ గ్యాస్ ట్రాజెడీ ఆధారంగా తెరకెక్కిన ఆ ప్రాజెక్ట్ గురించి ఇప్పటికీ మాట్లాడుకుంటుంటారు ఆడియన్స్. యష్‌రాజ్ స్పై వర్స్ గురించి చెప్పుకోవాలంటే ఏక్ థా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్3 సినిమాలను ప్రస్తావించకుండా ఉండలేం.

# మెర్జ్ చిత్రం ప్రారంభం




లేడీ లయన్ క్రియేషన్స్ పతాకం పై ప్రొడక్షన్ నెంబర్ 03 రాజు గుడిగుంట్ల గారి నిర్మాణం లో నూతన దర్శకుడు బి. విక్రమ్ ప్రసాద్ దర్శకత్వం "మెర్జ్" అనే చిత్రం జూలై10వతారీఖున హైదరాబాద్ లోని శ్రీ భద్రకాళి పీఠం లో డా।। సింధు మాతాజీ గారి ఆశీస్సులతో ఘనంగా ప్రారంభం జరుపుకుంది. ఈ చిత్రం లో జబర్దస్త్ రాము, అంబటి శ్రీను, శక్తి చైతన్య ,పెరికల మాధురి, హరి తేజ, చంటి, దిలీప్, బాలరాజు, తదితరులు తారాగణం నటించనున్నారు. పూజ అనంతరం రాజు గుడిగుంట్ల గారు మీడియా తో మాట్లాడుతూ ఈ చిత్రం మొదటి షెడ్యూల్ ఈ నెల 15 వ తేదీన విజయవాడలో ప్రారంభం కానున్నట్లు తెలిపారు. నూతన దర్శకుడు విక్రమ్ ప్రసాద్ ఈ చిత్రం సైన్స్ ఫిక్షన్ తరహా లో రొటీన్ కథకు భిన్నంగా ఉండబోతుంది అని తెలిపారు.

# "ఆపరేషన్ రావణ్" ట్రైలర్ లాంఛ్



రక్షిత్ అట్లూరి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "ఆపరేషన్ రావణ్". ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మా ణంలో న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్ గా దర్శకుడు వెంకట సత్య రూపొందిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "ఆపరేషన్ రావణ్" సినిమా ఆగస్టు 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ వస్తోంది. ఈ సినిమా ట్రైలర్ లాంఛ్ కార్యక్రమాన్ని హైదరా బాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో రక్షిత్ అట్లూరి మాట్లాడుతూ - "ఆపరేషన్ రావణ్" ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ కు వచ్చిన విశ్వక్ గారికి థ్యాంక్స్. పలాస తర్వాత మా ప్రొడక్షన్ లోనే సైకో థ్రిల్లర్ మూవీ చేద్దామని స్టోరీ లైన్ అనుకున్నాం. అప్పుడు నాన్నగారు ఈ సినిమాకు డైరెక్షన్ చేయాలని డిసైడ్ అయ్యారు. చాలా మంది మీ అబ్బాయి ఉన్నాడు కదా సినిమాల్లో మీరు డైరెక్షన్ ఎందుకు అని మాట్లాడుకునేవారు. సినిమాలు చేయడం అనేది చెడ్డపని కాదు మంచి పనే. "ఆపరేషన్ రావణ్" సినిమాతో మేము సక్సెస్ అందుకోబోతున్నాం. విశ్వక్‌గారు అన్నట్లు నన్ను నేనే లేపుకుంటా, ఎవరూ లేపాల్సిన పనిలేదు. ఇది ఆత్మవి శ్వాసంతో చెబుతున్న మాట. ఆగస్టు 2న "ఆపరేషన్ రావణ్" సినిమాతో సక్సెస్ అందు కుంటాం. మా మూవీ ట్రైలర్ మీకు నచ్చిందని ఆశిస్తున్నా. మిగతా టెక్నీషియన్స్ గురించి ప్రీ రిలీజ్‌లో మాట్లాడుతాను. నాన్నగారు డైరెక్టర్‌గా చాలా డీటెయిల్డ్ గా షూటింగ్ చేశారు. నా హెయిర్ కు డై వేయించారు. సెట్ లోకి వెళ్తే నేను యాక్టర్ ను, నాన్న డైరెక్టర్ అంతే. మొన్నటివరకు రాధికగారికి కూడా మేము తండ్రీ కొడుకులం అనే విషయం తెలియదు. పలాస 2 సినిమాకు డిస్కషన్స్ జరుగుతున్నాయి. త్వరలో ఆ మూవీ ఉంటుంది అన్నారు.

# 'సారంగదరియా'.. ప్రతీ ఇంట్లో జరిగే కథ



రాజా రవీంద్ర ప్రధాన పాత్రలో సాయిజా క్రియేషన్స్ పతాకంపై చల్లపల్లి చలవతిరావు గారి దివ్య ఆశీస్సులతో ఉమాదేవి, శరత్ చంద్ర నిర్మాతలుగా పద్మారావు అబ్బిశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'సారంగదరియా'. ఈ సినిమాను జూలై 12న గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. హీరో నిఖిల్ రిలీజ్ చేసిన ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంది. మంగళవారం నాడు ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో నవీన్ చంద్ర ముఖ్య అతిథిగా విచ్చేసి బిగ్ టికెట్‌ను కోనుగోలు చేశారు. ఈ ఈవెంట్‌లో.... హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ.. 'సారంగదరియా జూలై 12న రాబోతోంది. మంచి థియేటర్లు దొరికాయని చెబుతున్నారు. అందరూ థియేటర్‌కు వెళ్ళి సినిమాను చూడండి. రాజా రవీంద్ర గారు నాకు ఫ్యామిలీ వంటి వారు. ఎన్నో ఏళ్ల నుంచి ఇండస్ట్రీలో ఉంటూ.. మాలాంటి కొత్త యాక్టర్లకు సపోర్ట్, గైడెన్స్ ఇస్తూ ఎంకరేజ్ చేస్తుంటారు. ఈ చిత్రంలో ఆయన చాలా కొత్తా కనిపిస్తున్నారు. పాజిటివ్ వైబ్స్ కనిపిసున్నాయి. ఇలాంటి చిత్రాన్ని నిర్మించిన ఉమాదేవి, శరత్ చంద్ర థాంక్స్. ప్రతీ ఇంట్లో జరిగే కథలా అనిపించింది. దర్శకుడు మంచి మెసెజ్ ఇచ్చేందుకు ఈ చిత్రం తీశారని అర్థం అవుతోంది. మ్యూజిక్ డైరెక్టర్ ఎబినైజర్ పాల్ సంగీతం నాకు చాలా నచ్చింది.

# "పొలిమేర 3" అనౌన్స్ మెంట్





టాలీవుడ్ సక్సెస్ ఫుల్ హారర్ థ్రిల్లర్ "పొలిమేర 3" అనౌన్స్ మెంట్ వచ్చేసింది. ఈ చిత్రానికి అనిల్ విశ్వనాథ్ దర్శకత్వం వహించనున్నారు. నిర్మాత భోగేంద్ర గుప్తాతో కలిసి వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి "పొలిమేర 3" నిర్మించనున్నారు. "పొలిమేర 3" అనౌన్స్ మెంట్ సందర్భంగా రిలీజ్ చేసిన వీడియో ఆసక్తి కలిగిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ పూర్తయ్యింది. ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభించబోతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. "పొలిమేర 3" లో సత్యం రాజేష్, బాలాదిత్య, కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రవి వర్మ, రాకేందు మౌళి, చిత్రం శ్రీను, సాహిత్య దాసరి ప్రధాన పాత్రల్లో నటించనున్నారు. లాక్ డౌన్ టైమ్‌లో "మా ఊరి పొలిమేర" డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో నేరుగా స్ట్రీమింగ్ అయ్యింది. ఈ సినిమాకు వచ్చిన రెస్పాన్స్‌తో సీక్వెల్ "పొలిమేర 2" రూపొందించారు. ఈ సినిమా 2023 నవంబర్ 3న ప్రేక్షకుల ముందు కొచ్చింది. "పొలిమేర 3" సినిమా థియేటర్, ఓటీటీ లో ప్రేక్షకుల రివార్డ్ తో పాటు 'దాదా సాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్'లో అవార్డ్స్ దక్కించుకోవడం విశేషం. "పొలిమేర 3" సినిమాపై ప్రేక్షకుల్లో మంచి ఎక్స్ పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి.

# రాయన్ కు 'ఏ' సెన్సార్ సర్టిఫికేట్



నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ యాక్టర్‌గా తన 50 మైల్ స్టోన్ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సందీప్ కిషన్, కాళిదాస్ జయరామ్ ఇతర లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. తాజాగా రాయన్ చిత్రం సెన్సార్ పూర్తచేసుకుంది. సెన్సార్ బోర్డ్ సినిమాకి %ూ% సర్టిఫికేట్ ఇచ్చింది. హై యాక్షన్ ఎక్కువగా ఉండే సినిమా రన్‌టైమ్ 2:25 గంటలుగా లాక్ చేశారు. దాదాపు రెండు వారాల్లో సినిమా విడుదల కానున్నందున మేకర్స్ ప్రమోషన్స్‌లో దూకుడు పెంచనున్నారు. అపర్ణ బాలమురుగన్, ఎస్‌జె సూర్య, సెల్వరాఘవన్, దుషార విజయన్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మొదటి రెండు పాటలు సూపర్‌హిట్ అయ్యాయి. ఓం ప్రకాష్ డీవోపీగా పని చేస్తున్నారు. ప్రసన్న జికె ఎడిటర్ కాగా, జాకీ ప్రొడక్షన్ డిజైనర్‌గా, పీటర్ హెయిన్ యాక్షన్ కొరియోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు. జూలై 26న రాయన్ ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044